www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 7- 10 - 2024 | సంపుటి : 21 | సంచిక : 20 | పేజీలు : 12 + 08 వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## కాంగ్రెస్ మోసాలపై చర్చించండి..
### యువతకు హరీశ్‌రావు పిలుపు..



గతేడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదన్నారు. రుణమాఫీ పూర్తి చేయలేదని.. రైతు బంధును నిలిపివేశారని.. రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారని ఆరోపించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నారని.. 4 వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారని విమర్శించారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ - బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించాలని పిలుపునిచ్చారు. రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడిక్కడ నిలదీయాలన్నారు.

– హైదరాబాద్, (నినాదం)

# దసారా వస్తోంది...

## పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా
### జోరుగా సాగుతున్న నాటుసారా దందా

- యథేచ్ఛగా తయారీ, విక్రయాలు
- పల్లెల నుంచి పట్టణాలకు గుట్టుగా రవాణా
- మత్తుకు బానిసలవుతున్న యువత
- నియంత్రణపై కొరవడిన నిఘా
- కేసులతోనే సరిపెడుతున్న ఎక్సైజ్ శాఖ



Gudumba

ద'సారా' గుప్పుమంటోంది.
దసరా పండుగ వచ్చిందంటేనే మందు... విందులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. సద్దుల బతుకమ్మ తరువాత దసరా పండుగ రోజున ప్రతి ఇంట్లో నాన్ వెజ్‌లతో ఘుమ ఘుమలాడుతుంటాయి. ఇంటినిండా చుట్టాలు, బంధువులతో పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ పండుగ అంటేనే మందు ప్రియులకు అత్యంత ఇష్టం... పండుగ పేరుతో ఎంజాయ్ చేస్తుంటారు. ఉన్నోళ్లు బీర్లు, స్కాచ్‌లు తాగితే లేనోళ్లు నాటుసారా వైపు మొగ్గు చూపుతారు. దీంతో పల్లెల్లో నాటుసారా జోరుగా తయారు చేస్తుంటారు. దసరా వచ్చిందంటే చాలు గుడుంబా తయారు చేయడం ఎగుమతులు చేయడం పరిపాటే అని చెప్పవచ్చు. పల్లెల నుంచి పట్టణాలకు సైతం గుడుంబాను రవాణా చేస్తుంటారు. ఇటీవల పల్లెల్లో నాటుసారా తయారీ, అమ్మకాల జోరు ఊపందుకుంది.

-జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)



02

## శత్రుదుర్భేదం
# నేలమట్టం

### దండకారణ్యంలో నెత్తుటి మరకలు

2

- భారీగా అన్నల ఆయుధ సంపత్తి ధ్వంసం
- ట్రయింద్ జిపిఎస్ ట్రాక్ కెమెరాల ఎఫెక్ట్
- భద్రతా బలగాల భారీ విజయం
- ప్రాణాలొడ్డి అగ్రనేతల్ని కాపాడిన సభ్యులు



02

## త్వరలోనే నూతన రెవెన్యూ చట్టం: మంత్రి పొంగులేటి

2

970 తహసీల్దార్లతో సమావేశం

ప్రతి రెవెన్యూ విలేజ్‌కు రెవెన్యూ అధికారి





# కబ్జాల ముఠా..
## ఖాళీ స్థలాల వేట

### ఖనిలో రోడ్లను సైతం వదలని కబ్జాదారులు
### అడ్డుకున్న ఎస్సై, స్థానికులు
#### పోలీసులకు కాలనీవాసుల ఫిర్యాదు

కబ్జాలో భాగంగా సగం తవ్విపూడ్చిన కాలనీ రోడ్డు

- గోదావరిఖని టౌన్, అక్టోబర్ 6(నినాదం)

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో భూ మాఫియా పెట్రేగుతోంది. అదేపనిగా పెట్టుకున్న ఇక్కడి కొందరు ఓ ముఠాగా ఏర్పడ్డారు.వీరు గత కొంత కాలంగా గోదావరిఖని అడ్డగుంటపల్లి, మార్కండేయకాలనీ మొదలగు ప్రాంతాల్లో సాగిస్తున్న కబ్జాల తంతు అంతా ఇంతాకాదు. ఇదివరకు వీరి ఖాతాలో ప్రభుత్వ, ప్రయివేటు ఖాళీ స్థలాలు,బలహీనుల జాగలే ఉండగా, ప్రస్తుతం కాలనీల్లోని అంతర్గత రోడ్లు సైతం చేరాయి. పట్టపగలు అందరూ చూస్తుండగానే సదరు ముఠాకు చెందిన కొందరు, కాలనీఅంతర్గత రోడ్డునే కబ్జా చేసేందుకు విఫలయత్నం చేసారు. పక్కనే నివాసముండే ఓ ఎస్సై,పలువురు కాలనీవాసులు ప్రతిఘటించటంతో వీపు చూపించారు. వివరాలిలా ఉన్నాయి.....

గోదావరిఖని శ్రీ దుర్గానగర్ లో పెంచాల తిరుపతి అనే సింగరేణి ఉద్యోగి,కాంగ్రెస్ నేత అక్కడ గల తన స్థలంలో నిర్మాణం మొదలెట్టాడు. విషయం తెలిసిన సదరు ముఠా సభ్యులు అక్కడకు చేరుకుని స్థలం తమదని, ఎటువంటి పనులూ చేయకూడదని అక్కడి కూలీలను బెదిరించారు.



రోడ్డును తవ్వుతున్న దుండగులు

దీంతో స్థలం యజమాని తిరుపతి స్థానిక పోలీసులను ఆశ్రయించటంతో వారు రంగంలోకి దిగారు. స్థలానికి సంబంధించి తిరుపతి పత్రాలు పరిశీలించి, ఆయన ప్రత్యర్థుల వద్ద ఎటువంటి ఆధారాలు లేవని నిర్ధారించుకుని వెళ్లిపోయారు. దీంతో ఎలాగైనా సదరు స్థలాన్ని కాజేయాలని నిశ్చయించుకున్న కబ్జాదారులు, ఆ కాలనీ రోడ్డును తవ్వి కాలనీవాసులకు రాకపోకలు నిలిపివేయాలని ప్లాన్ వేసారు. మరుసటిరోజే ఆ ప్లాన్ అమలుచేస్తుండగా,అక్కడే నివాసముండే స్థానిక ఓ ఎస్సై, ఇతర కాలనీ వాసులు వారిని అడ్డుకున్నారు. పట్టపగలు ఇంత దౌర్జన్యమేంటని గట్టిగా వారించటంతో సదరు దుండగులు వెళ్లిపోయారు. అనంతరం స్థానికులైన తిరుపతి,రాజయ్యలు పోలీసులకు ఫిర్యాధు చేసారు. అలా ఆగిన ఈకబ్జా తంతు పూర్తిగా ముగిసినట్టేనా? లేక మరో రూపంలో పునరావృతం కానుందా అనేది స్థానిక పోలీసుల చర్యలపై ఆధారపడి ఉంది.

> కాగా కొంత కాలంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఈ ముఠా సాగిస్తున భూ కబ్జాల పర్వంలో తెరచాటునున్న దెవరు?అతని అండతో ఈ ముఠా ఇంతకాలం చేసిన కబ్జాలు, అందులో భాగంగా చేసిన భౌతిక దాడులు,బెదిరింపులు తదితర మరిన్ని వివరాలు నినాదం తర్వాతి కథనంలో ....

## మూసీ మురికిని
# ప్రక్షాళన చేయాలి
### సీఎం రేవంత్ రెడ్డి

### అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ
### ఆ ప్రాంత ప్రజలకు మంచి జీవితం ఉండొద్దా?
### మూసీ పరివాహక ప్రాంతంలో 10వేల కుటుంబాలు

**హైదరాబాద్, (నినాదం):**
మూసీ విషయంలో ఎవరూ అడ్డుపడ్డా ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ మురికిని ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మూసీని అభివృద్ధి చేయ్యొద్దని ప్రతిపక్షాలు అంటున్నాయని, ఎందుకు చేయ్యొద్దో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ శిల్పకళా వేదికలో నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ పరివాహక ప్రజలు ఆ మురికి ప్రాంతంలో పుట్టి అక్కడే ఉంటున్నారని, వారి భౌవిష్యత్తు తరాలూ అలాగే బతకాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఉతీర్ణులై ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్, లైబ్రేరియన్స్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్‌గా ఎంపికైన 1,473మందికి సీఎం రేవంత్, మంత్రులు నియామకపత్రాలు అందజేశారు.



02

## గుట్టలు కరగదీస్తున్నా...
# గుర్రు వీడటం లేదు...

### మట్టి మాఫియాతో గుట్టలు కనుమరుగు
#### ప్రతిరోజు వందల లారీల్లో తరలింపు

- రాత్రి పగలు యథేచ్ఛగా తవ్వకాలు
- నిద్రమబ్బు వీడని రెవెన్యూ, మైనింగ్ యంత్రాంగం...

02



## కేసీఆర్ కనిపించడం లేదు..!

**గజ్వేల్, (నినాదం):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనిపించడం లేదంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు.. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఆచూకీ తెలుసుకుని నియోజకవర్గ ప్రజల ముందుకు తీసుకు రావాలని పోలీసులకు చేసిన ఫిర్యాదులో స్పష్టం చేశారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ... కేసీఆర్ మీరెక్కడ ఉన్నారని ప్రశ్నించారు. వారం రోజుల్లో జాడ తెలుపక పోతే.. తామే కేసీఆర్ ఆచూకీ తెలుసుకునేందుకు రంగంలోకి దిగుతామని ఆయన స్పష్టం చేశారు.



02

02

## సీఎం రేవంత్‌కి ఎంపీ ఈటల ఘాటు లేఖ



03

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నమూనా విడుదల

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



02

# ద'సారా' వస్తోంది...



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని అటవీ ప్రాంతంలో గుడుంబాబట్టీలను ధ్వంసం చేస్తున్న పోలీసులు (ఫైల్)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఓ గ్రామంలో గుడుంబా బట్టీలను ధ్వంసం చేసిన పోలీసులు (ఫైల్)

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ద'సారా' గుప్పుమంటోంది. దసరా పండుగ వచ్చిందంటేనే మందు... విందులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. సద్దుల బతుకమ్మ తరువాత దసరా పండుగ రోజున ప్రతి ఇంట్లో నాన్ వెజ్‌లతో ఘుమ ఘుమలాడుతుంటాయి. ఇంటినిండా చుట్టాలు, బంధువులతో పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ పండుగ అంటేనే మందు ప్రియులకు అత్యంత ఇష్టం... పండుగ పేరుతో ఎంజాయ్ చేస్తుంటారు. ఉన్నోళ్లు బీర్లు, స్కాచ్‌లు తాగితే లేనోళ్లు నాటుసారా వైపు మొగ్గు చూపుతారు. దీంతో పల్లెల్లో నాటుసారా జోరుగా తయారు చేస్తుంటారు. దసరా వచ్చిందంటే చాలు గుడుంబా తయారు చేయడం ఎగుమతులు చేయడం పరిపాటే అని చెప్పవచ్చు. పల్లెల నుంచి పట్టణాలకు సైతం గుడుంబాను రవాణా చేస్తుంటారు. ఇటీవల పల్లెల్లో నాటుసారా తయారీ, అమ్మకాల జోరు ఊపందుకుంది.

**ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా....**

ఉమ్మడి వరంగల్? జిల్లా వ్యాప్తంగా దసరాకు గుడుంబా బట్టీల పొగలు దట్టమవుతున్నాయి. పానకం వాసన గుప్పుమంటోంది. నాటుసారా ఏరులై పారుతోంది. గుడుంబా రహిత ఆనందం మూన్నాళ్ల ముచ్చటే అయింది. గుడుంబా నిషేధానికి ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసినా ఫలితం లేకుండా పోయింది. తయారీ, అమ్మకందార్లకు సరైన ఉపాధి కల్పిస్తే వ్యాపారాన్ని మానుకుంటారని భావించిన అప్పటి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల చొప్పున అందించింది. తయారీదారులు గొర్రెలు, బర్రెలు కొన్నట్టు, కిరాణం, టెంట్ హౌజ్?లు తదితర షాపులు పెట్టుకున్నట్లు ఎక్సైజ్ శాఖ పేపర్ల పైనే ఉంటాయని, క్షేత్రస్థాయిలో కన్పించవని గ్రామస్థుల నుంచి ఆరోపణలు వినవస్తున్నాయి.

**దసరా పండుగకు భలే గిరాకీ..!**

దసరా పండుగకు గ్రామాల్లో గుడుంబా బట్టీలు పొగసూరుతున్నాయి. మద్యం ధరలకు రెక్కలు రావడంతో పేద, మధ్య తరగతి మందు బాబులు తక్కువ ధరకు లభించే నాటుసారా వైపు ఆసక్తి చూపుతున్నారు. మద్యం తాగాలంటే వందల రూపాయలు అవసరం ఉండగా గుడుంబా, నాటుసారా అతి చౌకగా లభించడంతో అటువైపే మొగ్గు చూపుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ గ్రామాల్లో గుడుంబా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గడుంబా విక్రయాలు పెరిగి పోతున్నాయి. ప్లాస్టిక్ కవర్లలో గుడుంబా నింపి గుట్టుగా రవాణా చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలపై గ్రామాలు, పట్టణాలకు సైతం సరఫరా చేస్తున్నారు. కొందరు సారా తయారీనే వృత్తిగా మల్చుకుని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగిన రోజుల్లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తయారీకి అడ్డుకట్ట వేసేలా నల్ల బెల్లం క్రయ విక్రయాలపై ఆంక్షలు విధించింది. సారా తయారీపైనే ఆధారపడిన అనేక కుటుంబాలకు వేరే ఉపాధి అవకాశాలు కల్పించారు. అయినా నాటు సార తయారీ మాత్రం ఆగలేదు. ఇటీవల మళ్లీ సారా తయారీ జోరందుకుంది.

**నాటుసారా తయారీకి కొత్త మార్గం...**

ఎక్సైజ్‌శాఖ అధికారులు నల్లబెల్లం, స్పటికపై ఆంక్షలు పెట్టడంతో తయారీదారులు కొత్తమార్గాన్ని ఎంచుకున్నారు. తయారీలో కేక్ పౌడర్, చక్కెర వినియోగిస్తున్నారు. ఒకప్పుడు నల్ల బెల్లం, పటికను వినియోగించేవారు. కానీ ఆ సరుకులు తీసుకువచ్చేందుకు అనువుగా లేకపోవడంతో సరికొత్త విదానంతో నాటుసారా తయారీ చేస్తున్నారు. మార్కెట్లో కిలో చక్కెర రూ.38, కిలో కేక్ పౌడర్ రూ.230కే లభిస్తుండటంతో తయారీదారులు సులభంగా గుడుంబా తయారీ చేస్తున్నారు. ఇలా తయారు చేసిన గుడుంబా నాటుసారాను గుట్టుచప్పుడు కాకుండా పల్లెలకు తరలించి సొమ్ముచేసుకుంటున్నారని సమాచారం.

**ద'సారా'కు కొరవడిన అధికారుల నిఘా...**

గుడుంబా, నాటుసారా నియంత్రణలో ఎక్సైజ్ శాఖ నిఘా కరువైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించడం లేదని ప్రజలు బహిరంగంగానే మండి పడుతున్నారు. వ్యవసాయ పనుల సీజన్ కావడంతో పంట చేల వద్ద గుట్టుగా తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు తండాలపై దాడులు చేస్తున్నా మూలాలను విస్మరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సారా తయారీ కేంద్రాలపై దాడులు చేస్తే గుడుంబాను నుంచి పేద, మధ్య తరగతి కుటుంబాలను కాపాడొచ్చనే వాదనలు ఉన్నాయి. ద్విచక్ర వాహనాలపై నడి రోడ్డుపై యథచ్చే గా గుడుంబా తరలిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు మండిపడుతు న్నారు. ఇప్పటికైనా గుడుంబా నియంత్రణపై ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

# శత్రుదుర్భేదం నేలమట్టం

## దండకారణ్యంలో నెత్తుటి మరకలు

- భారీగా అన్నల ఆయుధ సంపత్తి ధ్వంసం
- ట్రయిండ్ జిపిఎస్ ట్రాక్ కెమెరాల ఎఫెక్ట్
- భద్రతా బలగాల భారీ విజయం
- ప్రాణాలొడ్డి అగ్రనేతల్ని కాపాడిన సభ్యులు

**మణుగూరు అక్టోబర్ 6( నినాదం న్యూస్) :** చతిస్గడ్ రాష్ట్రంలో అబూజ్మడ్ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో శత్రువు దుర్భేదం నేలమట్టమయింది. నారాయణపూర్ దంతివాడ జిల్లాల అనుసంధానం చేస్తూ దట్టమైన అటవీ ప్రాంతమైన అబూజ్మాడ్ దండకారణ్యం రక్తపు మరకల మధ్య మరణ ఘోష వినిపించింది. కాల్పుల అనంతరం దండకారణ్యంలో గుట్టల గుట్టలుగా శవాలు దిబ్బలు మిగిలాయి. మావోయిస్టులకు పెట్టని కోటలాగా సేఫ్ జోన్ గా ఉన్న అబూజ్మాడ్ దండకారణ్యంలో మావోయిస్టులు ఆయుధ సంపదపోలీసు వలయంలో చిక్కుకుంది. ఈ సంఘటనలో మావోయిస్టులకు చెందిన ప్రమాదకరమైన ఆయుధాలను పెద్ద ఎత్తులో భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు సమావేశం అయ్యారని సమాచారాన్ని అత్యంత గోప్యంగా రూడి చేసుకున్న భద్రత బలగాలు నాలుగు వైపుల నుంచి దాడులు చేశారు. చక్రబం ధంలో చిక్కుకున్న మావోయిస్టు పార్టీ అగ్రనేతలు అత్యంత చాకచక్యంగా తప్పించుకున్నట్లు సమాచారం. మావోయిస్టులు సమాచారం సేకరించడంలో భద్రత బలగాలు ఇరాన్ టెక్నాలజీ అయినా ట్రై ఇండ్ రాబందుల జిపిఎస్ ట్రాక్ కెమెరాల ద్వారా సమాచారం సేకరించినట్లు వినికిడి. దీంతో భద్రత బలగాలు తిరుగులేని విజయం సాధించడం మావోయిస్టుకి భారీ నష్టం ఏర్పడింది. ఎన్కౌంటర్ కి ముందు సమయంలో మావోయిస్టులు పెద్ద ఎత్తులో సమావేశం అయ్యారని సమావేశం నడుస్తున్నట్లు భద్రత దళాలకు ఖచ్చితమైన సమాచారం చేరింది. నాలుగు వైపుల నుంచి ఏకధాటిగా కాల్పులు ప్రారంభించడంతో ఉక్కిరిబిక్కిరి అయిన మావోయిస్టులు అగ్రనేతలు, రక్షణగా ఉండే తమ దళ సభ్యులను ఆధారం చేసుకొని కాల్పులు జరుపుతూ ఎన్కౌంటు ప్రదేశం నుంచి తప్పించుకున్నట్లు సమాచారం. వాళ్లకు రక్షణగా ఉండే దళ సభ్యులు ప్రాణాలను పణంగా పెట్టి అగ్రనేతలను కాపాడినట్లు సమాచారం. దళ సభ్యులను ఆయుధాలను పెద్ద ఎత్తులో నష్టపోయిన మావోయిస్టు పార్టీ ఉనికి ప్రమాదంలో పడింది. జరిగిన ఎన్కౌంటర్ పై ఇప్పటికీ మావోయిస్టు పార్టీ పత్రికా ప్రకటన ఇవ్వకపోవడంతో, అగ్ర నేతలు ఉన్నట్లా? లేక మృతి చెందినట్లు అనే విషయంపై సందిగ్ధం కొనసాగుతుంది. ఈ సంఘటన అనంతరం అగ్రనేతులంతా సేఫ్ జోన్ కి చేరుకున్నట్లు ఇంటిలిజెన్స్ వర్గాల సమాచారం బట్టి తెలుస్తుంది. దేశంలోనే అతిపెద్ద రెండో ఎన్కౌంటర్ గా అబూజ్మాడ్ దండకారణ్యం లో జరిగిందని పరిశీలకులు భావిస్తున్నారు. మావోయిస్టు పార్టీగా అవతరించి 20 ఏళ్లు అయినా ఇంత పెద్ద ఎన్కౌంటర్ జరిగిన దాఖలాలు లేవని పోలీసు వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మావోయిస్టు పార్టీలో ఆపరేషన్ కీలక నేతలు అంతా ఎన్కౌంటర్లో మృతి చెందడం పార్టీ మనుగడకే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటివరకు కోవర్ట్ ఇన్ ఫార్మర్ తో సతమతమైన మావోయిస్టు పార్టీ జిపిఎస్ ట్రాక్ కెమెరాలతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ ఎన్కౌంటర్లో మొత్తం 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. అందులో 18 మంది పురుషులు కాగా, 13 మంది మహిళా దళ సభ్యులు ఉండటం పార్టీ జీర్ణించుకోలేక పోతుంది. గడిచిన ఏడాది కాలంలో దండకారణ్యంలో 185 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ఒక్క అబూజ్ దండకారణ్యంలో 97 మంది మృతి చెందటం మావోయిస్టు పార్టీకి భారీ నష్టం జరిగింది. ఇప్పటికే 16 మంది మృతదేహాలను గుర్తించినట్టు చతిస్గడ్ పోలీసులు వెల్లడిస్తున్నారు. ఇంకా 15 మంది దళ సభ్యులు వివరాలు తెలియజేయాల్సి ఉందని భద్రత వర్గాలు వెల్లడిస్తున్నాయి

# గుట్టలు కరగదీస్తున్నా... గుర్రు వీడటం లేదు...

- మట్టి మాఫియాతో గుట్టలు కనుమరుగు
- ప్రతిరోజు వందల లారీల్లో తరలింపు
- రాత్రి పగలు యథేచ్ఛగా తవ్వకాలు
- నిద్రమబ్బు వీడని రెవెన్యూ, మైనింగ్ యంత్రాంగం...



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 7 (నినాదం):** శిశుపాలుడు ఎన్ని తప్పులు చేసిన శ్రీకృష్ణుడు ఎంతో ఓర్పుతో మన్నిస్తూ వస్తాడు.... ఇక అతని వందో తప్పు పూర్తయ్యాక మాత్రం శిరస్సు ఖండించి హత మారుస్తాడు... ఇదే తీరున ఎవరి పాపాల భారమైన పండే వరకు వేచి చూడాల్సి వస్తుందేమో...!! ఖమ్మం రూరల్ మండలంలో మట్టి రాయుళ్ల ఆగడాలు కూడా శిశుపాలుడు పాపాలు మాదిరిగానే పెరిగిపోతున్నాయి.. ప్రభుత్వ భూముల్లో ఉన్న గుట్టలను అక్రమంగా తరలిస్తూ ప్రతిరోజు లక్షల రూపాయలను భూకబ్జాదారులు అర్జిస్తున్నారు.. ఈ విషయం రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులకు తెలిసి కూడా మిన్నకుండి కల్లుండి కబోదుల వివరిస్తున్నారు.. ఇక నిబంధనల మాటకొస్తే అధికార యంత్రాంగానికి చిన్నచితిక.. పేద సాద గుర్తొస్తారు గాని ఇలాంటి మట్టి బాబులు మాత్రం కంటికి కనిపించరు..తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఈ మట్టి రాయుళ్లపై ప్రభుత్వం కొరడా జులిపించడం లేదు.. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ మట్టి తవ్వకాల దళారులపై ఉక్కు పాదం మోయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ఖమ్మం రూరల్ మండలంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు పుట్టగొడుగుల పుట్టకొస్తున్నాయి.. చిన్నాచితక ఎన్ని వెంచర్లు పుట్టుకొచ్చిన కొందరు మాత్రం తమ ఆహ్వానం కొనసాగిస్తూనే ఉన్నారు.. ఈ వెంచర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేబర్ అనుమతులు, ల్యాండ్ కన్వర్షన్లు నిక్కచ్చిగా ఉంటాయా..? అంటే ఏదో తూతూ మంత్రంగానే ఉంటాయి.. ఏదో కొద్దిపాటి భూమికి అనుమతి తీసుకొని ఆ పేరిట పదుల ఎకరాల్లో వెంచర్లు వేసి వ్యాపారం సాగించడం ఇప్పుడు రియల్ టార్లకు అలవాటుగా మారిపోయింది. కానీ అధికారులకు వారి నిబంధనలు గుర్తుకు వచ్చేసరికి చిన్నాచితక రియల్ ఎస్టేట్ వెంచర్లు గుర్తుకొస్తాయి. అప్పుడు హడావిడిగా బయలుదేరి వాటిపై తమ ప్రతాపాన్ని చూపిస్తారు.

యదేచ్చగా మట్టి తవ్వకాలు...

కమ్మ రూరల్ మండల పరిధిలోని తెల్దారుపల్లి, ఆరె కోడు, వెంకటగిరి, తనగంపాడు, గూడూరు పాడు, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా గ్రామాల్లో మట్టి తవ్వకాలు ఎదేచ్ఛగా నెరవేస్తున్నారు.. ఈ తత్తంగమంతా రెవెన్యూ, మైనింగ్ అధికారులకు తెలిసినప్పటికీ ఏ ఒక్క రోజు అయినా ఈ తొలకలపై దాడులు నిర్వహించలేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఈ మట్టి తోలకాల ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు...

# రాహుల్ బొజ్జాను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, ( నినాదం న్యూస్) :**ఇటీవల కన్నుమూసిన పౌర హక్కుల నేత బొజ్జా తారకం సతీమణి, సీనియర్ ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జా మాతృమూర్తి.. ప్రముఖ రచయిత్రి బి. విజయభారతి సంస్మరణ కార్యక్రమానికి రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాహుల్ బొజ్జను మంత్రి కోమటిరెడ్డి పరామర్శించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగులో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి దళిత మహిళ విజయభారతి అని గుర్తు చేసుకున్నారు. ఆమె తండ్రి బోయి భీమన్న అద్భుతమైన రచనలు చేశారని.. వారి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని విజయభారతి కూడా ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యంలో విశేష కృషి చేశారని కోమటిరెడ్డి నెమరువేసుకున్నారు.

## 13 జిల్లాలకు గ్రంథాలయ సంస్థల

# చైర్మన్లను నియమించిన ప్రభుత్వం

**హైదరాబాద్, ( నినాదం న్యూస్) రాష్ట్రంలోని 13 జిల్లాలకు గ్రంథాలయ సంస్థలకు చైర్మన్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈమేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ నియామకాల కోసం ఎన్నోరోజులుగా నేతలు ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు తమకు పదవి దక్కుతుందోనని ఎందరో ఆశించారు. కాగా పలువురిని పదవులు వరించడంపై వారు హర్షం వ్యక్తంచేస్తున్నారు.**

**నూతన చైర్మన్లు వీరే..**

**నిర్మల్ - సయ్యద్ అర్జుమంద్ అలీ**
**సిరిసిల్ల - ఎన్ సత్యనారాయణ గౌడ్**
**కరీంనగర్ - ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**
**వనపర్తి - జీ గోవర్ధన్**
**సంగారెడ్డి - గొల్ల అంజయ్య**
**కామారెడ్డి - మద్ది చంద్రకాంత్ రెడ్డి**
**మెదక్ - సుహాసిని రెడ్డి**
**నారాయణ్ పేట - వీ విజయ్ కుమార్**
**నాగర్ కర్నూల్ - జీ రాజేందర్**
**వికారాబాద్ - శేరి రాజేశ్ రెడ్డి**
**మహబూబ్ నగర్ - మల్లు నరసింహారెడ్డి**
**జోగులాంబ గద్వాల - నీలి శ్రీనివాసులు**

## 9న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా

# టీచర్ నియామక పత్రాలు .. సీఎస్ శాంతి కుమారి



హైదరాబాద్, ( నినాదం న్యూస్) :ఈ నెల 9న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు సీఎం ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. 9 సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఈ కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో ఆమె ఆదివారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ దాదాపు పదివేల మందికి పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ నియామక పత్రాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను సంబంధిత జిల్లా కలెక్టర్లు పూర్తి చేశారని చెప్పారు. సోమవారం సాయంత్రంలోగా తుది జాబితాను పాఠశాల విద్యా కమిషనర్ సంబంధిత జిల్లా కలెక్టర్లకు అందజేస్తారని తెలిపారు.

# సీఎం రేవంత్‌కి ఎంపీ ఈటల ఘాటు లేఖ

సీఎం రేవంత్ రెడ్డికి మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆదివారం బహిరంగంగా లేఖాస్త్రం సంధించారు. తాను అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పేదల అభ్యున్నతే లక్ష్యంగా కొట్లాడే వ్యక్తినని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా సంస్థకు, హైదరాబాద్ ముంపు గురికాకుం డా చూసేందుకు, మూసీ ప్రక్షాళనకు, మూసీను కొబ్బరినీళ్లలా చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్ కాపాడడానికి, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈతకొట్టేల చెరువులు తయారు చేయడానికి నేను వ్యతిరేకం కాదని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.చెరువు కన్నతల్లి లాంటిదని ఆయన అభివర్ణించారు. కానీ హైదరాబాద్‌లో ఉన్న ఏ చెరువు కూడా పక్షులకు, చేపలకు నిలయంలాగా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి ప్రేమను పంచి పాలలాంటి నీళ్లను ఇచ్చి జీవం పోసిన చెరువు ప్రస్తుతం భూగర్భంలో విషాన్ని నింపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి దుర్వాసననిస్తుందని చెప్పారు. ఆయా పరిసర ప్రాంతాల్లో ప్రజల రోగాలకు నిలయంగా మారిందన్నారు.ముందు ఈ చెరువుల్లో దుర్గంధాన్ని తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలా చేయకుండా.. 4 దశాబ్దాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమ తించిన లే అవుట్‌లలో ఇల్లు నిర్మించుకున్న నిరుపేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మీరు చేస్తున్న అడ్డగోలు కూల్చివేత లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ఎంపీ ఈటల కుండ బద్దలు కొట్టారు. వారు గొల్లు న ఏడుస్తునా, కాళ్ళమీద పడ్డా వదిలిపెట్టడం లేదన్నారు. వారు కడుపు కాలి మాటా డుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డబ్బులు ఇస్తే కాదు.. పేదల చిరకాల స్వ ప్నం ఇళ్లు.. దొంగలలాగా దాడి చేసి మీరు చేస్తున్న కూల్చివేతలు.. ఇస్తున్న నోటీసులు ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఎంపీ ఈటల రాజేందర్ రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహ రించాలంటూ సీఎం రేవంత్‌కు ఈ సందర్భంగా ఈటల రాజేందర్ సూచించారు. ముఖ్యమంత్రిగా మీకేమీ అపరిమిత అధికారాలు లేవని గుర్తు చేశారు. పేదలను ఇబ్బంది పెట్టడానికి కాదు మీకు అధికారం ఇచ్చిందన్నారు. పేదల పక్షాన కొట్లడడం తన కర్తవ్యమని స్పష్టం చేశారు.పదేళ్ళున్న కేసీఆర్ మూసీ ప్రక్షాళన చేస్తానని చేయలేదని గుర్తు చేశారు. పిడికెడు అక్రమ ఇళ్లను బూచిగా చూపి కోట్ల విలువ చేసే ఇళ్లను కూలగొడుతున్నారు. ఫణిగిరి కాల నీ, మారుతినగర్, చైతన్య పురి, ప్రజయ్ ఇంజనీరింగ్ సిండికేట్ లాంటి అపార్ట్ మ్మెంట్స్ అన్నీ పరిశీలించినట్లు వివరిం చారు. బ్యూటిఫికే షన్ పేరిట మాల్స్ కట్టి పెద్దలకు కట్ట బెట్టే ప్రయత్నం చేస్తావా? మూసీ ప్రక్షాళ నకి మీ యాక్షన్ ప్లాన్ ఏమిటీ? డీపీఆర్ ఉందా? ఇళ్ళు కోల్పోతున్న వారికి ప్రత్యా మ్నా య ఏర్పాట్లు ఏంటి ? కోట్ల విలువ చేసే ఇల్లు తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తా అంటే ఎలా? సబర్మతి నది ప్రక్షాళనకి రూ. 2 వేల కోట్లు, నమో గంగ ప్రాజెక్ట్‌కి 12 ఏళ్లలో రూ. 22 వేల కోట్లు ఖర్చు పెడితే మూసీ ప్రక్షాళనకు మాత్రం రూ. లక్షా 50 వేల కోట్లు ఎందుకు ఖర్చు అవుతున్నా యి? ఇంతకీ ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు ? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల రాజేం దర్ సవాల్ విసిరారు.చెరువుల FTL, బఫర్ జోన్ నిర్ధారించకుండ కూల్చివేతలు ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టా భూముల్లో ఇళ్ళు కట్టుకున్న వారికి ప్రత్యా మ్నాయం ఏం చూపిస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తున్న పనులు హైదరాబాద్ భవిష్యత్తుని, అభివృద్ధిని ప్రశ్నార్థకంలో పడేస్తున్నా యన్నారు. స్టేజీల మీద ప్రకటనలు చేయడం కాకుండా.. నిర్ణయాధికారం ఉన్న ముఖ్యమంత్రి అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తే తాము ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తన కొట్లాట.. రూపాయి రూపాయి కూడబెట్టి నిర్మించుకున్న పేదల ఇళ్ళ కోసం మాత్రమేనని స్పష్టం చేశారు. మీరు లక్షన్నర కోట్లు పెట్టే ఖర్చు పేదల కోసమేనా ? అంత బడ్జెట్ మతలబు ఎంటో తేలాల్సిఉందన్నారు. ఈ విషయాలపై స్పష్టత వచ్చే వరకు తన ప్రతిఘటన ఉంటుందని పేర్కొన్నారు. పదవి ఉన్నా లేకున్నా తాను ప్రజల పక్షాన ఉండే వాడి నని ఈ తెలంగాణ సమాజానికి తెలుసు నని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# మూసీ మురికిని ప్రక్షాళన చేయాలి

## మూసీ నిర్వాసితులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

**హైదరాబాద్, ( నినాదం న్యూస్) :** మూసీ విషయంలో ఎవరూ అడ్డుపడ్డా ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ మురికిని ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మూసీని అభివృద్ధి చేయొద్దని ప్రతిపక్షాలు అంటున్నాయని, ఎందుకు చేయొద్దో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ శిల్పకళా వేదికలో నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ పరివాహక ప్రజలు ఆ మురికి ప్రాంతంలో పుట్టి అక్కడే ఉంటున్నారని, వారి భౌవిష్యత్తు తరాలూ అలాగే బతకాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మూసీ ప్రాంత ప్రజలకు మంచి జీవితం ఉండొద్దా?, వాళ్ల పిల్లలు చదువుకోవద్దా?, వాళ్లు బాగుపడొద్దా? అంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. వాళ్లందరినీ బాగు చేసే మంచి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో మొత్తం 10వేల కుటుంబాలు ఉన్నాయని, ఆరు నెలల నుంచి ఎన్యుమరేట్ చేయించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 33టీమ్‌లను పెట్టి ఇంటింటికీ తిప్పి ప్రతి ఒక్కరి వివరాలను సేకరించినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో భాగంగా మార్కింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ఎంత వరకూ బఫర్ జోన్ ఉందనేది వివరిస్తున్నామని, నష్టపోయే వారికి పరిహారం ఇవ్వనున్నట్లు నిర్వాసితులకు చెప్తున్నట్లు రేవంత్ తెలిపారు. మూసీలో గుడిసెలు వేసుకున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవంతో బతకాలని చెప్తున్నట్లు పేర్కొన్నారు. బఫర్ జోన్‌లో ఉన్న వారిని ఏ విధంగా ఆదుకోవాలో ఆలోచన చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కేసీఆర్ కనిపించడం లేదు..

**గజ్వేల్, ( నినాదం న్యూస్) :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనిపించడం లేదంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు.. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఆచూకీ తెలుసుకుని నియోజకవర్గ ప్రజల ముందుకు తీసుకు రావాలని పోలీసులకు చేసిన ఫిర్యాదులో స్పష్టం చేశారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ... కేసీఆర్ మీరెక్కడ ఉన్నారని ప్రశ్నించారు. వారం రోజుల్లో జాడ తెలుపక పోతే.. తామే కేసీఆర్ ఆచూకీ తెలుసుకునేందుకు రంగంలోకి దిగుతామని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల్లో గెలిచి దాదాపు పది మాసాలు అవుతున్నా.. నేటికి గజ్వేల్ నియోజకవర్గంలో మీ జాడ లేదంటూ కేసీఆర్‌కు సూచించారు. ఎమ్మెల్యేగా మీ బాధ్యతలను మరిచవా కేసీఆర్? అని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును వేతనంగా తీసుకుంటున్నావంటూ ఈ సందర్భంగా కేసీఆర్‌కు శ్రీకాంత్ రావు గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల కాలిలో ముల్లు దిగితే పంటితో తీస్తనన్నావు కదా.. ఆ విషయం మరిచారా? అంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు చురకలంటించారు. మీ యోగ క్షేమాలు తెలుసుకోవాల్సిన బాధ్యత నిన్ను గెలిపించిన ప్రజలకు ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

మాజీ సీఎం కేసీఆర్ ఆచూకీ తెలుసుకుని ప్రజలకు తెలపాలని పోలీస్ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ పనులు అసంపూర్తిగా మిగిలాయని ఆయన తెలిపారు. వాటి గురించి ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నిస్తారని ప్రశ్నించారు. పోలీసుల నుంచి సమాచారం రాకుంటే ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి నేరుగా వెళ్లి.. కేసీఆర్‌ను సందర్శించి యోగక్షేమాలు తెలుసుకుంటామని టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు పేర్కొన్నారు.ఈ విలేకర్ల సమావేశంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బయ్యారం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు బాబ, ములుగు మండలం నరసింహారెడ్డి, నల్ల శ్రీను, శేఖర్, జగదేపూర్ మండల నాయకులు బరిగల నర్సింహులు, భువనగిరి రాజు, రతన్, స్వామి, రవి, క్యాసారం బాబా, నాయిని తిరుపతి, గిరిమల్లె రాజు, బాలయ్యగారి రాజు గౌడ్, షేర్ల భాస్కర్, ఫణి కుమార్, కరుణాకర్ రెడ్డి, భాస్కర్, మన్నె కృపానందం, జాలిగామ శ్రీనివాస్, రాజిరెడ్డిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.గతేడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. దీంతో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే కేసీఆర్ మాత్రం తన ఫామ్ హౌస్‌కు మాత్రమే పరిమితమయ్యారు. అసెంబ్లీ సమావేశాలు హాజరు కాలేదు. సరికదా.. ఎమ్మెల్యేగా ప్రతిపక్షనేతగా గజ్వేల్ నియోజకవర్గంలో సైతం ఆయన పర్యటించలేదు. మరికొద్ది రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల జరిగిన ఏడాది కావస్తుంది. ఆయన మాత్రం ఎక్కడ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో కేసీఆర్ ఆచూకి కోసం ఫిర్యాదు చేశారు

# త్వరలోనే నూతన రెవెన్యూ చట్టం: మంత్రి పొంగులేటి



హైదరాఆద్ : రాబోయే కొద్ది రోజుల్లో ఆర్వోఆర్ 2024 చట్టం తీసుకురాబోతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలోని డిప్యూటీ కలెక్టర్లు, 257 రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులు, 970 తహసీల్దార్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఇబ్బందులు పడకుండా ఈ చట్టం దేశంలోనే ఆదర్శంగా ఉండబోతుందన్నారు. అధికారుల నుంచి సూచనలు, సలహాలు ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10,900 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి రెవెన్యూ విలేజ్‌కు రెవెన్యూ అధికారిని నియమించాలని అధికారులు కోరుతున్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రితో సమావేశమై ఇంకా అనేక అంశాలు చర్చిస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో 2024 తీసుకురాబోతున్నాం. భూములు ఉన్న ప్రతి ఒక్క ఆసామికి భరోసా ఇవ్వాలన్నదే ప్రభుత్వం ఆలోచన అని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి పాలన ఇచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.

## బహిరంగంగా మూత్ర విసర్జన చేయవద్దన్నందుకు దారుణంగా కొట్టిన వ్యక్తి



**న్యూఢిల్లీ:** బహిరంగంగా మూత్ర విసర్జన చేయవద్దన్న వ్యక్తిని మరో వ్యక్తి దారుణంగా కొట్టాడు. ఫుట్‌పాత్‌పై నిద్రించిన ఆ వ్యక్తిని గుర్తించిన తర్వాత కర్రతో దాడి చేశాడు. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. గురువారం మోడల్ టౌన్ ప్రాంతంలోని పార్క్ వద్ద ఆర్యన్ అనే వ్యక్తి బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంపై రాంఫాల్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. కాగా, ఆ తర్వాత ఆర్యన్ తన స్నేహితులతో కలిసి బైక్‌పై ఆ ప్రాంతానికి వచ్చాడు. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న రాంఫాల్ దుప్పటి తొలగించి అతడ్ని గుర్తించాడు. అనంతరం చేతిలో ఉన్న కర్రతో దారుణంగా కొట్టాడు. అక్కడి నుంచి వెళ్తూ మళ్లీ వెనక్కి వచ్చాడు. నిల్చొని బాధతో అల్లాడిపోయిన రాంఫాల్‌ను మళ్లీ చితకబాదాడు. ఆ వీధిలోకి ఒక కారు రావడం చూసిన ఆర్యన్ తన ఫ్రెండ్స్ బైక్‌పై అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు స్పందించారు. రాంఫాల్‌ను కర్రతో దారుణంగా కొట్టిన ఆర్యన్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడ్ని కోర్టులో ప్రవేశపెట్టగా బెయిల్‌పై విడుదలైనట్లు తెలుస్తున్నది.

## అత్యాచార కేసుల్లో మీడియా ట్రయిల్స్ అపండి : మమతా బెనర్జీ



**కోల్‌కతా:** సౌత్ 24 పరగణాలలోని కుల్టాలిలో పదేళ్ల బాలికపై శనివారం జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై 'పోక్సో' యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ పోలీసులను ఆదేశించారు. నిందితులకు మూడునెలల్లోగా మరణశిక్ష పడేలా చూడాలన్నారు. కోల్‌కతా పోలీస్ బాడీ గార్డ్ లైన్స్‌లో పలు దుర్గా పూజలను వర్చువల్ తరహాలో సీఎం ఆదివారంనాడు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, నేరం నేరమేనని, దీనికి కులం, మతం అనే తేడా లేదని అన్నారు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. అత్యాచార కేసుల్లో మీడియా ట్రయిల్స్ ఆపేయాలని, ఇందువల్ల దర్యాప్తునకు ఆటంకం కలుగుతుందని అన్నారు. కాగా, ట్యూషన్ కోసం వెళ్లిన బాలిక తిరిగి రాలేదంటూ శనివారం రాత్రి ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని, ఈ కేసులో నిందితుడుని అరెస్టు చేయగా నేరాన్ని అంగీకరించాడని సౌత్ 24 పరగణాల ఎస్పీ పలాస్ చంద్ర ధాలి తెలిపారు. ఇలాంటి కేసుల విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని చెప్పారు. బాలికపై హత్యాచారం ఘటనతో గ్రామస్థులు శనివారంనాడు పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడంతో భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

### కుటుంబాన్ని బలితీసుకున్న ఆన్‌లైన్ బెట్టింగ్.. నలుగురు మృతి

**చిత్తూరు:** ఆన్‌లైన్ వేదికగా వేదికగా ఎందరో ఆన్‌లైన్ బెట్టింగ్ కాస్తూ, అప్పుల ఊబిలో చిక్కుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తాజాగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు ఓ కుటుంబం బలైంది. ఈ విషాద ఘటన చిత్తూరు జిల్లాలో చోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరుకు చెందిన నాగరాజా రెడ్డి బెట్టింగ్‌లకు పాల్పడి అధిక మొత్తంలో డబ్బులను పోగొట్టుకున్నాడు. అప్పులు కూడా ఎక్కవయ్యాయి. దీంతో.. అప్పుల బాధ భరించలేక రెండ్రోజుల క్రితం (శుక్రవారం) తన కుటుంబంతో కలిసి ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు వారిని చిత్తూరు ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో శుక్రవారం భార్యాభర్తలిద్దరూ మృతి చెందగా.. నిన్న చికిత్స పొందుతూ కుమార్తె సునీత మృతి చెందింది. కొద్దిసేపటి క్రితం చికిత్స పొందుతూ కుమారుడు దినేష్ సైతం మృతి చెందాడు. రెండు రోజుల సమయంలో కుటుంబంలోని నలుగురు మృతి చెందడంతో గ్రామం తీవ్ర విషాదం నెలకొంది.

## సికింద్రాబాద్ టు గోవా

# రైలు సర్వీస్ షురూ



**హైదరాబాద్, (నినాదం న్యూస్):**సిటీ చుట్టు పక్కల ప్రాంతాల నుంచి గోవా వెళ్లాలనుకునే వారి సౌలభ్యం కోసం మరో రైలును ప్రారంభించింది రైల్వేశాఖ. ప్రస్తుతం సికింద్రాబాద్-వాస్కోడ గామా మధ్య రెగ్యులర్ సర్వీసుకు (17603) తీవ్ర డిమాండ్ ఉండటంతో..మరో ట్రైన్‌ను అందుబాటు లోకి తెచ్చింది. సికిం ద్రాబాద్ నుంచి నేరుగా గోవాకు వెళ్లేలా సికింద్రాబాద్ వాస్కో డిగామా రైలును.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జెండా ఊపి ప్రారం భించారు. వారంలో రెండు రోజుల పాటు ఈ సర్వీసు అందుబా టులో ఉంటుంది. సికింద్రా బాద్ నుంచి వాస్కోడిగామా (170 39) వెళ్లే ట్రైన్ బుధ, శు క్రవారాల్లో అందుబాటులో ఉంటుంది. ఆయా రోజుల్లో ఉదయం 10 గంటలకు సికింద్రా బాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5.45 గంట లకు వాస్కోడి గామా చేరుకుంటుంది. వాస్కోడిగామా నుంచి సికింద్రాబాద్ (17040)కు గురు, శనివారాల్లో అందుబాటులో ఉంటుంది. ఆయా రోజుల్లో అక్కడ ఉదయం 9 గంటలకు ప్రారంభమై మరుసటి రోజు ఉదయం 6.20 గంటలకు సికింద్రాబాద్ చేరు కుంటుంది. ఏటా సుమారు 80 లక్షల మంది స్వదేశీ పర్యా టకులు గోవాకు ట్రిప్స్ వేస్తుండగా.. అందులో 20 శాతం మంది తెలుగువారే ఉంటారు. అయితే హైదరాబాద్ నుంచి నేరుగా వెళ్లే రైలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్తున్నారు చాలామంది టూరిస్టులు. ప్రస్తుతం నేరుగా వెళ్లే రైలు అందుబాటులోకి వచ్చింది.

**నయా గోవా రైలు ఆగే స్టేషన్స్ ఇవే...** కాచిగూడ, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుంతకల్, బళ్లారి, హొస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బ ళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్డెమ్, మడగావ్ స్టేషన్లలో ఆగుతుంది. ఇందులో ఫస్ట్ ఏసీ, 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. ఈ నెల 4వ తేదీ నుంచి టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు.

## స్నానానికి వెళ్లి నదిలో మునిగిపోయిన ఐదుగురు చిన్నారులు మృతి



**పాట్నా:** బీహార్ లోని రోహ్‌టాస్ జిల్లా తుంబ గ్రామంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. సోనె నదిలో స్నానం చేస్తుండగా ఏడుగురు విద్యార్థులు నీటిలో మునిగిపోయారు. వీరిలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. తక్కిన ఇద్దరు చిన్నారుల కోసం గాలిస్తున్నారు. ఈ పిల్లలందరూ ఒకే కుటుంబానికి చెందిన వారని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం ఏడుగురు పిల్లలు స్నానం కోసం నీటిలో దిగారని, వారంతా లోతు ప్రాంతంలోకి వెళ్లడంతో ఒక్కసారిగా మునిగిపోయారని చెబుతున్నారు. విషయం తెలిసిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టి ఐదు మృతదేహాలను వెలికితీశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. కాగా, తామంతా స్నానానికి దిగినప్పుడు ఒక పిల్లవాడు మునిగిపోతుంటే అతన్ని కాపాడేందుకు తాము నీటిలోకి దిగామని, అయితే తాము కూడా నీటిలోకి జారిపోవడంతో ఏదోవిధంగా తప్పించుకుని బయటకు వచ్చామని గోలు కుమార్ అనే ప్రత్యక్ష సాక్షి తెలిపాడు. ఐదుగురు పిల్లలను ప్రాణాలతో కాపాడలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రమాద సమాచారం తెలియగా పోలీసులు, జిల్లా అధికారులు ఘటనా స్థలికి చేరుకుని ఐదు మృతదేహాలను వెలికి తీసినట్టు రోహ్‌టాస్ స్టేషన్ హెడ్ తెలిపారు. తక్కిన ఇద్దరికోసం గత ఈతగాళ్లు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయని అన్నారు. మృతులంతా 8 నుంచి 12 ఏళ్ల లోపు వారేనని చెప్పారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ససారామ్ సదర్ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. ఈ ఘటనతో తంబ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## బెంగాల్‌లో పొరుగింటి మహిళపై అత్యాచారం, విషమిచ్చి హత్య



**బెంగాల్:** పశ్చిమ బెంగాల్‌లో అత్యాచారాలు నిత్యకృత్యంగా మారినట్లు కనిపిస్తోంది. అధికారంలో ఉన్న మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ సర్కార్ నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే మృగాళ్లు విచ్చలవిడిగా చెలరేగుతున్నారని ప్రతిపక్ష బీజేపీ ఆరోపిస్తోంది. ఇప్పటికే దక్షిణ 24 పరగణాస్ జిల్లాలో 11 ఏళ్ల బాలిక శుక్రవారం ట్యూషన్ నుంచి ఇంటికి వస్తుండగా మోస్తకిన్ సర్దార్ అనే యువకుడు ఆమెపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో చంపేసి, కాలువలో మృతదేహాన్ని పారేశాడు. స్థానికంగా ఈ ఘటన తీవ్ర నిరసన, హింసాత్మక దాడులకు కారణమైంది. ఇదిలా ఉంటే రాష్ట్రంలోని తూర్పు మేదినిపూర్‌లో ఓ నిందితుడు పొరుగించిలో ఉంటున్న మహిళపై అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. స్థానిక ప్రజలు ఆగ్రహావేశాలతో నిందితుడిపై దాడి చేశారు. శనివారం ఈ ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలిని పటాష్‌పూర్‌లోని నిందితుడి పక్కింటిలో ఉన్న మహిళగా గుర్తించారు. ఆమెను తన ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి, బలవంతంగా విషం తాగించాడు. విషం తాగించిన తర్వాత నిందితుడు మహిళని తన ఇంట్లోనే వదిలేసి పారిపోయాడు. స్థానికులు గమనించి ఆమెను హుటాహుటీన స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలింది. ఆదివారం తెల్లవారుజామున ఈ వార్త వ్యాపించడంతో కోపోద్రిక్తులైన మహిళలు, స్థానిక ప్రజలు నిందితుడిపై కర్రలతో దాడి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని నిందితుడిని రక్షించి ఆస్పత్రికి తరలించారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నమూనా విడుదల



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** ప్రపంచంతో పోటీ పడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తయారు చేస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ స్కూల్స్‌కు సంబంధించిన నమూనాలను ప్రభుత్వం ఇవాళ విడుదల చేసింది. ఒక్కో స్కూల్స్ 20 నుంచి 25 ఎకరాల్లో నిర్మిస్తామని భట్టి విక్రమార్క వివరించారు. ఈ స్కూల్స్‌లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఇంగ్లీష్ మీడియం 12వ తరగతి వరకు బోధన అందిస్తామని తెలిపారు.

**పలు నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద నిర్మాణం...** ప్రస్తుతం 20 నుంచి 22 వరకు స్థలాలు సేకరించి ఆయా నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని ప్రకటిస్తున్నామన్నారు. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఈ స్కూల్స్‌ను నిర్మిస్తారు. వీటితోపాటు మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తిరుమలగిరి, తుంగతుర్తిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించనున్నారు. దసరా పండుగ కంటే ముందే భూమి పూజ చేసి నిర్మాణాలు చేపడతామన్నారు. గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

**ప్రస్తుతం రాష్ట్రంలో 1023 రెసిడెన్షియల్ స్కూల్స్...**

ప్రస్తుతం రాష్ట్రంలో 1023 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయని, 663 స్కూళ్లకు సొంత భవనాలు లేవన్నారు భట్టి విక్రమార్క. బీసీలకు 367 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటే 306 అద్దె భవనాలు అని వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఈ ఏడాది రూ.5 వేల కోట్లు నిధులు ఖర్చు చేస్తామని చెప్పారు డిప్యూటీ సీఎం భట్టి. విజయదశమి ముందు రోజు ఈ నెల 11 వ తేదీన ఆ స్కూళ్లకు భూమి పూజ చేస్తామని తెలిపారు. వీలైనంత త్వరగా ప్రతీ నియోజకవర్గంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## పార్ట్ టైం జాబ్ కోసం పోటెత్తిన

# భారతీయ విద్యార్థులు



**కెనడా:** విదేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లిన విద్యార్థులు.. పార్ట్ టైమ్ జాబ్ చేస్తారన్న సంగతి అందరికి తెలిసిందే. అయితే ఓ హోటల్‌లో.. సర్వర్‌గా, వెయిటర్‌గా పని చేసేందుకు భారతీయులు భారీగా క్యూ కట్టారు. ఈ ఘటన కెనడాలో బ్రాంప్టన్‌లోని తందూరి ఫ్లేమ్ రెస్టారెంట్ వద్ద చోటు చేసుకుంది. సదరు రెస్టారెంట్‌లో సర్వర్, వెయిటర్ ఉద్యోగాల కోసం.. దాదాపు 3 వేల మంది విద్యార్థులు క్యూ కట్టారు. అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బ్రాంప్టన్‌లో కొత్త రెస్టారెంట్ ప్రారంభించను న్నాం. అందులో సర్వర్లు, వెయిటర్ల జాబ్‌ల కోసం రెస్టారెంట్ నిర్వహాకులు ఓ ప్రకటన ఇచ్చారు. దీంతో ఆయా ఉద్యోగుల కోసం భారతీయ విద్యార్థులు పెద్ద క్యూ కట్టారు. అయితే ఈ ఉద్యోగాల కోసం భారీగా క్యూ కట్టిన ఈ వీడియోను మేఘ్ అప్‌డేట్స్ తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్ చేసింది. ఇది ఒక భయానక దృశ్యమన్ని అభివర్ణించింది. ఈ దృశ్యం కెనడాలో నిరుద్యోగాన్ని సూచిస్తుందని తెలిపింది. ఈ నేపథ్యంలో విదేశాల్లో ఉద్యోగాలు అందుకోవాలని కలలు కంటూ భారత్ నుంచి కెనడా బయలుదేరే విద్యార్థులు ఓ సారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మేఘ్ అప్‌డేట్స్ అభిప్రాయ పడింది. ఈ వీడియో వైరల్‌పై భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆర్థిక మంద్యం నడుస్తుందని.. ఇటువంటి పరిస్థితుల్లో విదేశాలకు వెళ్లకుండా ఉండమే ఉత్తమమైన నిర్ణయమని ఒకరు స్పష్టం చేశారు. రెస్టారెంట్లల్లో చాలా మంది అంతర్జాతీయ విద్యార్థులు.. ఇలా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ ఉంటారని మరొకరు గుర్తు చేస్తున్నారు. విద్యార్థులు చదువుకుంటూ.. ఇలా పార్ట్‌టైం ఉద్యోగాల చేస్తూ.. ఆర్థిక అవసరాలు తీర్చుకుంటారని ఇంకొకరు వివరించారు. అయితే ఇది నిరుద్యోగం ఎంత మాత్రం కాదని మరొకరు స్పష్టం చేశారు. ఇది కేవలం పార్ట్ టైం జాబ్ మాత్రమేనని వారు వివరిస్తున్నారు. తొలుత కెనడా వచ్చిన విద్యార్థులకు ప్రారంభం కొద్దిగా కష్టంగానే ఉండవచ్చు. కానీ ఈ కఠిన పరిస్థితులను వారు ఏదో ఒక రోజు అధిగమిస్తారు. అనంతరం సుసంపన్నమైన జీవితాన్ని వారు గడుపుతారని మరొకరు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

### కానరాని విల్లంబుల ధారణలు : కనుమరుగైన సాంప్రదాయాలు

యుగయుగాలుగా, తరతరాలుగా అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తున్న క్షీరధార హైందవ సంస్కృతి. ఆ పాల వెల్లువలో పెల్లుబికిన మీగడ తరగలైన హైందవ సనాతన ప్రాచీన సంప్రదాయాలు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి. పురాణేతిహాస, రుతుపరమైన, మత ప్రమేయ యుక్త, శీతోష్ణస్థితి, స్థానిక పరిస్థితుల సంబంధమైనవిగా పెక్కు సాంప్రదాయాలు అనాదిగా ఆచరించ బడుతున్నాయి. ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతుల ప్రభావం కారణంగా హైందవ సనాతన ఆచారాలు ఒక్కొక్కటిగా అదృశ్యమవుతున్నాయి. అలాంటి వాటిల్లో "ఉపాధ్యాయ వారోత్సవ" సంప్రదాయం ముఖ్యమైనది. బడి పిల్లలు దసరా సెలవుల లో విల్లంబులు ధరించి, గిలకలు పట్టి, ఇంటింటికీ తిరిగి గురుదక్షిణ" కోరడమే "ఉపాధ్యాయ వారోత్సవ" కార్యక్రమం. విశ్వామిత్రుని వెంట రామలక్ష్మణులు విల్లంబులు ధరించి వెళ్ళడం నేపథ్యంగా తమ గురువును తోడ్కొని విద్యార్థులు చేతుల్లో రంగు బాణాలు ధరించి, దసరా పద్యాలు పాడడం, తమ తమ ఇల్లిల్లు తిరిగి తమ ఆయుధాలకు నివేదన తెమ్మంటూ, పప్పు బెల్లాలిమ్మంటూ తమను విద్యావంతులను చేస్తున్న గురువులకు కట్న కానులకలను ఇమ్మంటూ, అదే పాట, అదే ఆటగా గ్రామమంతా సందడితో ఎక్కడ కన్నా చిన్నారులే, ఎక్కడ విన్నా జయజయ ధ్వనాలే వినిపించేవి. పూర్వం విలువిద్య నేర్చుకొనే పిల్లలు తాము నేర్చిన విద్య దసరా నవరాత్రులలో ప్రదర్శించే వారు. అలనాటి ప్రదర్శనాచారక్రమం రానురాను తొమ్మిది రోజులలో గిలకలు చేత బట్టుకుని, తమ గురు వులకు బహుమానాలు, తమకు పప్పు బెల్లాలు సంపాదించే అలవాటు ఆచరణలోకి వచ్చినట్లు చెపుతారు. పిల్లల వయస్సు, తరగతిని బట్టి వివిధ కళలను పిల్లకు నేర్పి తమను పోషిస్తున్న పెద్దలతో చెప్పి మెప్పించి పెద్దలు ఆనందంగా ఇచ్చే కానుకలను పొందేవారు. పంతుళ్ళు వెనుక నడుస్తుంటే పిల్లలు వరుసల్లో పాడుతూ ప్రతి వాకిటా ఆగి దసరా మామూళ్ళు స్వీకరించే ఆత్మీయమైన ఆచార మిది. ప్రభుత్వ బడులు లేని ఎన్నో గ్రామాల్లో తమ స్థలాలను బడి పెట్ట దానికి నిస్వార్థంగా దానం ఇచ్చే వారు. ఆ బడి ఇంకా ఇంకా ఎదగాలని తమ ధనాన్ని దసరా కానుకగా అందించేవారు. విద్యా భ్యాసానికి చేయూతను ఇచ్చే వారు. అదీ ధాన్య రూపంలోనే. అలాంటి పరిస్థితుల్లో వీధిబడి అయ్యవారికి కాస్త ఇబ్బందిగానే గడిచిపోయేవి రోజులు. అందుకే ఆయన బతకలేక బడిపంతులు అయ్యాడు. ఏదైనా పండగ వస్తే ఆయనకు జరుగుబాటు అంతంత మాత్రం. అప్పుడు ఆ ఊరివాళ్లే గౌరవంగా తలా కొంత భత్యం సమకూర్చేవారు. మరి పదిరోజుల పండగ దసరా వేళ ఊరితోపాటు తన ఇల్లూ కళకళలాడాలని గురువు, శిష్యులతో కలసి, గ్రామ పెద్దలు పోషకుల ఇళ్ళకు వెళ్ళి, వారి సాయం పొందేవారు. దసరా వచ్చిందంటే ప్రతీ గ్రామంలోనూ గురువులూ వారివెంట పిల్లలూ ఊరంతా తిరుగుతూ పాడుకునే పాటలు ఆ తరం వారికి గుర్తుకు రావలసినదే... ఆ అలవాటు ఇప్పుడు వెనుకబాటు అయింది. "పర గనాశ్వయుజ శుక్ల పక్ష మందు తెరగొప్ప దీవించ వస్తిమిట మేము శ్రీరస్తు విజయోస్తు దీర్ఘాయురస్తు, ధన కనక వస్తు వాహన సిద్ధిరస్తు. బాలకుల దీవెనలు బ్రహ్మ దీవెనలు, భూమి లోపల లేని భోగములు కల్గి ధనదాన్యములు కల్గి అంటూ శుభాకాంక్షలు తెలపడం... ఘనముగా కట్నములు గ్రక్కున ఇచ్చి, సెలవియ్యుడి మాకు శీఘ్రముగా, పట్టు పచ్చడి మిచ్చి పదిమాడలిచ్చి, గట్టి శాలువలిచ్చి కడియం లిచ్చి, అయ్యవారికి చాలు ఐదు వరహాలు, పిల్ల వాండ్లకు చాలు పప్పు బెల్లాలు, కొబ్బరి కురిడీలు కుండ బెల్లాలు అంటూ ఈయవలసిన వాటిని ఏకరువు పెడుతారు. ఏదయా మీదయా మామీద లేదా ఇంత సేపుంచుట ఇది మీకు తగునా? దసరాకు వస్తిమని విసవిసలు పడక, రేపురా మాపురాస్ మళ్ళీ రమ్మనక, చేతిలో లేదనక ఇవ్వలేమనక, ఇప్పుడే లేదనక, ఆప్పివ్వరనక, ఇరుగు పొరుగు వారు ఇస్తారు సుమ్మీ, శీఘ్ర ముగ పంపుడి శ్రీమంతులార అంటూ ఇవ్వడంలో జాప్యం చేయవద్దని, వాయిదా చేయవద్దని మృదువుగా మర్యాదగా వేడుకుంటారు. పలుమార్లు మిమ్మెపుడు అడుగంగ రాము, అల్లుంద్రవలె కాదు అలిగి మిమ్మడుగ, చెల్లెంఢ్ర వలెగాదు చెలగి మిమ్మడుగ, అల దొమ్మరులము గాము ఆడి మిమ్మడుగ, మంత్ర తంత్రము కాదు మాయచే నడుగ, బలవంతులము కాదు బలముచే నడుగ, నిలువు జీతము కాదు నిలిచి మిమ్మడుగ అంటూ గడుసుగా చెపుతారు. ఎల్లపుడూ చదువులో నిమగ్నమవు తూండే పిల్లలు శరన్నవ రాత్రులలో ఆటవిడుపుగా, గురుదక్షిణ పొందే సంబరాల కార్యక్రమంగా ఆశ్వయుజ పాడ్యమి మొదలు విజయ దశమి దాకా నాడు కనిపించే పిల్లల విల్లంబులు ధారణలు, వినిపించిన సంప్రదాయ పద్యాలు నేడు ఆధునిక మాటున పూర్తిగా కనుమరుగైనాయి.

# జైళ్లలో కులవివక్షతపై సుప్రీం చారిత్రాత్మక తీర్పు

కులాల కంపుతో కునారిల్లుతున్న రంగమే లేదంటే అది అతిశయోక్తే ! పుట్టిన నుండి చావు వరకు కులగజ్జే ! చివరికి తప్పు చేసి జైలులో ఉన్న ఖైదీలను కూడా ఈ కులజాడ్యం వదలలేదు. కుల వ్యవస్థ దేశానికి ఒక శాపంగా మారింది. నేటికీ సంస్కృతి, నాగరికత పెరిగినప్పటికీ మన సమాజంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తోంది. దేశ అభివృద్ధిని నిరోధిస్తుంది.మనదేశంలో శిశువుకు పుట్టిన వెంటనే లభించే మొట్టమొదటి గుర్తింపు పత్రం కులం. వాళ్ళు పెద్దయ్యాక నచ్చితే మతం మార్చుకోవచ్చేమో గాని కులం మాత్రం మార్చుకోడానికి వీలులేదు. డబ్బు కంటే ఎక్కువ విలువ కులానికి ఇస్తున్న రోజులివి. డబ్బు సంపాదించి కోటీశ్వరుడు కావచ్చు. కానీ ఏమీ చేసినా కులం మాత్రం మారలేము.

కారణం సమాజంలో ప్రతీ దాంట్లో కులం కూరుకుపోయింది. పాఠశాలలో ప్రవేశ దరఖాస్తులో అధికారికంగా కులం నమోదు మొదలవుతుంది. ఆ సమయంలో ఏమీ తెలియని పసిపిల్లలు " కులం అంటే ఏమిటి ? " అని అడిగితే సమాధానం మనదగ్గర ఉండదు. సరే ఎవరి ఇష్టం వాళ్ళది. కానీ కులం పేరుతో ఏ భారతీయుడూ వివక్షతకు గురికాగూడదు. కుల వివక్షతకు గురికాకుండా మన రాజ్యాంగం మనలను రక్షిస్తుంది. కొంత మంది తమ స్వార్థం కోసం కుల వివక్షతను పెంచి పోషిస్తు న్నారు. రాజ్యాంగం మనకు ఎంత రక్షణ ఇస్తున్నా కూడా అనధికా రంగా కొన్ని కులాలు ఇప్పటికీ వివక్షకు గురవుతూనే ఉన్నాయి. జైలు బ్యారక్‌లలో కుల ఆధారిత వివక్షపై జర్నలిస్టు సుకన్య శాంత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే దీనికి తార్కాణం.

**అగ్రకులాలకు వంటపని!**

రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుండి కులవివక్షతను తొలగించినప్పటికీ జైళ్లలో ఇంకా కులవివక్ష కొనసాగుతోందని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ నెల మూడవ తేదీన ఇచ్చిన తీర్పులో ఆందోళన వ్యక్తం చేసింది. ఖైదీల గౌరవం, సమానత్వం వివక్షతలేని హక్కును ఉల్లంఘించినందుకు వివిధ జైలు మాన్యువల్స్‌లోని నిబంధనలను "రాజ్యాంగ విరుద్ధం" అని పేర్కొంటూ, జైళ్లలో కుల ఆధారిత వివక్షకు సుదీర్ఘకాలంగా ఉన్న ఆచారానికి ముగింపు పలికి చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. తక్షణ సంస్కరణలకు పిలుపునిచ్చింది. జైలు ప్రాంగణాల్లో కుల ఆధారిత వివక్షను తొలగించేందుకు పలు ఆదేశాలు జారీ చేసింది. ఖైదీలకు గౌరవం ఇవ్వకపోవడం వలసవాదులు, వలసవాద పూర్వ యంత్రాంగాల అవశేషాలని మండిపడింది. "వలసవాద శకంలోని క్రిమినల్ చట్టాలు స్వాతంత్ర్యం అనంతరం ప్రభావితం చేస్తూనే ఉన్నాయి" అని పేర్కొంది. అగ్రకులాలకు వంటచేసే పనులు, అట్టడుగు వర్గాల వారికి క్లీనింగ్, స్వీపింగ్ పనులు, మురుగు కాలువలు, ట్యాంకులను శుభ్రపరచడానికి బలవంతం చేసే పద్ధతులు, అవాంఛనీయమైన పనులను చేయమని బలవంతం చేయడం లాంటి కుల ఆధారిత కేటాయింపుల జైలు మాన్యువల్‌లు నేరుగా వివక్ష చూపుతున్నాయని, ఇవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంది. ఇది అట్టడుగు వర్గాలను దోపిడీ చేయడం లాంటిదని, ఖైదీలెవరూ వారి కులాన్ని బట్టి పని కేటాయింపులు, వారి బ్యారక్లు ఏర్పాటు చేయకుండా అందరికీ సమానంగా చూసుకోవాలని, అండర్ ట్రయల్, శిక్ష పడిన ఖైదీల రిజిస్టర్లలోని కులకాలమ్‌ను తొలగించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని జైళ్ల సిబ్బందిని ఆదేశించింది. ఇది మానవ గౌరవానికి స్పష్టమైన ఉల్లంఘన అని పేర్కొంది. వివక్షత వారి రాజ్యాంగ హక్కులను స్పష్టంగా ఉల్లంఘించడమేనని కోర్టు పేర్కొంది. కులాల ప్రాతిపదికన బ్యారక్‌లలో ఖైదీలను వేరుచేయడం, కులాల శ్రేణిలో వారి స్థానం



ఆధారంగా వారికి పనిని కేటాయించడం వివక్షతో కూడుకున్నదని, ఇది బలవంతపు శ్రమతో సమానమని పేర్కొంటూ సుప్రీంకోర్టు పద్ధతులన్నింటికీ స్వస్తి పలికింది. కుల ఆధారిత వివక్షను పరిష్కరించడంలో అనేక అంతరాలను గుర్తిస్తూ 2016 మోడల్ ప్రిజన్ మాన్యువల్‌ను కూడా ఈ తీర్పు లక్ష్యంగా చేసుకుంది. మాన్యువల్ కొన్ని రకాల వివక్షను నిషేధించినప్పటికీ జైళ్లలో కుల ఆధారిత విభజన కార్మిక విభజనను పూర్తిగా తొలగించడంలో విఫలమైందని కోర్టు పేర్కొంది. సమగ్ర సంస్కరణను కోరుతూ మాన్యువల్ స్కావెంజింగ్‌ను నిషేధించే 2013 చట్టాన్ని మాన్యువల్‌లో పొందుపరచలేదని విమర్శించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ జైలు మాన్యువల్‌లను మూడు నెలల్లో వివక్షాపూరిత నిబంధనలను సవరించాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 17, 21, 23లను ఉల్లంఘిస్తున్నారనే కారణంతో రాష్ట్ర జైలు మాన్యువల్స్‌లోని వివిధ నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఈ తీర్పు వచ్చింది.

**గౌరవించే వాతావరణం ఉండాలి!**

కుల ప్రాతిపదికన ఖైదీలను వేరు చేయడం కుల భేదాలు లేదా శత్రుత్వాన్ని బలోపేతం చేస్తుందని, వీటిని మొదట నిరోధించాల్సిన అవసరం ఉందని, జైళ్లలో క్రమశిక్షణను కొనసాగించడానికి ఖైదీలను కుల ప్రాతిపదికన వేరుచేయాలని చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. కుల ఆధారిత వివక్ష వ్యక్తిగత ఎదుగుదలకు, అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని పేర్కొంటూ సుప్రీంకోర్టు ఆర్టికల్ 21 పరిధిని విస్తరించింది. అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులు కుల దురభిమానాలను అధిగమించేందుకు జైలు వ్యవస్థలు తప్పనిసరిగా అనుమతించాలని, సమానత్వం, గౌరవించే వాతావరణాన్ని అందించాలని తీర్పు చెప్పింది.

**లీగల్ సర్వీసెస్ అధికారులు సందర్శించాలి:**

ఈ తీర్పు భారతదేశంలోని జైళ్లలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, డినోటిఫైడ్ తెగలు (డిఎన్‌టిలు) సహా అట్టడుగు వర్గాల పట్ల వేళ్లూనుకున్న వివక్షాపూరిత పద్ధతులను ప్రత్యేకంగా ప్రస్తావించింది. కుల ఆధారిత పక్షపాతాలను ఎదుర్కోవడానికి, డీనోటిఫైడ్ తెగ సభ్యుల ఏకపక్ష అరెస్టులను నిరోధించడానికి అర్నేష్ కుమార్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ (2014), అమానతుల్లా ఖాన్ వర్సెస్ పోలీస్ కమీషనర్ ఢిల్లీ (2024) కేసులలో నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని బెంచ్ పిలుపునిచ్చింది. డీనోటిఫైడ్ తెగల సభ్యులు పుట్టుకతోనే నేరస్తులుగా పరిగణించబడే వర్గీకరణ వారి గౌరవానికి భంగం కలిగిస్తుందని, ఇది వారి గౌరవంగా జీవించే హక్కుకు హామీ ఇచ్చే ఆర్టికల్ 21 యొక్క స్థూల ఉల్లంఘన అని పేర్కొంది. అట్టడుగు వర్గాల రక్షణ విధానాలను రూపొందించడానికి, వనరుల సమాన పంపిణీని ప్రోత్సహించడానికి రాజ్యాంగం కొన్ని కులాలు, తెగలను యస్సీ, యస్టిలుగా గుర్తిస్తుందని, అయితే ఆర్టికల్ 15(1)లో స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా, అట్టడుగు వర్గాల సభ్యులపై వివక్ష చూపడానికి కులం కారణం కాదు" అని ధర్మాసనం పేర్కొంది. ఈ తీర్పులో సూచించిన విధంగా కుల ఆధారిత వివక్ష లేదా వివక్షాపూరిత పద్ధతులు ఇప్పటికీ జైళ్లలో జరుగుతున్నాయో లేదో గుర్తించేందుకు 2016 మోడల్ ప్రిజన్ మాన్యువల్ కింద ఏర్పడిన జిల్లా లీగల్ సర్వీసెస్ అధికారులు, సందర్శకుల బోర్డు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కోర్టు కోరింది. దానికి స్థితి నివేదిక సమర్పించాలని తెలిపింది.

**జనక మోహన రావు దుంగ....8247045230**

### శతకాలు వ్యక్తిత్వ వికాసానికి

# విలువైన గ్రంధాలు



నేటి యువత వ్యక్తిత్వ వికాస శిక్షణ నిమిత్తం వేలకు వేల్లు తగలబెడుతున్నారు. వ్యక్తిత్వ వికాసం నేర్పడానికి జాతీయ, అంతర్జాతీయస్థాయి ప్రత్యేకంగా శిక్షణను ఇచ్చే కేంద్రాలు వెలుస్తున్నాయి. ఇటువంటి శిక్షణా కేంద్రాలు పుట్టగొడగుల్లా పుట్టుకు రావడమేగాక ఇక్కడ ఊదర గొట్టినంత గొప్పగా బోధించరు. ఉపన్యాసం ఎక్కువ ! ఉపయోగం తక్కువ ! చందాన ఉంటుంది వీరి శిక్షణ. మన ఆలోచనా కోణం ఎట్లా ఉంటుందంటే "ఆంగ్లభాషలో వ్రాయబడిన పుస్తకాలలో ఎక్కువ జ్ఞానం ఉంటుందని, ఆంగ్ల భాషలో బోధించిన శిక్షణా కేంద్రాలు బాగుగా నేర్పుతాయని " ఇంకా ఎంత ఎక్కువ ధర పుస్తకాలు చదివితే అంత ఎక్కువ విషయం నేర్చుకోవచ్చనే ఒక తప్పుడు అభిప్రాయం మనలో చాలా మందికి ఉంది. ఉచితంగా చెప్పుతాం అంటే ఒకరూ కానరారు. యువత కొంత వయస్సు వచ్చిన తరువాత కృత్రిమంగా వీటిని నేర్చుకుంటున్నారు. అలా కాకుండా చిన్నప్పటి నుండే మన జ్ఞాన వ్యక్తిత్వ వికాసానికి మన తెలుగు సాహిత్యంలో వందల సంవత్సరాలకు పూర్వమే కొన్ని పుస్తకాలు వ్రాయబడ్డాయి. వీటి ఖరీదు స్వల్పం ! అందించే జ్ఞానం అధికం అటువంటి పుస్తకాలే మన తెలుగు శతకాలు.

జ్ఞాన వికాసం – వ్యక్తిత్వవికాసం:

శతకాలలో కావలసినంత 'వ్యక్తిత్వ వికాసం' దొరకుతుంది. చిన్న పిల్లలకు మాటలు వచ్చిన నాటి నుండి శతక పద్యాలను మనం ఆలపిస్తే వారికి స్పష్టమైన ఉచ్చారణ అలవాటు అవుతుంది. శతక సాహిత్యాన్ని చదివితే మనం జీవితంలో మనం ఎలా ఉండాలి ? ఎలా ఉండకూడదు ? ఏది మంచి ? ఏది చెడు ? లాంటి విషయాలు తెలుస్తాయి. నీతి సూత్రాలు, విలువలు, మానవత్వం , మంచి, మర్యాద, పెద్దలను గౌరవించడం వంటి విషయాలు తెలుసుకోవచ్చు. సంభాషణా నైపుణ్యం, నాయకత్వ లక్షణం, నిర్వహణా సామర్థ్యం, నైతిక జీవనసూత్రాలు, శ్రవణ నైపుణ్యం, సంకల్ప బలాన్ని, ఆత్మాభిమానాన్ని పెంచుతాయి. నీతి సూత్రాలు, విలువలు, మానవత్వం, మంచి, మర్యాద, పెద్దలను గౌరవించడం వంటి విషయాలు తెలుసుకోవచ్చు.



ఆత్మవిశ్వాసం కోల్పోతున్న అనేక సందర్భాలలో మనలో ఆత్మవిశ్వాస బీజాల్ని నాటి వాటిని మహావృక్షాలుగా పెంచేవి శతకాలు. స్థితప్రజ్ఞత లేని మనసు అదుపుతప్పి తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటుంది. ఇటువంటి సందర్భాలలో మనం నేర్చుకున్న శతకాల సారాంశం మన మనసును అదుపులో పెడుతుంది. పెద్దలకు నిత్య జీవితంలో వచ్చే చిన్న చిన్న కష్టాలను దాటే సలహాలు ఉంటాయి. వేమన సామాజిక నీతులు, సామాజిక చైతన్యం, కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, కుహనా గురువులు, దొంగ సన్యాసులు గురించి సామాన్య నీతులను సునిశితమైన హాస్య, వ్యంగ్య, అధిక్షేప చమత్కృతులతో కల్పించి, నవ్వించి ఎదుటివారి లోపాలను, తన లోపాలను, గుర్తెరిగి ఉపదేశించిన రీతిని గమనించేటట్లు చేసే శైలిని ఆయన ప్రదర్శించాడు. సామాన్యాలు మనోజ్ఞాలు అయిన ఉపమాన దృష్టాంతాలతో సూక్తిప్రాయంగా నీతులను బోధించాడు. ధర్మం ఆచరించే వాడిని నీచుడు నిందించినా నష్టం ఏమీ లేదు అనే విషయాన్ని మారద వెంకయ్య అమృత సముద్రంలో రెట్టవేసే కాకితో పోల్చాడు. అమృత సముద్రముపై నుండి కాకి ప్రయాణం చేస్తూ ఆ సముద్రంలో ఆ కాకి రెట్ట వేస్తుంది. అంతమాత్రం చేత, ఆ సముద్రానికి ఏమీ లోటు రాదు. అలాగే ధర్మాత్ముడిని నీచుడు నిందించినా ఆ ధర్మమూర్తికి లోటు రాదు అని చెప్పారు. వరదలు వస్తే మునిగిపోయే పొలమును దున్నడం, కఱవు వచ్చినప్పుడు బంధువుల ఇళ్ళకి వెళ్ళడం, రహస్యాన్ని ఇతరులకు చెప్పడం, పిరికివాడికి సేనా నాయకత్వమును ఇవ్వడం వంటివి ఒక వ్యక్తి చేయకూడని పనులుగా బద్దెన కవి పేర్కొన్నాడు. జాతకాలు చెప్పడం, అబద్ధాలు కల్పించడం, ధర్మాన్ని తప్పడం, చాడీలు చెప్పడం, హింసలు చేయడం, ఉన్నవీ లేనివి పలకడం, మొదలగు వాటిని ఇతరుల ధనాన్ని ఆశించి చేసే పనులుగా ధూర్జటి కవి పేర్కొన్నాడు. లోతయిన భావాలను వాడుక భాషలోని పదాలతో చెప్పి సామాన్య మానవుని కూడా జ్ఞానిని చేయగలిగినవి ఈ శతకాలు. ఇందులో కొన్ని విలువైన తెలుగు పద్యాలు కనీసం నెలకు రెండు నేర్చుకుంటే, భవిష్యత్తులో సామాజిక, నైతిక విలువలు నేర్చుకునే అగత్యం తప్పుతుంది. శతకాలన్నీ సమకాలీన సమాజాన్నీ, సాహిత్యాన్నీ, భాషనూ ప్రతిఫలించే చక్కటి కవిత్వ ప్రక్రియ. తెలుగు సాహిత్య ప్రక్రియలలో సామాన్య ప్రజలు కూడా చదివి అర్థం చేసుకోవటానికి వీలుగా ఉన్నవి శతకాలు. ఎంతో లోతైన భావాలను వాడుక భాషలోని పదాలతో చెప్పి, సామాన్యున్ని జ్ఞానిని చేయగలిగినవి శతకాలు. శతకాల వలన ఆనాటి సమాజం ఎలా ఉండేదో తెలుసు కోవచ్చు. శతక పద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబింభిస్తాయి. వెరసి వ్యక్తిత్వవికాసాన్ని అందిస్తాయి.

గతంలో ఘనకీర్తి ఉన్నవే!

వేమన, సుమతీ శతకాల కోసం ఇప్పటి తరంలో ఎంత మందికి తెలుసో తెలియదు గాని ఇంతకు ముందరి తరానికి మాత్రం ఇవి సుపరిచాతాలే ! గతంలో శతకాల ఘనత అమోఘం.



**కింజరాపు అమరావతి**
**9494588909**

# తెలంగాణ సంస్కృతి బతుకమ్మ



ఎంగిలిపూల బతుకమ్మ ఎలుగెత్తి చాటె
పల్లె పల్లెలో బతుకమ్మ పండుగ
గడప గడపన గౌరమ్మకు పూజలు
వాడ వాడ ల వాకిల్లా బతుకమ్మ!!

దండిగా పువ్వుల జాతర
పువ్వులను పూజించే పచ్చని సంస్కృతి
పల్లెలను పసుపు వర్ణం చేస్తది బతుకమ్మ
బతుకు చిత్రం మార్చే బంధు సంస్కృతి!!

బతుకు నిచ్చే బంగారు బతుకమ్మ
అలయి బాలయి అనే అందమైన
సంస్కృతి
కమ్మని పాటల పూదోట బతుకమ్మ
రాగం మెత్తి నినాదమై వినిపిస్తది!!

అందరిని ఒక్కటి చేసే పండుగ
తల్లి లెక్క చెల్లి లెక్క ఆత్మీయ బంధం
తెలంగాణ ప్రతీక బతుకమ్మ పండుగ
సంతోషాన్ని నింపే సద్దుల బతుకమ్మ!!

**-దేవులపల్లి రమేశ్**
**సిద్దిపేట, నంగునూర్**
**9963701294**

# వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత

వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే వన్య ప్రాణుల వారోత్సవాల ముఖ్యోద్దేశం. ఏటా అక్టోబర్ మొదటి వారంలో దినోత్సవాన్ని అంతర్జా తీయంగా నిర్వహిస్తున్నారు.

మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థక మవుతున్న నేపథ్యంలో.. వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతీ ఏటా అన్ని దేశాలు దీన్ని వన్య ప్రాణుల దినోత్సవాన్ని జరుపు తున్నాయి.

వన్య ప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడుకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102.

1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది.

ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా.. వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి.



అంతర్జాతీయంగా పులి చర్మానికి, గోళ్లకు, ఎముకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో.. వేటగాళ్ల చేతిలో చిరుతల బలైపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశవ్యాప్తంగా ఉన్న అడవుల్లో దాదాపు నలభై వేలకు పైగా ఉన్న పులులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కానీ 1972 నాటికే ఆ సంఖ్య మూడు వేలకు పడిపోయిందంటే.. అప్పటి ప్రభుత్వాలు ఎంతటి నిర్లక్ష్య వైఖరి అవలంభించాయో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణంగా పులుల జనాభాను లెక్కించేందుకు ఇంతకు ముందు పాదముద్రలను గుర్తించడం ఒక్కటే మార్గం. అవి సంచరించే ప్రాంతాల్లో రహస్య కెమెరాలను ఏర్పాటు చేసి.. వాటి పాదముద్రలను సేకరించేవారు. అయితే ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. కచ్చితమైన లెక్కకు ఆస్కారం కూడా తక్కువే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891 పులులు ఉండగా వాటిలో 2226 మన దేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతం పైగా మనదేశం లోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాత పడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి. 2006లో పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు.

భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియ జేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతో పాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్చగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ వన్య ప్రాణుల దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం.

భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతం పైగా మనదేశం లోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాత పడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ ..


**భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురులకు ఉరి శిక్ష ఖరారైన దినం**

భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ (లాలా లజపత్ రాయ్) కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయన్ను కాల్చుమంటూ సింగ్‌కు సంకేతా లిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు.లాలా లజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్ లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు.

భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. '%ఔూతీతీభుత్ శీట జుఇవఎెబఅశీఱ వాఅ వావత్వఅవ్ఎవ వాట ఇమఫ్స్త్ర%' అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు.

1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ ఇలా శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింహ్ 2. సుఖఃదేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీలాల్ 2. మహవీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి



అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్నాథ్ తివారిలకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణ లో ఉన్నవారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలు లో వినిపించారు.

తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయకుండా కాల్పుల బృందం చేత హతమార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయన్ను ఉరితీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరితీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు.

అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు.సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరితీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని..సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాలోని హుస్సేనివాలా వద్ద నేషనల్ మెమోరియల్ ఉంది. లాహోర్ జైలులో ఉరిశిక్ష తరువాత, శివరామ్ రాజ్‌గురు, భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్ మృతదేహాలను రహస్యంగా అక్కడికి తీసుకు వచ్చారు. వాటిని అధికారులు అక్కడే దహనం చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 23 న, అమరవీరుల దినోత్సవం (షహీద్ దివాస్)నాడు ముగ్గురు విప్లవకారులను జ్ఞాపకం చేసుకుంటారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# తెలంగాణ మాండలికానికి వన్నె తెచ్చిన పాకాల యశోదారెడ్డి

**(అక్టోబర్ 7న వర్ధంతి సందర్భంగా)**



ఆమె మాండలికానికి పెట్టింది పేరు.మాండలికానికి మెరుగులు దిద్దిన సాహితీవేత్త.'సూటి తప్ప పక్క పోటెరుగదు నా మాట' అని పొల్లు పోని వ్యక్తిత్వంతో తెలుగు మాండలిక పదసంపదకు, పరిరక్షణకు ఎనలేని సేవలందించిన పాకాల యశోదారెడ్డి. రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షురాలిగా పనిచేసిన ఏకైక మహిళ. మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లిలో సరస్వతమ్మ కాశిరెడ్డి దంపతులకు ఆగస్టు 8, 1929లో యశోదారెడ్డి జన్మించారు. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన ఆమెను రుక్కునమ్మ చేరదీసి పెంచారు. చదువే ప్రాణంగా పెరిగిన ఆమె ఉన్నతవిద్యను అభ్యసించారు. 1955లో హైదరాబాద్ ఉమెన్స్ కాలేజీలో తెలుగు ఉపన్యాసకురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. సంస్కృతం, జర్మన్ భాషలను అధ్యయనం చేసిన యశోదారెడ్డి తెలుగులో 'హరివంశములు' అంశంపై పరిశోధన చేసి 1969లో డాక్టరేట్ పట్టాను పొందారు.

తన పన్నెండో ఏట నుండి రచనలు చేయడం మొదలుపెట్టి సుమారు 30గ్రంథాలను ప్రచురించారు. పారిజాతాపహరణ పర్యాలోచనము, ఆంధ్ర సాహిత్య వికాసము, నేమాని భైరవకవి, ఉత్తర హరివంశము, భారతంలో స్త్రీ, అమరజీవులు, నారదీయం, చిరుగజ్జెలు, ద్విపద, ప్రబంధ వాఙ్మయము, రచ్చబండ, నాగి, అచ్చ తెలంగాణ యాసలో రాసిన మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కతలు, ధర్మశాల తదితర రచనలు ఆమె సాహిత్య పటిమకు నిదర్శనాలు.

నవల, కథ, కవిత, వ్యాసం తదితర ప్రక్రియల్లో సాగిన రచనావ్యాసంగం తెలుగు సాహిత్యలోకంలో ఆమెకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టాయి. 'మూసీ', 'పరిశోధన', 'ఆంధ్రప్రదేశ్', 'జాగృతి', 'ప్రజాతంత్ర', 'భారతి', 'నా తెలంగాణ' పత్రికల్లో ఆమె రాసిన వందలాది పరిశోధనాత్మక వ్యాసాలు ప్రచురితమయ్యాయి. తెలంగాణ మాండలికంలో రాసిన కథలు, హాస్యరచనలు, పండగలు – పబ్బాలు, ఎచ్చమ్మ ముచ్చట్లు, మహాలక్ష్మి ముచ్చట్లు, జెర ఇనుకోవే తల్లీ అనే శీర్షికలతో రెండు వందలకు పైగా ప్రసంగాలు ఆకాశవాణిలో ప్రసారమయ్యాయి.1949 –50 ప్రాంతంలో దక్కన్ రేడియోలో మాండలిక భాషలో మొట్టమొదటి కథలు, సంభాషణలు, పిల్లల నాటికలు ప్రారంభించిన ఘనత ఆమెకే దక్కింది.తెలంగాణ నుడికారంతో కథలు రాయమని తొలుత ఆమెను బెజవాడ గోపాలరెడ్డి, తిరుమల రామచంద్ర ప్రోత్సహించారట. అలా మాండలికంలో సాహిత్యాన్ని సృష్టించిన ఆద్యురాలుగా తెలంగాణ చరిత్రలో సుస్థిరంగా ఆమె పేరు నిలిచిపోయింది.రచయితే కాకుండా ఆమె గొప్ప వక్త. పండితులు మెచ్చే భాషలో ఉపన్యసిస్తూ, ముచ్చటగొలిపే మాండలిక యాసతో సభికులను ఆకట్టుకేనేలా ప్రసంగించేవారు. ఆమె ఉపన్యాసం విన్న ప్రఖ్యాత చిత్రకారుడు పి.టి.రెడ్డి ఆమెను ఇష్టపడి పెళ్ళి చేసుకున్నారు. ఉద్యోగ, సాహిత్య జీవితానికి ఆయనందించిన తోడ్పాటుతో ఆమె ఎన్నో రచనలు చేశారు. చిత్రకళా ప్రదర్శనల కోసం భర్తతో పాటు దేశవిదేశాల్లో పర్యటించి 'భారతీయ చిత్రకళ' గ్రంథాన్ని రచించారు.

మారుతున్న భాషా ప్రవాహంలో ప్రాచీన రూపాలు కొట్టుకుపోకుండా కాపాడటం భాషావేత్తల బాధ్యతగా భావించిన యశోదారెడ్డి మాండలికపదాలను, జాతీయాలను, పదబంధాలను, పరిణామక్రమంలో మాండలిక పదాలు పలకడంలో వస్తున్న మార్పులను గ్రంథస్థం చేశారు. అనేక భాషా సాహిత్య సంఘాలకు విశిష్ట సభ్యురాలిగా ఉండి సేవలందించిన ఆమె 1990 నుంచి 1993 వరకు రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలిగా పనిచేశారు.

ఆమె అందుకున్న పురస్కారాలకు కొదవేమి లేదు. రాష్ట్ర సాహిత్య అకాడమీ నుంచి 'ఉత్తమ రచయిత్రి' పురస్కారం అందుకున్నారు. ఆగ్రా విశ్వవిద్యాలయం నుంచి డి.లిట్ గౌరవ పట్టాను పొందారు.33 సంవత్సరాలు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలో పనిచేసిన యశోదారెడ్డి ప్రొఫెసర్‌గా, సాహితీ వేత్తగా, విమర్శకురాలిగా ప్రత్యేకమైన శైలి, నిష్కర్షగా మాట్లాడే వ్యక్తిత్వం గల సమర శీల వనిత. తెలుగుభాషను సజీవభాషగా, తెలంగాణ మాండలికాన్ని నిలబెట్టడంతో కృషి చేసిన ఆమె అక్టోబర్ 7, 2007లో మరణించారు.వారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలి.వారి అడుగు జాడలలో పయనించుధాం

**-కామిడి సతీష్ రెడ్డి జడలపేట**
**జయశంకర్ భూపాలపల్లి జిలా**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు...**
**9848445134.**

# ఘనంగా దేవీ నవరాత్రి వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేటీఆర్ కాలనీ, సాయి బృందావన్ కాలనీ, బాచుపల్లి ప్రాంతాలలో ఏర్పాటుచేసిన దుర్గా నవరాత్రి వేడుకలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేటీఆర్ కాలనీలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ రవికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నారు. అనంతరం దేవాలయ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు సాంబాశివా రెడ్డి, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు. సాయి బృందావన్ కాలనీలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ సాయి బృదవనం ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం ద్వారా చేపట్టిన ప్రతి కార్యంలో విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాఘవేంద్ర రావు , నాయకులు సాంబాశివా రెడ్డి, బొబ్బా శ్రీను, ముత్యాలు, భిక్షపతి,కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

**బాచుపల్లిలో..**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో కార్పొరేటర్ ఆగం రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ చేపట్టిన ప్రతీసారి అమ్మవారు ఒక్కో అవతారంలో వచ్చి ప్రజలను కాపాడిన రూపాలే నవదుర్గ రూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సతీష్ , కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మెట్రో సాధన సమితి చేపట్టిన కార్యక్రమానికి ఎంపీ మద్దతు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామం గాంధీ విగ్రహం వద్ద మేడ్చల్ మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో పారడైస్ నుండి సుచిత్ర మీదుగా మేడ్చల్ వరకు మెట్రో రైల్ కావాలని మాకు కావాలి మెట్రో - వీ డిమాండ్ మేడ్చల్ మెట్రో అనే నినాదంతో భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి,మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డిలతో కలిసి పాల్గొని మెట్రో సాధనలో పూర్తి మద్దతు ఉంటుందని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు సంపత్ రెడ్డి,మహేందర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,మైపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మాణిక్ రెడ్డి,రాజి రెడ్డి,గిరివర్ధన్ రెడ్డి,శేఖర్ యాదవ్,కట్ట కుమార్,పులి బలరాం,పత్తి సతీష్,జె.రాజు,రాజు,చక్రి,అరవింద్,ఎశ్వంత్,సతీష్,వెంకు,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,కృష్ణ,సాయిలు,చిత్తారీ,శివ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్ ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ లోని కేవీర్ వెంచర్, బాచుపల్లి విలేజ్ లో జరిగిన నవరాత్రి వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొలం హనుమంత రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతషలతో ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పద్మ రావు, ఎన్ఎమ్సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, చందు గౌడ్, వీరేష్ గౌడ్, శంకర్ రెడ్డి, జి. అశోక్, గోంగూలా నవీన్, వరప్రసాద్,వెంకట్ రెడ్డి, సుబ్రమణ్యం,హరి వర్ధన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## దసరాలోగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

- పీఆర్టీయూ - టీఎస్ వికారాబాద్ మండల అధ్యక్షులు చక్రాల కేదార్‌నాథ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 నినాదం న్యూస్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు బాకీ ఉన్న ఐదు డిఏ లను దసరా నాటికి కచ్చితంగా విడుదల చేయాలని పిఆర్టియు టిఎస్ వికారాబాద్ మండల అధ్యక్షులు చక్రాల కేదార్ నాథ్, మండల ప్రధాన కార్యదర్శి పట్నం రాఘవేందర్, సతీష్ కుమార్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మహేందర్, ఇబ్రహీం,బాబ్యానాయక్ , సత్యం,ఇతర నాయకులతో కలిపి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం కూడా సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు, ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పిఆర్సి ని ప్రకటించాలని పెండింగ్ లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డిఏలను దసరా పండుగ లోగానే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## దుర్గామాతను దర్శించుకున్న మేయర్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఆచారి కుంట వద్ద సాయి బృందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలకు మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరి చౌదరి,సీనియర్ మహిళా నాయకురాలు సబితా జలంధర్ రెడ్డి,స్థానిక వాసులతో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రి వేడుకల సందర్భంగా ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మేయర్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాస్,సాయి బృందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పస్తులు ఉండి ఉద్యమించాం.. భవిష్యత్ కోసం పోరాడుదాం

- తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు



**కాప్రా అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** పస్తులుండి తెలంగాణ సాధన కొరకై ఉద్యమించిన తీరుల... ఉద్యమకారుల భవిష్యత్తు కోసమై పోరాడుదామని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ ఆత్మగౌరవం కోసం గత 6 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పని చేస్తుందని ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారు లందరూ పనిచేయడానికి ఉత్సాహం చూపడంతో,నేడు ఆల్వాలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం అమరవీరుల శిబిరం వద్ద దాదాపు 60 మంది నూతన రాష్ట్ర కమిటీ సభ్యుల ప్రకటన చేసిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావ్, రాష్ట్ర కమిటీ సభ్యులు.. రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ చీమ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల సురేందర్ రెడ్డి,మీడియా అధికార ప్రతినిధిగా తాడూరి గగన్ కుమార్, మహిళా వర్కింగ్ ప్రసిడెంట్గా అనంత లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా జానకి రెడ్డి, ఉపాధ్యాయులుగా వీర స్వామి, ఇందర్ కుమార్, కోశాధికారిగా జంగా సుదర్శన్, 1969 ఉద్యమకారులుగా కొండా స్వామి శివకుమార్ నేత, ప్రమాణం చేసరు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ కి నియమితులైన సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరం కోసం అందరు పనిచేయాలని పిలుపునిచ్చారు నేటి కార్యక్రమంలో గ్రేటర్ నాయకులు దయానంద్, రాంబాబు, దొమ్మాటి కిరణ్ కుమార్, లక్ష్మణరావు. పాల్గొన్నారు.

## శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస

- దళిత రత్న అవార్డుగ్రహిత బురాన్ ప్రభాకర్
- అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హిందుకు సన్మానం
- హిందుకు ఆర్థిక సాయం అందజేసిన దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్



**చేవెళ్ల అక్టోబర్ 06 (నినాదం న్యూస్):** శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది విద్యార్థులు పట్టుదలతో చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ పేర్కొన్నారు. చేవెళ్ల పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడుగా పనిచేస్తున్న కందాడ సాయన్న కూతురు హిందు కాళోజీ కళాశాలలో ఎంబిబిఎస్ ఉచిత సీట్ సాధించింది. చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సాయన్న ఇంటికి వెళ్లి హిందు, సాయన్నను శాలువతో సన్మానించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటో అందించి అభినందించారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ... చదువుకు పేదరికం అడ్డుకాదని హిందు నిరూపించిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబిబిఎస్ సీట్ సాదించచడం గౌరవంగా ఉందని, శ్రావణి ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని, పట్టుదలతో చదివితే విజయం దక్కుతుందదడానికి, హిందూ నిదర్శనమన్నారు. సాయన్న కుటుంబంలో సరస్వతి పుత్రులు జన్మించారని తెలిపారు. డాక్టర్ అయి పేదలకు వైద్యం అందించాలని హిందు కు సూచించారు. తండ్రి కష్టాన్ని చూసి పట్టుదలతో చదివి ఎంబిబిఎస్ ఉచిత సీట్ సాధించిన హిందును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి హిందు స్టేషనరీ ఖర్చుల కోసం బురాన్ ప్రభాకర్ రూ.10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, సీనియర్ పాత్రికేయులు బ్యాగరి గోపాల్, రాకేష్, మధు, కోర్టు యాదయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

## బాధితులకు ఫోన్ అప్పగింత



**కొడంగల్ నినాదం :** కొడంగల్ మండలం లోని హస్నాబాద్ గ్రామానికి చెందిన రాజేందర్, ప్యాలమద్దీ గ్రామానికి చెందిన మల్లేష్ లు తమ మొబైల్ ఫోన్లు ఎవరో దొంగిలించారనీ, గతకొన్ని రోజుల క్రితం కొడంగల్ పోలీసు స్టేషన్ లో దరఖాస్తు చేసుకున్నారు. సిఈఐఆర్ యాప్ ద్వారా సర్చ్ చేసిన పోలీసులు ఫోన్ వెతికి పట్టుకొని, ఆదివారం రోజు ఎస్సై జివి సత్యనారాయణ బాధితులను పోలీసు స్టేషన్ కి పిలిపించి ఫోన్లు అందించారు. ఈసందర్భంగా బాధితులు పోలీసు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పూలే, అంబేద్కర్ ఆశయాలు దేశానికి మార్గదర్శకం

- అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం



**కొడంగల్ నినాదం :** పూలే అంబేద్కర్ ఆశయాలే దేశానికి మార్గదర్శకం అని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అంబేద్కర్ ప్రజా సంఘం తాలూకా అధ్యక్షులు యు.రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మనువాదుల చేతుల్లో తరతరాలుగా వివక్షకు గురై నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాతుర్ వర్ణ వ్యవస్థ ఈ దేశ ప్రజలను ముక్కలు చెక్కలుగా చేసి, పేదరికం బానిసత్వంలోకి నెట్టింది అన్నారు. దీని కారణంగా నేటికీ కూడా శూద్రులు, అతిశూద్రులు అన్ని రంగాలలో సమాన హక్కులు పొందలేకపోతున్నారని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన అవకాశాలతో అరకొరగా కొన్ని రంగాలలో ప్రవేశం లభించినప్పటికీ అగ్రవర్ణాల చేతుల్లో వివక్ష నుండి బయటపడటం లేదని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమానత్వాన్ని సాధించేందుకు పూలే అంబేద్కర్ విధానాలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. మహనీయుల చరిత్రను కనుమరుగు చేసేందుకు మనువాద శక్తులు కుట్రలు చేస్తున్నాయని, వారి కుటుంబ ప్రయత్నాన్ని బద్దలు కొట్టి సమ సమాజ స్థాపన దిశగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం బహుజన సైదాంతిక నిర్మాణ సమాజం తక్షణ ఆవశ్యకత అని గుర్తు చేశారు. గ్రామ గ్రామానికి గడపగడపకు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని విస్తరించేందుకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అప్పుడు మాత్రమే ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాలే సురేందర్, ఎం. ప్రభాకర్, లంబాడా హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మోతే తిరుపతయ్య, డివిఎంసి సభ్యులు దస్తప్ప, నాయకులు కుప్పగిరి సాయిలు, నాగారం వెంకటేష్, అన్నారం సాయిలు, కవి, రచయిత మాసాని వెంకటయ్య, హనుమంతు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం కుత్బుల్లాపూర్ మండల మహాసభ జయప్రదం

- నూతన కార్యదర్శిగా కీలుకాని లక్ష్మణ్ ఎన్నిక



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ మండల మహాసభ కామ్రేడ్ కమలాకర్ రెడ్డి ప్రాంగణం షాపూర్ నగర్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు వరప్రసాద్ ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. సమావేశం ప్రారంభానికి ముందు పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ సంకీర్ణ ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలపై నియంత్రణ లేకుండా పేదలపై భారాలను మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద సహాయక చర్యల్లో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను చిన్నచూపు చూపుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తూ అధికార ని దుర్వినియోగం చేస్తున్నారని ఉదాహరణకు తెలంగాణ, కేరళ వరద సహాయక నిధుల విడుదలలో తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, మూసి సుందరీకరణ పేరుతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పేదల ఇల్లు కూల్చడం అమానుషమని వారు పేర్కొన్నారు. హైడ్రా పేరుతో పేదలను అన్యాయం చేస్తే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని, పేదల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు. గతంలో వేల ఎకరాల ప్రభుత్వ భూముల్ని ఆక్రమించిన వాళ్ల దగ్గర నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని సూచించారు. అనంతరం పార్టీ మండల మహాసభకు 40 మంది ప్రతినిధులు హాజరై చర్చలలో పాల్గొని పార్టీని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో విస్తరించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని, కేంద్రంలో ఉన్న బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. అనంతరం పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా కీలుకాని లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులుగా పసుల అంజయ్య, బి, సత్యం, రావుల స్వాతి, ఈ దేవదానం,డి కరుణాకర్, ఎండి, జాకీర్ హుస్సేన్ ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ అశోక్ పార్టీ సభ్యులు కే ,హరిప్రసాద్ జి, వెంకన్న కే, బీరప్ప పి,శంకర్ ఆర్, లక్ష్మి ఆంజనేయులు, కే మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధార్మిక సంఘం ఆధ్వర్యంలో హిందుకు సన్మానం



**చెవెళ్ల అక్టోబర్ 06 (నినాదం న్యూస్):** జాతీయస్థాయిలో నిర్వహించే నీట్ పరీక్షలో ప్రతిభ చాటి ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థిని హిందుకు హిందూ ధార్మిక సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వక్త డాక్టర్ భాస్కరయోగి శాలువతో సత్కరించే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ రెడ్డి, దేవర సమత రెడ్డి, సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి, హిందూ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ కంపు కంపు

**చేవెళ్ల/శంకర్‌పల్లి, అక్టోబర్6 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపల్ పట్టణ పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ నుండి బయటకు వెళ్లే దారిలో బహిరంగ మూత్ర విసర్జన చేస్తుండడంతో దుర్వాసనతో ప్రయాణికులు ముక్కు మూసుకొని బస్టాండ్ లోకి వెళ్తున్నారు. బస్టాండ్ లోపల సులబ్ కాంప్లెక్స్ ఉన్న బహిరంగ మూత్ర విసర్జన తో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## పోరాటయోధుడు వడ్డే ఓబన్న

- కార్పొరేటర్లు పల్లపు రవి. చిత్రా సుబ్రహ్మణ్యం



**జవహర్‌నగర్, అక్టోబర్5 (నినాదం న్యూస్) :** పోరాటయోధుడు వడ్డే ఓబన్న ని నేటి యువత ఓబన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు చాటి చెప్పాల ని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆరోవ డివిజన్ కార్పొరేటర్లు పల్లపు రవి ఆలిగిరి చిత్రా సుబ్రహ్మణ్యం అన్నారు,వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చేన్నాపురం లో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి. వడ్డెర సంఘం. అధ్యక్షులు. ఇరుగు దిండ్ల వెంకటేష్. నర్రా మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి. వడ్డెర సంఘం నాయకులు. కార్పొరేటర్లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం విరోచితమని. వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటి చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో. తిరుపతి. సురేష్. రాములు. మట్ట. నర్సింగ్. పరశురాం. చందర్. శ్రీను. రాములు. అంజి. జిల్లా నాయకులు చెన్నాపురం సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి పూజలో పాల్గొన్న కార్పొరేటర్లు



**జవహర్ నగర్, అక్టోబర్ 6 నినాదం న్యూస్:** కృష్ణనగర్ కాలనీలో నిర్వహించిన నవరాత్రి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్లు లావణ్యసతీష్ గౌడ్, పల్లపు రవి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**తుంగతుర్తి,అక్టోబర్6(నినాదం న్యూస్):**
నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో వడ్లకొండ మనోజ్ కూతురి పుట్టినరోజు వేడుకల్లో ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎల్మ కంటి సోమయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గుంటకండ్ల అశోక్ రెడ్డి,నరసింహారెడ్డి,వడ్లకొండ వెంకన్న,వేణు,శేఖర్ రెడ్డి,దారం రమేష్,చిత్తలూరి వెంకన్న,సతీష్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల నూతన కార్యవర్గం ఎన్నిక



**అల్వాల్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్)**
ఆల్వాల్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం అమరవీరుల శిబిరం వద్ద దాదాపు 60 మంది నూతన రాష్ట్ర కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మీడియా అధికార ప్రతినిధిగా తాడూరి గగన్ కుమార్, మహిళా వర్కింగ్ ప్రసిడెంట్గా అనంత లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా జానకి రెడ్డి, ఉపాధ్యక్షులుగా వీర స్వామి ఇందర్ కుమార్, కోశాధికారిగాజంగా సుదర్శన్,1969 ఉద్యమకారులుగా కొండా స్వామి శివకుమార్ నేతలి ప్రమాణం చేసినారు. ఈ సందర్భ ంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీకి నియమితులైన సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరం కోసం అందరు పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ ఆత్మగౌరవం కోసం గత 6 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పని చేస్తుందన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్‌గా దుర్గం రవీందర్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబరు 6 (నినాదం న్యూస్)**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కోకన్వీనర్‌గా రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన దుర్గం రవీందర్‌ను నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా దుర్గం రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమని అన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో అనేక మంది యువతి, యువకులు ప్రాణా త్యాగాలు చేశారని గుర్తు చేశారు. పోరాటాల ద్వారానే రాష్ట్ర సాధన సాధ్యమైందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కోకన్వీనర్ గా నియమించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు, రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**ఆళ్లపల్లి అక్టోబర్ 6 నినాదం న్యూస్**
మండలం పరిధిలో మార్కోడు గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఐదవ రోజు పూజలో భవాని మాలధారణలతో. పురోహితులు వినయ్ మంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహించారు మహిళలు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం తీర్థ ప్రసాదలు స్వీకరించి. అమ్మవారి ప్రాంగణంలో ఘనంగా ఐదవ రోజు బతుకమ్మ సంబరాలు మహిళలు పిల్లలు నిర్వహించారు.

## అమ్మవారికి 108 రకాల నైవేద్యాలు

**మల్లాపూర్, అక్టోబర్ 06 (నినాదం న్యూస్):**
దుర్గ దేవి నవరాత్రోత్సవాల లో భాగంగా కొత్త దాంరాజ్ పల్లి గ్రామ దుర్గామాత కి దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం అమ్మవారి భక్తులు 108 రకాల నైవేద్యాలు అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి యొక్క ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి సేవలో దుర్గ సేవ సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



# మాలల హక్కులను సాధించుకోవాలి

### గడ్డం వివేక్ వెంకటస్వామి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి**
**అక్టోబర్ 06(నినాదం న్యూస్)**
మాలల హక్కులను ఐక్యతతో సాధించుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రితిక గ్రాండ్ హోటల్‌లో జరిగిన మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సమాజంలో మాలలకు సరైన గౌరవం దక్కేందుకు మాల ఉద్యోగులు కృషి చేయాలన్నారు. అధికారంలో ఉన్న నాయకులు మాలలను వాడుకోవాలని చూశారు తప్ప మాల జాతి పరిరక్షణ కొరకు కృషి చేయలేదని, మాల జాతి కోసం తమ కుటుంబం పోరాటం చేసిందని, అందరిని సమానంగా చూసిన వ్యక్తి కాకా వెంకటస్వామి అని అన్నారు. మాల సంఘం ఐక్యం కావాల్సిన ఆవశ్యకత ఉందని, ఐక్యత ఉన్నప్పుడే ఏదైనా సాదించుకోవచ్చని తెలిపారు. హక్కుల సాధనకై అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే, టీమ్ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు అందరికి చేరేలా కృషి చేయాలన్నారు. జాతి రక్షణ కోసం అందరూ ఐక్యం కావాలని అందరూ టీమ్‌గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీనాథ్, మేకల రవీందర్, ఎర్రమల్ల రాములు, జంగం కరుణాకర్, అనుములపురి కృష్ణ, వేణు బలరాం, రత్తయ్య, మందాల భాస్కర్,మామిడి నారాయణ, లక్ష్మీనారాయణ,రవి కుమార్, అనుములపురి జానకిరాములు, చింత వెంకటేశ్వర్లు,బోల్లెద్దు బుచ్చి రాములు, బొల్లెద్దు దశరథ అనుములపురి భద్రాచలం, వెంకన్న,ముక్కంటి,కృష్ణ, వేణు, గిరిబాబు, రఘు,వెంకన్న,శివయ్య, నాగయ్య, రామకృష్ణ సుందర్, సంజయ్, కరుణాకర్,రవి, సైదులు, మురళి, వినయ్, అనిల్, సరిత, అమృత,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- నాటి గురువులతో పూర్వ విద్యార్థులు
- తాము చదువుకున్న పాఠశాలకు రూ .రెండు లక్షల ఒక వెయ్యి భారీ విరాళం




**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్06(నినాదం న్యూస్ )**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జెడ్పీఎస్ఎస్ఎల్లంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 1989-90 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. జడ్పీ ఎస్ఎస్ 1989-90 ఎల్లంపేట పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉల్లాసంగా ఉత్సాహంగా పూర్వ విద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిఓచుకుని కన్నీటి పర్యంతమయ్యారు. తిరిగి మళ్లీ పుట్టినట్లుగా అయిందని పూర్వ విద్యార్థుల సంతోషానికి అవధులు లేవు.
ఈ సందర్భంగా అలనాటి గురువులు మేషక్, సట్టు. సోమయ్య, ఎల్లంపేట ప్రిన్సిపాల్ భాస్కరరావు మాటా ్లడుతూ.. రక్తసంబంధం కంటే స్నేహ సంబంధం గొప్పదని, మనం ఎంత ఎదిగిన మన పాఠశా లను మరవకుండా, మీ బ్యాచ్ విద్యార్థులు ఎదుగుతున్నారని కొనియాడారు. ఈ సందర్భం గా ఇటీవల భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన పాఠశాల సామాగ్రి తిరిగి పునర్ నిర్మించడంలో 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొండ సత్యనారాయణ, ఒక లక్ష రూపాయలు, కొండ రమేష్ బాబు రూ.20 వేలు, బోడ వీరన్న రూ.పదివేలు, అజ్మీర భాషా రూ.పది వేలు, ఈర్లవెంకటేశ్వరరావు రూ.10 వేలు, మిస్సంపల్లి బ్యాచ్‌గా రూ.10 వేలు, గండి శ్రీనివాస్ రూ.5 వేలు మొత్తం బ్యాచ్‌గా రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలు, పాఠశాలకు అం దించాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయం ఆనందించ దగ్గ విషయమని వారి గురువులు వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వి. రవీందర్,ఎల్ రమేష్, వి. రాము,వి రామచంద్రు, ఽ.గోపాల్, ఎ.దశరథ,బి, మల్సూర్, ఎం.బాలాజీ ఎన్.ముత్తయ్య, అర్జున్ సింగ్, హేమలత,అలివేలు, రాధా జయమ్మ, పద్మ, పి నరసయ్య,ఎం. రమేష్,బి.వెంకన్న, పి. రాములు, టి.శ్రీలక్ష్మి, జి జోత్స్న,ఎస్ లక్ష్మి,జి జ్యోతి,ఎం.సులోచన, బి అరుణ,ఎం కళావతి, ఎస్కే యాకుబ్,ఏ శ్రీనివాస్,ఏ అమర్ సింగ్,వి వెంకన్న, యన్.వెంకన్న, వెంకటాచారి,ఎస్ రమేష్,వెంకట నర్సు,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ లింగంపల్లి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన బతుకమ్మను విజయవంతం చేయండి

- అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి అక్టోబరు 6 (నినాదం న్యూస్)**
మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ, స్త్రీలు గౌరవంగా జీవించి చాటి చెప్పే విధంగా బహుజన బతుకమ్మను అక్టోబర్ 2 నుండి 10 వరకు ఊరురా, వాడవాడ ఉద్యమముగా జరుపుకునే బతుకమ్మను హుస్నాబాద్ నియోజకవర్గ మహిళలు హుస్నాబాద్ పట్టణంలో సోమవారం జరుగుతున్న బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్పాల ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. బహుజన బతుకమ్మ గతంలో గ్రామాలలో పండుగలాగా జరుపుకునే ఆనాటి బతుకమ్మ ఇప్పుడు లేకుండా పోయింది అందుకనే నేడు బతుకమ్మ డి జె సౌండ్‌లతో కోలాటాలతో జరుగుతుందన్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయ బతుకమ్మను ఊరురా పండుగవలె జరుపుకోవాలనే ఉద్దేశంతో అరుణోదయ సాంస్కృతిక సారధి విమలక్క ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లో జరిగే బతుకమ్మకు విమలక్క తో పాటు బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తున్నందున బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, పొన్నాల వినోద్ కుమార్, ఎర్ర కార్తీక్, వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతిని భావితరాలకు తెలియజేయాలి

- ఆధ్యాత్మిక వేత్త భాస్కరయోగి





**చేవెళ్ల అక్టోబర్ 06 (నినాదం న్యూస్ ):-**
తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు చదివించాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డా. భాస్కర యోగి సూచించారు. హిందూ ధార్మిక సమితి చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీమద్రామాయణ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 10 వరకు జరగనున్న ప్రవచనాన్ని బాల రామాయణంతో ప్రారంభించారు. ప్రపంచ దేశాలన్నింటిలో భారత చరిత్ర ఎంతో ప్రాచీనమైనదని తెలిపారు. అనేక దేశాల చరిత్రలు కాలగర్భంలో కలిసిపోయినప్పటికీ భారత చరిత్ర మాత్రం ఇప్పటికీ వర్ధిల్లుతుందంటే ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# ప్రతి వార్డు సమస్యను పరిష్కరిస్తాం



- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 ( నినాదం న్యూస్)**
సూర్యాపేట 48 వార్డులలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని మాజీ మంత్రి సూర్యాపేట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం వార్డు ఇన్చార్జుల ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు 6 గ్యారెంటీలకు డిజిటల్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల సమస్యల నుంచి పుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గృహ జ్యోతి కోసం వెళ్ళిన మహిళల్ని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని స్పాట్ ఆఫీస్ కి వెళ్తే కరెంట్ ఆఫీస్‌కి వెళ్ళమని కరెంట్ ఆఫీస్‌కి వెళ్తే మున్సిపాలిటీ వెళ్ళమని ఇబ్బంది పెడుతున్నారని అలాంటి సమస్యకు పరిష్కారం చూపుతామని అన్నారు. సూర్యాపేటలో గులాబీ వాసన పోలేదని గులాబీ వాసనను తొలగించి మల్లెపూల వాసనను తీసుకొని రావాలని కోరారు. వార్డులలో గత ప్రభుత్వం వలన అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివి జరగవని అన్నారు. త్వరలో వారానికి మూడు రోజులు ఉదయం రెండు వార్డులు సాయంత్రం రెండు వార్డులు తిరుగుతూ ప్రతి సమస్యకు అక్కడనే పరిష్కారం చూపుతామని అలాగే వార్డులలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీ సమస్యలు ఉన్న, వ్యక్తిగత సమస్యలు ఉన్న తన దగ్గరికి రావచ్చని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వాళ్లను పార్టీ ఎప్పుడూ వాళ్లకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, వార్డు కౌన్సిలర్లు, వాటి ఇన్చార్జిలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



- మట్టి మాఫియాతో గుట్టలు కనుమరుగు
- ప్రతిరోజు వందల లారీల్లో మట్టి తరలింపు
- రాత్రి పగలు యదేచ్ఛిగా తవ్వకాలు
- నిద్రమబ్బు వీడని రెవెన్యూ, మైనింగ్ యంత్రాంగం

### గుట్టలు కరగదీస్తున్నా...

# గుర్రు నిద్ర వీడటం లేదు...

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 6, నినాదం న్యూస్**
ఖమ్మం రూరల్ మండలంలో మట్టి రాయుళ్ల ఆగడాలు రోజురోజుకు శిశుపాలుడు పాపాలుగా పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ భూముల్లో ఉన్న గుట్టలను అక్రమంగా తరలిస్తూ ప్రతిరోజు లక్షల రూపాయలను భూకబ్జాదారులు అర్జిస్తు ్న్నారు. ఈ విషయం రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులకు తెలిసి కూడా మిన్నకుండి కల్లుండి కబోదుల వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిసు ్న్నాయి. ఇక నిబంధనల మాటకొస్తే అధికార యంత్రాంగానికి చిన్న చితిక.. పేద సాద గుర్తొస్తారు గాని ఇలాంటి మట్టి బాబులు మాత్రం కంటికి కనిపించరని పలువురు చర్చించుకుంటున్నారు.



**యథేచ్ఛగా మట్టి తవ్వకాలు...**

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని తెల్దారుపల్లి, ఆరె కోడు, వెంకటగిరి, తనగంపాడు, గూడూరు పాడు, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా గ్రామాల్లో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా నెరవేస్తున్నారు. ఈ తత్తంగమంతా రెవెన్యూ, మైనింగ్ అధికారులకు తెలిసినప్పటికీ ఏఒక్క రోజు అయినా ఈ తొలకలపై దాడులు నిర్వహించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఈ మట్టి తోలకాల ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ఖమ్మం రూరల్ మండలంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు పుట్టగొడుగుల పుట్టకొస్తున్నాయి. చిన్నాచితక ఎన్ని వెంచర్లు పుట్టుకొచ్చిన కొందరు మాత్రం తమ ఆహ్వానం కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ వెంచర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేబర్ అనుమతులు, ల్యాండ్ కన్వర్షన్లు నిక్కచ్చిగా ఉంటాయా..? అంటే ఏదో తూతూ మంత్రంగానే ఉంటాయి. ఏదో కొద్దిపాటి భూమికి అనుమతి తీసుకొని ఆ పేరిట పదుల ఎకరాల్లో వెంచర్లు వేసి వ్యాపారం సాగించడం ఇప్పుడు రియల్‌టర్లకు అలవాటుగా మారిపోయింది. కానీ అధికారులకు వారి నిబంధనలు గుర్తుకు వచ్చేసరికి చిన్నాచితక రియల్ ఎస్టేట్ వెంచర్లు గుర్తుకొస్తాయి. అప్పుడు హడావిడిగా బయలుదేరి వాటిపై తమ ప్రతాపాన్ని చూపిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఈ మట్టి రాయుళ్లపై ప్రభుత్వం కొరడా ఝులిపించడం లేదని విమర్శలు ఉన్నాయి. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ మట్టి తవ్వకాల దళారులపై ఉక్కు పాదం మోయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..



**అల్వాల్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు వాణి హనుమంతరావు అల్వాల్ లోని పలు అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సి.వై, వందన రాజు ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని దాండియా ఆడుతూ స్టెప్పులు వేశారు. తదనంతరం డాన్స్ ప్రోగ్రాంలో పాల్గొన్న చిన్నారులకు బహుమతి ప్రధానం చేశారు. ఇటీవల స్టైల్ డాన్స్ అకాడమీ ఓల్డ్ అల్వాల్, డ్రామా జూనియర్‌లో ఫైనల్ వరకు వచ్చిన పిల్లలను మెమెంటోతో అభినందించారు.

**పువ్వులు పేర్చి సందడి చేసి**
పూలు పేర్చి సందడి చేసి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.
బిజెపి రాష్ట్ర ఓబిసి పబ్లిసిటీ సెక్రెటరీ మొయి సుజాత, ప్రసన్న ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను, అంజనపురి కాలనీ ఓల్డ్ ఆల్వాల్‌లో ఘనంగా నిర్వహించుకు న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నందం దివాకర్, టీం సాయి, దండుగుల వెంకటేష్, మల్లి కార్జున గౌడ్, అజిత్ సాయి, కార్యకర్తలు హాజరైనారు. భారతీయ సంస్కృతి ఉట్టిపట్టినట్టు మహిళలు పాల్గొని ఎంతో ఉల్లాసంగా, ఆట పాటలతో అలరిం చారు. చిన్నపెద్ద లేకుండా వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు బహుమతి ప్రధానం చేశారు.



## ఝూన్సీ రాజేందర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (నినాదం న్యూస్)**
పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ ఓపెనింగ్‌లో స్టేజి కూలి ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని అపోలో ఆసుపత్రి నందు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డిని ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, పాలకుర్తి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో నవరాత్రి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి భ్రమరాంబికా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవలకు కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆదివారం వారు అన్నదానం, ప్రత్యేక పూజ కార్యక్రమానికి నన్నపునేని నరేందర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకుడు కలకొండ అభినాష్, తొగరి వేణు, విగ్రహ దాత మిట్టపల్లి సదాశివరావు సుజాత, ఉత్సవ కమిటీ సభ్యులు కొనకంచి కృష్ణకుమారి, బారిశెట్టి ఉమా, పారిజాతం వైష్ణవి, తాళ్లపెల్లి ఉమా, మహిళా అధ్యక్షురాలు ఇందిర, పూజారి వరి యోగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఈటల నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడు


**- పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (నినాదం న్యూస్)**



బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటెల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని, ఆయన నోరు అదుపు లో పెట్టుకోవాలని టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ మండిపడ్డారు. గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లా డుతూ దేశంలో నియంతలు శాడిస్టులు, సైకోలు ఎవరో దేశ ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. 25 రోజు ల్లో 18 వేలకోట్ల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డిని సైకో అంటే అన్నం పెట్టే రైతులను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు పట్టం కడుతున్న మోదీని ఏమని పిలవాలో ఈటెల రాజేందర్ చెప్పాలన్నారు. గుజరాత్ సబర్మతి రివర్ ఫ్రంట్‌లో ఇండ్లు కోల్పోయిన 1000 కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా బిజెపి సర్కార్ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్ చౌకబారు విమర్శలతో తన స్థాయిని తగ్గించుకోవద్దని అడుప మహేష్ హితువు పలికారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం : బీఆర్ఎస్



**నూతనకల్ అక్టోబర్ 6 నినాదం న్యూస్**
బీఆర్ఎస్ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణించగా ప్రతి కార్యకర్తకు ఆపదలో అండగా నిలుస్తామని ఎవ్వరూ అధైర్య పడొవద్దని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ధైర్యం చెప్పారు. తాళ్లసింగారం గ్రామానికి చెందిన మరికంటి వీరస్వామి మృతి చెందడంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును ఆదివారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో మృతుడి భార్య సంతోషకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అధైరపడోద్దని మీకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు, సాయిలు గౌడ్, పరమేష్, చిరంజీవి, సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాషా దీక్షకు జలాల్ సంపూర్ణ మద్దతు

**ఆళ్లపల్లి అక్టోబర్ 6 నినాదం న్యూస్**
ఓల్డ్ పెన్షన్ స్కీం, టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఎస్జిటిలకు ఓటు హక్కు కోసం ఆళ్లపల్లి మండలం ఎంపీపీ ఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా 108 రోజుల ఫలహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. దీక్ష ఆదివారం రోజుకు 98వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ పాషకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. జలాల్ మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో బలమైన ఉద్యమాన్ని నడిపిస్తున్న వ్యక్తిగా పాషాను కొనియాడారు. ప్రస్తుత పరిస్థితులలో 108 రోజులపాటు ఫలహార దీక్ష చేయడం మామూలు విషయం కాదని ఏజెన్సీ ప్రజల, ఉద్యోగుల అభిమానాన్ని చూరగొనడం అభినందించదగ్గ విషయమని అన్నారు. దీక్ష చివరి దశకు చేరుకున్న ఈ సందర్భంలో పాషకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని దీక్ష తర్వాత కూడా ఓపిఎస్ విషయంలో ఏ రకమైన సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లుగా తెలిపారు. జలాల్ కు పాష మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ దీక్ష పూర్తయ్యేలోపు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు.

# కిక్కిరిసిన ఆలయాలు

**మంగపేట, అక్టోబర్ 06 ( నినాదం న్యూస్) :**
ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయం, వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీనర్సాపురంలో శ్రీనాగులమ్మ ఆలయానికి, కోమటిపల్లి సమీపంలోని ముక్కుడు పోశమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హేమాచలానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని, తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు చేసిన లక్ష్మీనృసింహ స్వామి నామస్మరణతో హేమాచల క్షేత్రం మారు మ్రోగిపోయింది. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులు ఆలయ సమీపంలోని దైత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ, కారంపూడి పవన కుమారాచార్యులు, ఈశ్వరచంద్ శర్మ, వెంకటనారాయణ శర్మ తదితరులు పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి మహిమలను వివరించారు. ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన సత్రంలో భక్తులు భోజనాలు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు



స్వామి వారిని దర్శించుకుంటున్నభక్తులు

ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, శివరాజు శేషు, జి.గణేష్. ఎస్.నవీన్, ఇ.నాగార్జున్. జి.మహేష్, అజయ్, పుల్లయ్య, నరేష్, రమేష్, నర్సింగరావు తదితరులు తగిన ఏర్పాట్లను చేశారు. రాజుపేట శివారు లక్ష్మీనర్సాపురంలోని శ్రీ నాగులమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బాడిశ వారి ఇలవేల్పు అయిన నాగులమ్మ ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ మేనేజింగ్ ట్రస్టీ, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ (దేవర బాల), ఆలయ పూజారి బాడిశ నాగరమేష్ ల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు.

## రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**చింతపల్లి ,అక్టోబర్ 6 (నినాదం న్యూస్)**
రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని గడియ గౌరారం సమీపంలో ఏర్పాటు చేసిన సాయి సన్నిధి వెంచర్‌ను సినీ హీరోలు శ్రీకాంత్ తరుణ్‌లతో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ అభివృద్ధి దశలో ఉన్నప్పుడే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని అన్నారు. హైదరాబాదు నుంచి నాగార్జునసాగర్ వరకు నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. అనంతరం సినీ హీరోలు శ్రీకాంత్ తరుణ్‌లు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని వాయిదాల పద్ధతిలో ప్లాట్లు విక్రయించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనుంజయ, రియల్ వ్యాపారులు చౌదరి, రాధాకృష్ణ, శైలేందర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, జిల్లా నాయకులు సిరాజ్ ఖాన్, దొంతం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, టిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, వింజమూరు రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ మాదిగలకు ద్రోహమే

**- 9న చలో కలెక్టరేట్**
**నిరసన : ఎంఆర్‌పిఎస్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (నినాదం న్యూస్)**
సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్‌లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని, అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మిక ద్రోహం చేయడమే అవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. ఆదివారం నయిమ్ నగర్ కార్యాలయంలో హనుమకొండ మండల అధ్యక్షులు ఎర్ర రాము మాదిగ అధ్యక్షతన ఎంఆర్‌పిఎస్ హనుమకొండ మండల ముఖ్య నాయకుల సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా గద్దల సుకుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ మాదిగల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ, నొసటితో వెక్కిరించినట్లు ఉందని అన్నారు. త్యాగాలు చేసి ముప్పై ఏళ్ళ పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర



చేయడం దారుణమని అన్నారు. మాల నాయకుల బ్లాక్ మెయిల్‌కు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, ఇంత అత్యవసరంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్‌లోని మాల నాయకుల ఒత్తిడి మేరకు ఎస్సీ రిజర్వేషన్లలోని ఉపాధ్యాయ పోస్టులన్ని మాలలకు దోచిపెట్టడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని అన్నారు. దీనికి భారీ మూల్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి వైఖరిని నిరసిస్తూ అక్టోబర్ 9న అన్ని జిల్లాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో భారీ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి మాదిగ బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మంద స్వరాజ్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు బొక్క రాజేష్ మాదిగ, ఆలువాల ఎల్లేశ్ మాదిగ, సిలువేరు భిక్షపతి మాదిగ, ఎర్ర బాబు మాదిగ, సింగపురం రతన్ మాదిగ,ఎర్ర రాజు మాదిగ,మట్టెడ అనిల్ మాదిగ,దామేర అరుణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎం కొత్తపల్లిలో సేఫ్టీ మోకులు పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 నినాదం న్యూస్**
జయశంకర్ జిల్లాలోని భూపాలపల్లి ఎస్ఎం కొత్తపల్లి తాటి వనంలో ఆదివారం గీతా కార్మికులకు శిక్షణ ఇచ్చి, సేఫ్టీ మోకులు అందించారు. తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సేఫ్టీ మోకు కిట్లను ఎలా వాడాలనే దానిపై ప్రభుత్వ అధికారుల ద్వారా శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రబ్బాని, ఎస్ఎం కొత్తపల్లి సొసైటీ అధ్యక్షులు ఆరెల్లి రఘుపతి గౌడ్, ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సంపత్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు బత్తిని శివ శంకర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కొండపాక సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రామచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి గొంతుక ఎర్రజెండా

**నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం - సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**కోదాడ (అనంతగిరి), అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
పేదోడి గొంతుక ఎర్రజెండా అని, ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ తరపున నిరంతరం పోరాటాలను కొనసాగిస్తామని, హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తామని సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. అనంతగిరిమండలంలోని శాంతినగర్లో నిర్మాణ, ప్రజా సంఘాల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు. నిరంతరం ఉద్యమిస్తూ వారి పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వారు అన్నారు. ప్రతి మనిషికి పుట్టుక చావు అనేది సహజం కానీ కమ్యూనిస్టులు మాత్రం మరణించిన ప్రజల హృదయాల్లో బతికే ఉంటారని వారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికుల నెత్తిన





మోయరాన్ని భారాన్ని మోపి అన్యాయానికి గురిచేస్తుందని వారు అన్నారు. కార్మిక హక్కుల కోసం పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని వారు అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి కామ్రేడ్ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విదానాలను అవలంబిస్తుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రకటించిన 12 వేల భృతిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బతినేని హనుమంతరావు, బద్దం కృష్ణారెడ్డి శాఖ ,కార్యదర్శి నాగభద్రం, మోహన్ రెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు, మీరాంబి పాల్గొన్నారు.



## పొదలు ఇలా... వెళ్ళేదెలా...



**నినాదం క్లిక్...**

నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే రహదారుల్లో పిచ్చి మొక్కలు రోడ్డును కమ్మేస్తున్నా... కనీసం పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం కోనంపేట మధ్య మార్గంలో సుమారు కిలోమీటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా పొదలు కొమ్ముకొని వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకుని రోడ్డుకిరువైపులా కమ్ముకున్న పొదలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

(అజ్మీరా డాకు నాయక్
జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, నినాదం న్యూస్)

## చెట్ల కొమ్మల తొలగింపు

**- విద్యుత్ డివిజన్ అధికారి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం**





**నినాదం కథనానికి స్పందన**

**కోదాడ(అనంతగిరి), అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
నినాదం కథనానికి అధికారులు స్పందించారు. అనంతగిరి మండలం కొత్త గోల్ తండా గ్రామంలో నాలుగవ వార్డులో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అనుకొనడంతో గత కొన్ని రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై శనివారం నినాదం పత్రిక అల్లుకున్న నిర్లక్ష్యం అనే వార్త కథనాన్ని ప్రచురించింది. ఈ వార్త కథనానికి హుజూర్నగర్ డిఈ ఈ వెంకట కృష్ణయ్య స్పందించారు. సమస్యను పరిష్కరించాలని మండల విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డివిజన్ అధికారి ఆదేశాలతో మండల విద్యుత్ అధికారులు చెట్లకు ఆనుకొని ఉన్న కొమ్ములను తొలగించారు. సమస్యపై స్పందించి వెంటనే పరిష్కరించిన డివిజన్ అధికారికి, నినాదం పత్రికకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## బాబా ఆలయంలో సినీ హీరోలు పూజలు



**చింతపల్లి, అక్టోబర్ 6 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్‌లు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణము ఎంతో ఆధ్యాత్మిక భావన కలిగించిందని అన్నారు. ఆలయ నిర్వహణ తీరు తమను ఎంతో ఆకట్టుకుందని వారన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ ఆధ్వర్యంలో ఆలయ పూజారులు సినీ హీరోలను శాలువాలతో సత్కరించి ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ఆలయ కమిటీ కోశాధికారి ఊరే కృష్ణయ్య, కమిటీ సభ్యులు కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, ప్రముఖ రియల్ వ్యాపారి శైలేందర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## న్యూజిలాండ్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**జగిత్యాల, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
తెలంగాణ ప్రాంతంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ సంబరాలను తిమారు న్యూజిలాండ్‌లోని దక్షిణ కాంటర్‌బరీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రవాస భారతీయ మహిళలు ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓడరేవు నగరం క్రైస్ట్ చర్చ్‌కు నైరుతి దిశలో 157 కిలో మీటర్ల దూరంలోని దక్షిణ ద్వీపం తూర్పు పసిఫిక్ తీరంలో డునెడిన్‌కు ఈశాన్య ప్రాంతంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకల్లో ముఖ్యంగా తెలుగు మహిళతో జగిత్యాల జిల్లాలోని పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడి సంబరాలు నిర్వహించుకున్నట్లు గడికప్పుల శేఖర్, జమున, జలపెల్లి రంజిత్, ప్రవళిక వెల్లడించారు.

## గత ప్రభుత్వ హయాంలో రైతులకు అన్యాయం



**జగిత్యాల అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
రైతుల సంక్షేమం కోరుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జిల్లాలో పోతారం సింగిల్ విండో ప్రత్యేకతను చాటుకుంటుందని తెలిపారు.జగిత్యాల జిల్లా మల్యాల మండలం పోతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సింగిల్ విండో భవనాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు.పోతారం సింగిల్ విండో చైర్మన్ ఆయిల్నేని సాగర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులకు చాలా అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నదని అన్నారు. రైతాంగ సమస్యల పట్ల చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అనంతరం మండలంలోని ముత్యం పేట గ్రామంలో రెండు చోట్ల ఐమాక్స్ లైఫ్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్యంపేట గ్రామంలో జరిగిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి పై జరిగిన ఇష్టా గోష్టిలో పాల్గొన్నారు.నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీలు దారం ఆది రెడ్డి, ముత్యాల రామలింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్, మ్యాక లక్ష్మణ్ ముత్యపు శంకర్, శనిగారపు తిరుపతి , నల్ల తిరుపతి రెడ్డి హరినాథ్, నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా సయ్యద్ మహబూబ్ నియామకం



**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం న్యూస్):**
నగరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా దుర్షెడ్ గ్రామానికి చెందిన డా సయ్యద్ మహబూబ్ నీ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా నూతనంగా నియమించడం జరిగింది నియమకపు పత్రం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజొద్దీన్ ద్వారా తీసుకోవడం జరిగింది అనంతరం తాజొద్దీన్ మంటాడుతూ, కేంద్రంలో రాహుల్ గాంధీ ని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారిని స్ఫూర్తిగా తీసుకుని నడవాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న డెవలప్మెంట్ చాల మంచి గా వుంది అని వచ్చే లోకల్ బాడీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ఎక్కువ సీట్లు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నేహల్,అహ్మద్ లయిక్, ఖాద్రీ మొహమ్మద్, కలిముద్దిన్,షాహిన్స,ఖదీర్ షా ఖాన్, ఎండీ ఇబ్రహీం, కమల్ ఖత్రి నియామకపు పత్రం ఇచ్చినవారిలో ఉన్నారు.

## నేటి నుంచి ఇండియా మిషన్ వార్షిక సభలు

**మంథని టౌన్ అక్టోబర్ 06 (నినాదం న్యూస్) :**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 7 నుండి 10 వరకు నిర్వహించు ఇండియా మిషన్ వార్షిక సభలను విజయవంతం చేయాలని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభలకు ముఖ్య ప్రసంగికులుగా బిషప్ జాన్ గొల్లపల్లి, ప్రకాష్, పిఏ స్వామి, డాక్టర్ జె చిరంజీవి, డాక్టర్ జేమ్స్ స్టీఫెన్, రెవరెండ్ సిన్హా, రెవరెండ్ జోనాథన్ ఏడ్వార్డ్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి లోని ఇండియా మిషన్ స్కూల్ ఆవరణలో ఐఎంఐ, ఎఫ్ ఈ సి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఇండియా మిషన్ వార్షిక సభలకు 11 ఫీల్డ్ ల నుండి పెద్ద ఎత్తున క్రైస్తవులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థుల డైట్ చార్జీలను పెంచాలి

**-డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతి**

**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం న్యూస్):**

రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలో చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం చెల్లి స్తున్న డైట్ చార్జీలను 50 శాతం వరకు పెంచాలని మాన కొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఈ మేర కు రాష్ట్ర ఉప-ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. రాష్ట్రంలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువు తున్న విద్యార్థులకు డైట్ చార్జీలను 2017లో సవరిం చారు, కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే చార్జీ లను చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. రోజు రోజుకు నిత్యా వసర వస్తువులు, ఆహార ధాన్యాలు, కూరగాయల ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన నేపథ్యంలో ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు కూడా పెంచా ల్సిన అవసరం ఉందని సూచించారు. తక్షణమే చార్జీల పెంపుదలకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.

# మాదిగలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలి

- **ఎంఆర్పీయస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య**



**మంచిర్యాల, 06,అక్టోబర్ (నినాదం న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయకముందు తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీల వర్గీకరణను అమలు చేస్తుందని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ ,మాటను నిలబెట్టుకోవాలని ఎంఆర్పీయస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య కోరారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల చార్వాక హాల్ లో ఎంఆర్పీయస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన వెంటనే నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను తుంగలో తొక్కి డీఎస్సీ ఫలితాలను వెలువరించి వారి నియామక పత్రాలను ఈనెల 9న అందిస్తానని తెలిపారని, అందుకు నిరసనగా ఈనెల తొమ్మిదో తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాలన్ని ముట్టడించడం జరుగుతుంది తెలిపారు. అందులో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని ఆ సందర్భంలో ఏం జరిగినా పూర్తి బాధ్యత ప్రభుత్వాని దే అని మాదిగల్ని, మాదిగ ఉప కులాలని సర్కార్ మోసం చేస్తుందన్నారు. మాదిగలను దూరం చేసుకొని సర్కార్ పెద్ద తప్పు చేయబోతుందని, సర్కార్ ఆలోచించి ఎస్సీల ఏ బి సి డి వర్గీకరణ చేసి, ఆ తర్వాత అన్ని నోటిఫికేషన్స్, ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు .ఈ సమావేశం లో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు రామ్ అశోక్ , ఎంఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ చెన్నూరు శ్రీనివాస్ , ఎం.ఈఎఫ్ సలహాదారులు నక్క అంజన్న , ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇంచార్జి చిప్పకుర్తి సతీష్ , ఎంఎంఎస్ నాయకురాలు ఐలక్క , ఎంఆర్పీయస్ తాండూర్ మండల ఇన్చార్జి జీలకర్ర శంకర్ , మందమరి మండల ఇన్చార్జి జీడి సారంగ , ఎంఆర్పీయస్, ఎంఎస్పి ఎమ్మెస్ఎఫ్ ల నాయకులు రాము , తుంగ రమేష్ , జిల్లపెల్లి సుగుణాకర్ , వేల్పుల ఉదయ్ కిరణ్ , విష్ణు , ఫ్రాన్సిస్, ఎల్కటూరి ఆదిత్య పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో కోనో కార్పస్ చెట్ల దగ్గర నిరసన

**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
కోనోకార్పస్ మొక్కలు అమెరికా ఖండాల్లో తీర ప్రాంతాల్లో పెరిగే మొక్కలు . ఇవి భారతదేశ శీతోష్ణస్థితికి ప్రతికూలంగా ఉన్నందువల్ల పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయి. భూగర్భ జలాలను కాలుష్యం చేస్తు మరియు భూగర్భంలోనికి సుమారుగా 80 అడుగుల లోతులోకి చుచ్చుకొని పోవటం వల్ల టెలికమ్యూనికేషన్ , త్రాగు నీరు డ్రైనేజీ పైప్ లైన్లకు నష్టం కలిగిస్తున్నాయి. ఈ మొక్కల వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మ సంబంధ ఎలర్జీలు వస్తున్నాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ఈ మొక్కలను తెలంగాణ ప్రభుత్వం నిషేధించినప్పటికీ ప్రభుత్వ అధికారులు వీటిని తొలగించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుంది .కావున హుజురాబాద్ పట్టణంలో మరియు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆదివారం హుజురాబాద్ లోని కోనో కార్పస్ చెట్ల దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 7 సోమవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్ కలెక్టరేట్ దగ్గర నిరసన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు పర్యావరణ శ్రేయోభిలాషులు ప్రజా సంఘాల నాయకులు అందరూ హాజరు కాగలరని అంబేద్కర్ సంఘ నాయకులు పిలుపునిచ్చారు .



ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి అంతడుపుల బాబు, జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదుగుల ఓదెలు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం మాదిగ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్ , ఎలబోతారం మాజీ సర్పంచ్ నమిండ్ల రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిప్పారపు భువనచంద్ర, సీనియర్ అంబేద్కర్ వాది, మోరే సతీష్, ఎస్సీ , బీసీ మహాసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి సమ్మయ్య , సొల్లు స్వామి, ఆటో యూనియన్ నాయకులు నిరంజన్, శ్రీకాంత్ ,ప్రదీప్ ,శంకర్, శ్రీధర్ , రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## సభ్యత్వ నమోదులో దూసుకెళ్తున్న దొడ్డే వేణు

**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణ ప్రాంతంలో 27వ వార్డు కృష్ణ కాలనీలోనీ 169/180 బూత్ లలో బిజెపి తరఫున అత్యధిక సభ్యత్వలూ దొడ్డే వేణుగోపాల్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు 370 చేసినందుకు గాను కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ప్రశంసించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ, దేశమంతా మోడీ గాలి వీస్తుందని భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కోసం యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ చేస్తున్న సమయంలో చిన్న పెద్ద తేడా లేకుండా యువకులతో పోటీపడి పెద్దలు కూడా బిజెపి సభ్యత్వాన్ని తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. నేను కష్టపడి చేసిన సభ్యత్వాలను చూసి కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశంసించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ (చొప్పదండి), జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , కరీంనగర్ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ నిర్మల రెడ్డి



జమ్మికుంట పట్టణ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ బింగి కరుణాకర్ గండికోట సమ్మయ్య, గట్టు రాకేష్, పేరుమండ్ల చిరంజీవి, బొమ్మిదేని ప్రవీణ్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక శారీరక ప్రశాంతత

**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంచడంలో ఉపయోగపడతాయని పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవికుమార్ గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో కీ.శే. పల్లె కనకమ్మ మొగులయ్య గౌడ్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నీని పల్లె రవికుమార్ గౌడ్ గండి రంజిత్ కుమార్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు మట్టిలోని మాణిక్యాల అని, దేశంలో అత్యధిక ప్రాధాన్యత గల క్రీడలలో ఉన్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారేనని పేర్కొన్నారు. గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. క్రీడలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా పిఎంకె ఫౌండేషన్ అధినేత పల్లె ప్రభాకర్ గౌడ్ 12000 రూపాయలను, ద్వితీయ బహుమతి 8000 రూపాయలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు



కడవేరుగు సంపత్ గిరవేన రాజయ్య యాదవ్ గిరవేన గణేష్ తాటిగంటి వీరస్వామి తాటిగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు సర్వం సిద్ధం

**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ ని పువ్వులను పూజించే సంస్కృతి ఒక్క తెలంగాణలోనే ఉందని అలాంటి బతుకమ్మ పండుగ ఆడుకోవడానికి గ్రామ మహిళల కొరకు అన్ని ఏర్పాటు చేసిన యువ నేత మద్దుల ప్రశాంత్ పటేల్. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో అపురూపంగా, ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు పూర్తయ్యాయనీ. వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు ప్రాంగణం సిద్ధం చేసినట్లు. కాంగ్రెస్ యువనేత ప్రశాంత్ పటేల్ గ్రామ పెద్దల సహకారంతో బతుకమ్మ వేదికను సిద్ధం చేశారు. తన సొంత ఖర్చుతో బ్లేడ్ ట్రాక్టర్ చేత ప్రశాంత్ పటేల్.. మైదానాన్ని లెవల్ చేశారు. బతుకమ్మ ఆడుకునే క్రమంలో మహిళలకు ఇబ్బంది కలగకుండా గడ్డిని క్లియర్ చేయించారు. ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సంస్కృతి అని ప్రశాంత్ పటేల్ మద్దుల



ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఎంగిలిపూల బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు మహిళలు ఎంతో ఇష్టంగా పూల సింగిడి 'బతుకమ్మ'ను ఆడుకుంటారని వివరించారు.

## సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు 7న లాభాల వాట 33 శాతం పంపిణీ

**మంచిర్యాల, 06,అక్టోబర్ (నినాదం న్యూస్ ):**

ఆర్థిక సంవత్సరము 2023 24 గాను సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు ఈనెల 7న లాభాల బాట 33 శాతం సింగరేణి యాజమాన్యం పంపిణీ చేనున్నది . ఈ మేరకు సింగరేణి యాజమాన్యం ఉత్తర్యులు జారీ చేసింది. వివరాల ప్రకారం 85 శాతం అటెండెన్స్ మాస్టర్ల పైన 679. 03 కోట్లు, 14 శాతః గ్రూపు పేర ఫోర్మేన్స్ పైన 114.45 కోట్లు, ఒక శాతం వ్యక్తిగత ఇన్సెంటివ్ పైన 5.57 కోట్లను పంపిణీ చేస్తారు . రోజువారి మాస్టర్ల పాతిదిపదికన అండర్ గ్రౌండ్ లో పనిచేసే కార్మికులకు మస్టర్ కు 771.11 పైసలు, సర్ఫేస్లో విధుల్లో పనే చేసే వారికి మస్టర్ కు 610.46 పైసలు, డిపార్ట్మెంట్లలో పనిచేసే వారికి మస్టర్ కు 563.50 పైసలను సంవత్సరము లో చేసిన యాక్చువల్ మస్టర్ లకు చెల్లిరు. సింగరేణి సంస్థ 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో 33 శాతాన్ని అనగా 796 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటించి సింగరేణి చరిత్ర లో ఇది అత్యధికమని , సంస్థలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నట్లు ఇది వరకే ప్రకటించడం యజ్మమన్యం, సింగరేణి గుర్తింపు సంఘం ప్రాతినిధ్య సంఘం ప్రకటించారు .గత ఆర్థిక సంవత్సరంలో పనిచేసిన పని దినాల సంఖ్య ను పరిగణనలోకి తీసుకొని లాభాల వాటా బోనస్ చెల్లిస్తారని, సగటున ఒక్కొక్కరు సుమారు లక్షా తొంభై వేల రూపాయల చొప్పున లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉందని, తొలిసారిగా సింగరేణి లో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా లో అయిదు వేల వంతున బోనస్ చెల్లిస్తారు. ఈ విషయం లో బిఆరేస్ పార్టీ , అను బంధ సంఘం తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం మాత్రం శాతం మోసమని , కార్మికులకు లాభాల వాటాను తగ్గించి ఇస్తున్నారని ఆరోపణలు చేస్తూ నిరసనలను ఇంకా కొనసాగిస్తూనే ఉండటం ఇక్కడ ఒక ముఖ్య అంశం గా చెప్పవచ్చు .

## ఇందుర్తిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**-28ఎండ్లకు ఒకే వేదికపై కలుసుకున్న వంద మంది 1996-97పూర్వ విద్యార్థులు**



**హుస్నాబాద్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.తను చదువుకునే రోజులు,చేసే అల్లరి,స్నేహితుల కోసం చేసే ఫైటింగ్ లు వారితో కలిసి ఆడిన ఆటలు,చిన్న చిన్న గ్యాంగ్లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 28ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97వ 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియాను వేదికగా చేసుకొని దాదాపు 100మంది పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు,కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో గురువులు చీకోటి రమణయ్య, రవీందర్,తిరుపతి,పూర్వ విద్యార్థులు బరిగెల సంపత్,అప్పాల సమ్మయ్య,అబ్బాస్, మార్క పరశురాములు,కూన పరిషరాములు,పల్లె శ్రీనివాస్, జనగాటి శ్రీనివాస్,తాటిపల్లి సంపత్,పొన్నం తిరుపతి, గుమ్మడి స్వామి,పున్నం రవీందర్,వంశీ, బందుల తిరుపతి,బరిగేల మోహన్,కనకం రవీందర్, శ్రీనివాసచారి,రాములు, చంద్రారెడ్డి, చానకొండ రవీందర్,నజీముద్దీన్, వెంకటేశ్వర్లు,కవిత రెడ్డి,సరిత, మధుసూదన్ రెడ్డి,బ్రహ్మచారి, సంతోష్ రెడ్డి,పల్లె శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్,సరిత మంజుల,నర్ర సుజాత విజయనిర్మల,ఇందిర,శారద, వనిత,రమ,శ్రీలత,ముంతాజ్ ఫైజిమ తదితరులు పాల్గొన్నారు.

## రాకం లింగమూర్తి మరణం తీరని లోటు

**-ఎర్ర జెండా కప్పి నివాళులర్పించిన సీపీఐ నాయకులు**



**హుస్నాబాద్, అక్టోబర్,6 (నినాదం న్యూస్):**
చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ కండక్టర్,సిపిఐ కార్యకర్త రాకం లింగమూర్తి అకాల మరణం తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,మాజీ జడ్పీటీసీ అందెస్వామి,మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న లింగమూర్తి హఠాత్తుగా బిపి తక్కువై పల్స్ పడిపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందారని, లింగమూర్తి భౌతిక కాయాన్ని చిగురుమామిడి లో ఆయన నివాసం వద్ద ఉంచగా సిపిఐ నాయకులు ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్వామి, లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లింగమూర్తి మొదటి నుండి సిపిఐ సభ్యుడుగా కొనసాగుతూ గతంలో చిగురుమామిళ్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా కూడా పోటీ చేశాడని ప్రజలకు సేవ చేయాలనే తపన ఉండేదని ఆర్టీసీ కండక్టర్ గా ఉద్యోగం వచ్చిన తర్వాత ఉద్యోగం చేసుకుంటూ ఉన్నాడని అయినప్పటికీ తన వారసత్వంగా తన భార్య రాగం అంజవ్వను అనేకసార్లు వార్డు సభ్యురాలుగా పోటీ చేయించి గెలిపించారని, సీపీఐ పార్టీ సభ్యులుగా వారి కుటుంబం ఉందని, పార్టీ బలోపేతం కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చిన లింగమూర్తి మరణం సిపిఐ కి వారి కుటుంబానికి తీరనిలోటని వారి మృతి పట్ల సిపిఐ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండదండలుగా ఉంటుందని స్వామి,లక్ష్మారెడ్డి తెలిపారు.నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి,కొయ్యడ సృజన్ కుమార్, గడిపె మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ, అందె చిన్న స్వామి,ముద్రకొల రాజయ్య,మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ,గ్రామ శాఖ కార్యదర్శి అల్లెపు జంపయ్య తదితరులు ఉన్నారు.

# కరుడుగట్టిన కాంగ్రెస్ వాది ఎర్రం సతీష్ రెడ్డి




- గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే సేవలు
- నాడు వైయస్సార్ నేడు రేవంత్ రెడ్డి పాదయాత్రలో సతీష్ రెడ్డి
- కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు లభించేనా
- పార్టీ ఆదేశాలను తప్పకుండా పాటిస్తా
- నినాదంతో కాంగ్రెస్ నేత ఎర్రం సతీష్ రెడ్డి

**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎర్రం సతీష్ రెడ్డి గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ కి తన సేవలను అందిస్తున్నారు. 30 సంవత్సరాల గా పార్టీ ఆదేశాలను పాటిస్తూ కాంగ్రెస్ పార్టీ తన కుటుంబమని ఆ కుటుంబాన్ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని తాను నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీపై మమకారం తో 30 సంవత్సరాలుగా పార్టీలోనే ఉంటున్నానని సతీష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నినాదంతో మాట్లాడుతూ, 1994 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతున్నానని 2005వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన పాదయాత్రలో తాను పాలు పంచుకున్నానని హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటించినప్పుడు ఆయన వెంట నడుస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు తన వంతు ప్రయత్నం చేశానని సతీష్ రెడ్డి తెలిపారు. అనంతరం 10 సంవత్సరాల పాటు జమ్మికుంట మేజర్ గ్రామపంచాయతీ లో వార్డు సభ్యుడిగా సేవలు అందించాలని పార్టీ పదవులు ఆశించకుండా పార్టీ ఆదేశాలను అమలు చేస్తూ పార్టీకి విధేయుడి గా పని చేస్తున్నానని ఆయన తెలిపారు. పదవుల కోసం ఏనాడు పాకులాడలేదని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ పని చెప్పిన చేశానని భవిష్యత్తులో కూడా పార్టీ ఆదేశాలను పాటిస్తూ కాంగ్రెస్ పార్టీకి విధేయుడు గా ఉంటానని ఆయన తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ గెలుపు కొరకు నా వంతు ప్రయత్నం చేశానని ఆయన తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో కూడా పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కొరకు కష్టపడి పని చేశానని హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజార్టీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. 30 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానాన్ని పార్టీ గుర్తించి తనకు రాబోయే రోజుల్లో గుర్తింపు ఇస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నానని ఆయన తెలిపారు. పార్టీ ఆదేశాలను సారం ఏ పదవి ఇచ్చినా ఆ పదవికి న్యాయం చేస్తానని పార్టీని నమ్ముకుని కష్టపడి పని చేసిన కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో ఖచ్చితమైన గుర్తింపు లభిస్తుందని ఆయన



అన్నారు. అందుకు నిదర్శనమే నేడు టిపిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ గౌడ్ కావచ్చు పార్టీని నమ్ముకొని కష్టపడి పనిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కొరకు నా ఊపిరి ఉన్నంతవరకు సేవలు చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## చెరువులో గుర్తు తెలియని
# మృతదేహం లభ్యం



**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లందకుంట మండలం బూజునూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బతుకమ్మ కుంట సమీపంలో వెళ్తుండగా గుర్తు తెలియని మృతదేహం నీటిలో తేలియాడుతూ కనిపించింది. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని బయటకు తీసి జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహం ఆనవాళ్లను బట్టి చూస్తుంటే, రెండు, మూడు రోజుల క్రితమే చెరువులో పడి మృతి చెందినట్లు తెలుస్తుంది. కాగా గుర్తు తెలియని మృదేహంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదవశాత్తు జరిగిందా, ఎవరైనా హత్య చేసి చెరువులో పడవేశారా అనే చర్చ కొనసాగుతుంది. కాగా మృతిని వయస్సు 35-45 మధ్య ఉంటుందని, చామన చాయ రంగులో ఉందని, కుడి చేతికి స్టీల్ కడెం, బ్లూ కలర్ ఫుల్ టీ షర్ట్ ధరించి ఉన్నాడని ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే ఈ క్రింది ఫోన్ 8712670778 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.


## డ్యూటీలో ఆర్టీసీ డ్రైవర్ గుండెపోటుతో మృతి

- హుజురాబాద్ బస్ డిపోలో అలుముకున్న విషాదఛాయలు
- మా ప్రాణాలను కాపాడిన దేవుడు ఆర్టీసీ డ్రైవర్
- ప్రాణాలతో బయటపడ్డ 45 మంది ప్రయాణికులు



**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):** విధి నిర్వహణలో ఉండగా ఆర్టీసీ డ్రైవర్ ఒక్కసారిగా గుండెపోటుకు గురై ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడం హుజురాబాద్ లో కలకలం సృష్టించింది. వివరాలలోకి వెళితే ఇలా ఉన్నాయి. హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేసే ఠాకూర్ రమేష్ సింగ్ (45) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. గత 15 రోజుల క్రితమే పరకాల ఆర్టీసీ డిపో నుండి డిప్యుటేషన్ పై హుజురాబాద్ డిపోకు వచ్చి డ్యూటీలో జాయిన్ అయ్యారు. ఆదివారం విధి నిర్వహణలో భాగంగా హుజురాబాద్ నుండి హైదరాబాదుకు బస్సు నడుపుకుంటూ వెళ్తూ గజ్వేల్ సమీపంలోకి వెళ్ళగానే గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే తనకు గుండెల్లో నొప్పిగా ఉందని గుర్తించి ప్రయాణికులకు చెప్పడంతో వారు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. గజ్వేల్ హాస్పటల్ కు తీసుకువెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు చెప్పారన్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బస్సు నడుపుతున్న సమయంలో బస్సులో సుమారు 45 మంది ఉండగా గుండెపోటుకు గురైతున్నానని గుర్తించి ఎంతో చాకచక్యంగా బస్సును నిలిపివేసి తన నొప్పిని తోటి కండక్టర్ కు, ప్రయాణికులకు చెప్పి మరి ప్రయాణికుల ప్రాణాలు కాపాడి తను మాత్రం చనిపోవడం పలువురిని కలిసివేసింది. ప్రయాణికుల ప్రాణాలు కాపాడి తను మాత్రం ప్రాణాలు వదిలిన ఆర్టీసీ డ్రైవర్ ఠాకూర్ రమేష్ సింగ్ సేవలను ప్రయాణికులు కొనియాడారు. ఆయన మృతి పట్ల ఆర్టిసి హుజురాబాద్ డిపో మేనేజర్, ఉద్యోగులు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# దుర్గామాత పూజలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం న్యూస్ ) :** కరీంనగర్ రేకుర్తి లో శ్రీ నవదుర్గ సేవ సమితి కాళోజీ నగర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి శరన్నవ రాత్రోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు అన్నపూర్ణ దేవి అవతారంలో ఉన్న అమ్మ వారిని ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవదుర్గ సేవా సమితి యూత్ సభ్యులు ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి భట్టికి ఎమ్మెల్యే వినతిపత్రం అందజేత

- సానుకూలంగా స్పందించిన మంత్రి



**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం న్యూస్ ) :** రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలో చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం చెల్లిస్తున్న డైట్ చార్జీలను 50 శాతం వరకు పెంచాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రాలు సమర్పించారు. వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు డైట్ చార్జీలను 2017లో సవరించారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే చార్జీలను చెల్లిస్తున్నారని డాక్టర్ కవ్వంపల్లి ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. నిత్యావసర వస్తువులు, ఆహార ధాన్యాలు, కూరగాయల ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన ఈ రోజుల్లో కూడా చార్జీలు పెంచకపోవడం అన్యాయమని వారు వాపోయారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు కూడా పెంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 3 నుండి 7 తరగతుల విద్యార్థులకు నెలకు ఇస్తున్న 950 రూపాయలను 1,425 రూపాయలకు పెంచాలని, అలాగే 8 నుండి 10 తరగతుల విద్యార్థులకు ఇస్తున్న 1,100 రూపాయలను 1,650 రూపాయలకు, ఇంటర్మీడియట్, ఆ పైస్థాయి విద్యార్థులకు చెల్లిస్తున్న 1,500 రూపాయలను 2,250 రూపాయలకు పెంచాలని ఆయన కోరారు. చార్జీలు పెంచక పోతే నాసిరకం ఆహార పదార్థాలు అందించే అవకాశం ఉంటుందని, దీంతో విద్యార్థుల ఆరోగ్యాలపై ప్రభావం చూపిస్తాయని ఆయన పేర్కొన్నారు. డైట్ చార్జీలు పెంపుదల వల్ల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించవచ్చని, దీంతో జీవన నాణ్యత, ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు,సంక్షేమ హాస్టళ్లలో చదివేది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని వారు గుర్తు చేశారు. తక్షణమే చార్జీల పెంపదలకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. దీనికి ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# బేతిగల్‌లో అక్రమంగా చెరువు కట్టపై చెట్ల తొలగింపు



- చెట్ల నరికివేత లో కారోబార్ పై అనుమానాలు
- ఆందోళన వ్యక్తపరుస్తున్న గ్రామస్తులు

**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ప్రకృతి విధ్వంసం సృష్టించారు. ఒకవైపు ఎంతో ప్రతిష్టాత్మకంగా పర్యావరణ సమతుల్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వనమహోత్సవ కార్యక్రమంలో గ్రామ గ్రామాన నర్సరీ ఏర్పాటు చేసి, బృహత్తరమైన చెట్ల పెంపకాన్ని చేపడుతుంటే, బేతిగల్ గ్రామంలో మాత్రం గ్రామపంచాయతీ అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, పై అధికారులకు తెలియకుండా, మూకుమ్మడిగా ఊర చెరువు కట్ట పైనున్న చెట్లను తొలగించి, సొమ్ము చేసుకుంటున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం గుట్టు చప్పుడు కాకుండా చెట్లను తొలగించి, ట్రాక్టర్ సహాయంతో ఒక లోడును తరలించగా, ఆదివారం కూడా ట్రాక్టర్లో అక్రమంగా లోడ్ చేయగా, గ్రామస్తులు విషయాన్ని , జిల్లా నీటిపారుదల శాఖ డి ఈ ఈ రవీందర్ కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అయన ఇరిగేషన్ సంబంధించిన ముగ్గురు లష్కర్ లను పంపించగా అప్పటికే కింద కలపను అన్లోడ్ చేసి పరారయ్యాడు.
అయితే కారోబార్ దగ్గర ఉండి కలపను నరికివేయించడంపై సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. ఈ తతంగమంతా స్పెషల్ ఆఫీసర్ తెలువకుండా చేయడంపై స్పెషల్ అఫీసర్ కరణ్ కుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కలప నరికివేతకు భారీ మొత్తం లో చేతులు మారినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే మండలంలోని గ్రామాలలో చెరువు కట్టలపై ఉన్న చెట్లను నిబంధనలకు విరుద్ధంగా, ఎవరైనా వ్యక్తులు తొలగించినట్లయితే, వారిపై చట్టరిత్య చర్ల తీసుకోబడతాయని, డి ఈ హెచ్చరించారు. సోమవారం బేతిగల్ లో క్షేత్ర స్థాయి లో విచారణ జరిపూతమని తెలిపారు

# పట్టభద్రుల కోసం ప్రశ్నించే గొంతుకనవుతా

- ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తా
- నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తా
- నన్ను గెలిపించండి.. మీ భవిష్యతుకు భరోసాగా ఉంటా
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి



**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని లోటస్పాండ్ పాఠశాలలో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి పక్షాన గుజ్జ తిరుపతిరావు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2021 లోపు డిగ్రీ పూర్తయిన పట్టభద్రులు అందరూ ముందుగా ఓటర్ నమోదు చేసుకోవాలని, అలాగే గత 30 సంవత్సరాలుగా విద్యారంగంలో కృషి చేస్తున్న నాకు మీరంతా సపోర్ట్ చేయాలని, నన్ను గెలిపించినట్లయితే నిరుద్యోగుల పక్షాన తెలంగాణలో ప్రతి జిల్లాలో ఉచిత కోచింగ్ సెంటర్లు ఆల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తానని, మండలిలో మీ అందరి పక్షాన ప్రశ్నించే గొంతుకతో పాటు నిరుద్యోగుల పక్షాన పరిష్కారం చూపే మార్గదర్శకుడి ని అవుతానని ఆయన అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏ నాయకుడు వచ్చినా నిరుద్యోగుల తలరాతలు మారలేదని నిరుద్యోగుల పక్షాన పోరాడిన నేతలు లేరని ఆయన అన్నారు. ఒక అవకాశం ఇచ్చి నన్ను గెలిపించండి మీ తలరాతలు మార్చే విధంగా నేను మండలి లో నా వంతు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. నిరుద్యోగులకు అండగా ప్రైవేట్ ఉపాధ్యాయులకు బాసటగా నిలుస్తానని రాజకీయాలు వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సేవా దృక్పథంతో ముఖ్యంగా విద్యావంతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రులందరూ నా అభ్యర్థిత్వాన్ని సపోర్ట్ చేసి నన్ను గెలిపించాలని కోరారు. చదువుకున్న విద్యావంతులే ఓటు వేయడానికి ఆసక్తి చూపడం లేదని మీరు చేసే చిన్న పొరపాటు భవిష్యత్తులో పెద్ద పొరపాటుగా మారనుందని ఖచ్చితంగా ప్రతి పట్టభద్రుడు ఓటు వేసి తనకు మద్దతు తెలిపి గెలిపించాలని ఆయన కోరారు. ఓటు వజ్రాయుధమని దానిని నిర్లక్ష్యం చేస్తే మనమే భారీ మూల్యం చెల్లించక తప్పదని చదువుకున్న మీరు ఓటు వేయకపోతే మీ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి అని ఆయన అన్నారు. మీ బంగారు భవిష్యత్తుకు నేను అండగా ఉంటానని నన్ను ఆశీర్వదించి మండల కి పంపిస్తే ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తానని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల అధినేతలు డా.పుల్లూరి సంపత్ రావు,మహమ్మద్ అంకూస్, మహమ్మద్ రహమాన్, కొండ విజయ్, ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘ నాయకులు రామ్ రెడ్డి హాలో ప్రైవేటు స్కూల్ టీచర్లు విద్యావంతులు జమ్మికుంట పరిసర ప్రాంత పట్టభద్రులు పాల్గొన్నారు.



# లలితాదేవీగా భక్తులకు అమ్మవారి దర్శనం

- భక్త జనసందోహంతో కిటకిటలాడుతున్న కరీంనగర్ మహాశక్తి ఆలయం
- పూజలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం న్యూస్ ) :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజైన ఆదివారం లలితాదేవి అవతారంలో మహాదుర్గా దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా గాజులతో అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అట్లాగే సరస్వతి, మహాలక్ష్మి అమ్మవార్లను ఆలయ నిర్వాహకులు చెరుకు గడలతో అందగా ముస్తాబు చేశారు. ఆదివారం సైతం మహాశక్తి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు దూర ప్రాంతాల నుండి సైతం భక్తుల తరలివచ్చి మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవార్ల ఆలయంలో భవానీ మాల వేసుకున్న భక్తులతో సందడిగా మారింది. వేలాది మంది భక్తులు ఉదయం నుండి రాత్రి పొద్దుపోయే వరకు అమ్మవారి ఆలయంలోనే ఉంటూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# దుర్గాదేవి మండపంలో చైర్‌పర్సన్ పూజలు



**జగిత్యాల, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని పురాణిపేటలో రాజ్ పుత్ (బొందిలి) యువజన సంఘం, శ్రీ దుర్గా సేవా సమితి ( స్వర్ణకార సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో ఆదివారం జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మండప నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాజుల రాజేందర్, (రాజ్ పుత్) యువజన సంఘ సభ్యులు, శ్రీ దుర్గా సేవ సమితి (స్వర్ణకార సంఘం) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను అత్యాచారం చేసిన దుర్మార్గుడుని కఠినంగా శిక్షించాలి

- కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలయ్య కురుమ



**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం న్యూస్ ) :** కరీంనగర్ జిల్లా కురుమ సంఘం సమావేశం జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కడారి అయిలయ్య కురుమ ఆధ్వర్యములో కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించడం జరిగినది? ఇట్టి సమావేశంలో కడారి అయిలయ్య కురుమ మాట్లాడుతూ, ఇటీవల వారం రోజుల క్రితం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కురుమ గొర్రెల కాపరి కూతురు 11 సంవత్సరాల మైనర్ బాలికపై 20 సంవత్సరాల ధుర్మగుడు అఘాయిత్యం, అత్యాచారం చేయడం జరిగినది. ఈ సంఘటనను జిల్లా కురుమ సంఘం తీవ్రంగా ఖండిస్తుదన్నారు. ఈ పాపకు జరిగిన అన్యాయం సోషల్ మీడియాలో రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా కూడా వైరల్ అయిందన్నారు. కాబట్టి అతి త్వరలోనే ఈ దుర్మార్గునికి కఠిన శిక్ష విధించాలన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటన ఏ కులంలో,ఏ మతంలో గాని జరగకూడదని సభ్య సమాజమంతా తీవ్రంగా ఖండించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఖండిస్తున్నయన్నారు. ఇలాంటి సంఘటణ ఇతర దేశాలలో జరిగితే బహిరంగంగానే ఉరి తీయడమా లేక తల నరకడమా, షూట్ చేయడమా లేక రాళ్లతో కొట్టి చంపడమా జరుగుతున్నారు. కానీ మన దేశంలో మరి విచారణ పేరుతో నెలలు , సంవత్సరాలు గడుస్తున్నద న్నారు. అలాకాకుండా అతి త్వరలోనే కఠిన శిక్ష విధిస్తే ఇలాంటి దుర్మార్గులు అలాంటి పని చేయకుండా మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మన తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కురుమ సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే మరి స్థానిక గ్రామానికి చెందిన యువకులు కుల మతాలకు అతీతంగా ఏకమై వారి ఇంటిపై దాడికి వెళ్లడం జరిగింది. 13 మందిపై కేసులు పెట్టారని తెలుస్తుంది ఇలాంటి కేసులను రద్దు చేయాల న్నారు. ఇలాంటి నిందితుని త్వరలోనే కఠినంగా శిక్షించినప్పుడే మన సమాజంలోని ఆడపిల్లలకు, స్త్రీలకు రక్షణ ఉంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఆలోచన రావాలంటేనే భయపడే విధంగా శిక్ష విధిస్తే ఇలాంటి సంఘటనలు జరగవన్నారు. ఈ సమావేశంలో కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎలుకపెల్లి లచ్చయ్య కురుమ, జిల్లా ఉపాధ్యక్షులు యేగుర్ల అశోక్ కురుమ, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల నరసయ్య కురుమ, పోలె గట్టయ్య కురుమ, ట్రస్ట్ అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ, పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షులు కోరే గట్టయ్య కురుమ, విద్యా కమిటీ జిల్లా అధ్యక్షులు పోలె శ్రీనివాస్ కురుమ, జిల్లా కురుమ మహిళా విభాగం అధ్యక్షురాలు కర్రే పావని కురుమ, కురుమ వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మీస బీరయ్య కురుమ, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు శెవ్వాళ్ల అక్షయ్ కురుమ, ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల బీరయ్య కురుమ, కర్రే రవి కురుమ, గుంట అజయ్ కురుమ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా పుల్లూరి స్వప్న సదానందం

- నేడు అధికారికంగా వెలుబడనున్న ప్రకటన



**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరుపొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా వావిలాల గ్రామానికి చెందిన పుల్లూరి స్వప్న సదానందం ను నేడు నియమించనున్నట్లు సమాచారం. దళిత సామాజిక వర్గానికి చెందిన స్వప్న సదానందం గతంలో వావిలాల ఎంపీటీసీ గా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి ప్రజలకు సేవ చేశారు. మొట్టమొదటిసారిగా జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళకు కేటాయించడం తో ఆ పదవి స్వప్న సదానందం కు వరించ నున్నది. నేడు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా పట్టణానికి చెందిన ఎర్రం సతీష్ రెడ్డికి దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం న్యూస్) :** క్రీడలు విద్యార్థులకు ఎంతగానో మేలు చేస్తాయని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినటు వంటి క్రీడాకారుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని రకాలుగా శారీరక మానసిక ఉల్లాసం కేవలం క్రీడాలని తెలుపుతూ ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని వారి యొక్క ప్రతిభను చాటి వీడియో స్థాయిలలో గుర్తింపు పొందాలని వారు తెలిపారు కళాశాల స్థాయిలో శిక్షణ ఇప్పిస్తూ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను వివిధ స్థాయిలలో నిర్వహించబడే పోటీలకు ఎంపిక చేస్తున్నామని వారు చెప్పారు . ఈ క్రమంలో ఇటీవల కాలంలో నిర్వహింపబడిన నిర్వహింపబడిన నెట్ బాల్ ఎస్జీఫ్ యు /19 కళాశాలల జిల్లా స్థాయి పోటీలలో కళాశాల చెందినటువంటి, బి శివాజీ చారి, హెచ్ సాయి రెడ్డి, జి మని చందు ,అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం చాలా హర్షదాయకమని తెలుపుతూ రాష్ట్రస్థాయిలోను అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయిలో రాణించాలని అభినందన తెలుపుతూ పుష్పగుచారు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖం... జిడ్డుగా ఉందా



## ఈ ప్యాక్స్ వేయండి..





**దోసకాయ...** (దోసకాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. చర్మ సమస్యల్ని దూరం చేయడంలో దోసకాయ రసం బాగా పనిచేస్తుంది. దీనిని అప్లై చేయడం వల్ల జిడ్డుతనం దూరమవుతుంది. దీనిని టోనర్‌లా కూడా చేసి వాడొచ్చు. మిక్సీలో, బ్లెండర్‌లో దోసకాయని వేసి గ్రైండ్ చేసి చర్మానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి.

**ఓట్మీల్ ప్యాక్..** ఓట్స్ కూడా చర్మానికి చాలా మంచిది. ఇవి మంచి ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తాయి. చర్మ మృతకణాలను తొలగించి చర్మ సమస్యల్ని దూరం చేయడంలో ఓ్స బాగా పనిచేస్తాయి. అందుకోసం ఏం చేయాలంటే ఓ చిన్న గిన్నెలో ఆరెంజ్ పీల్ పౌడర్, ఎర్ర పప్పు పొడి, ఓట్స్ వేయండి. రోజ్ వాటర్ వేసి పేస్టులా చేయండి. ముఖంపై అప్లై చేసి ఆరిన తర్వాత క్లీన్ చేసుకోవాలి.

**పుదీనా..**
పుదీనా ఆకులు కూడా చర్మానికి చాలా మంచిది. కొన్ని పుదీనా ఆకుల్ని తీసుకుని దానిని పేస్టులా చేయాలి. అందులో ముల్తానీ మట్టి, తేనె, పెరుగు వేసి బాగా కలపాలి. దీనిని ముఖానికి అప్లై చేయాలి. ఆరిన తర్వాత క్లీన్ చేయాలి. దీని వల్ల స్కిన్ మెరుస్తుంది.

**నీమ్ ఫేస్ ప్యాక్...**
వేపాకులో చర్మ సమస్యల్ని దూరం చేసే గుణాలు ఉన్నాయి. అనేక చర్మసమస్యలకి వేపాకుల్ని ఔషధంగా వాడొచ్చు. ఇందుకోసం ఏం చేయాలంటే ఓ చిన్న గిన్నెలో రెండు స్పూన్ల ముల్తానీ మట్టి, రెండు స్పూన్ల వేపాకుల రసం, రోజ్ వాటర్ వేయాలి. దీనిని బాగా కలిపి ఫేస్ ప్యాక్‌లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడగాలి. దీని వల్ల మొటిమలు, జిడ్డుతనం దూరమవుతుంది.

**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# అవని

## పనస పాయసం



**కావలసిన పదార్థాలు...**
తరిగిన పనస తొనలు: ఒక కప్పు, బెల్లం తురుము: అర కప్పు, కొబ్బరి పాలు: ఒక కప్పు, యాలకుల పొడి: అర టీస్పూన్, నెయ్యి: ఒక టేబుల్ స్పూన్, డ్రై ఫ్రూట్స్: అర కప్పు, పచ్చికొబ్బరి ముక్కలు: ఒక టేబుల్ స్పూన్.

**తయారీ విధానం...**
స్టవ్‌మీద పాన్‌పెట్టి నెయ్యివేసి, వేడయ్యాక తరిగిన డ్రై ఫ్రూట్స్, కొబ్బరి ముక్కలు వేసి వేయించి పక్కన పెట్టాలి. అదే పాన్‌లో తరిగిన పనస తొనలు వేసి రెండు నిమిషాల పాటు వేయించి అరకప్పు నీళ్లుపోసి, మూతపెట్టి ఐదు నిమిషాలు సన్నని మంటపై ఉడికించాలి. మెత్తగా అయిన మిశ్రమంలో యాలకుల పొడి, బెల్లం వేసి మరో ఐదు నిమిషాలు కలుపుతూ సన్నని మంటపై ఉడికించాలి. కొబ్బరిపాలు, వేయించిన డ్రై ఫ్రూట్స్ కూడా జోడించి.. దగ్గరపడే వరకు సన్నని మంటమీద పెడితే పనస పాయసం సిద్ధం.

## తామర గింజలతో ఆరోగ్యం



మఖానా, ఫాక్స్ నట్స్, లోటస్ సీడ్స్‌గా పేరొందిన తామర గింజలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు న్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. సమతులాహారంలో భాగంగా వీటిని పరిమిత మోతాదులో తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. మఖానా లో క్యాలరీ స్నాక్‌గా పేరొం దడంతో బరువు తగ్గాలనుకునేవారికి ఇది దివ్యౌషధంగా ముందుకొస్తుంది. మఖానాలో సంతృప్త కొవ్వులు తక్కువగా ఉండటంతో పాటు కొలెస్ట్రాల్‌ను దరిచేరనివ్వ. హార్ట్ హెల్తీ స్నాక్‌గా కూడా మఖానా ఎంతో శ్రేష్టమని న్యూట్రిషియన్లు చెబుతున్నారు. ఇందులో ప్లాంట్ బేస్డ్ ప్రొటీన్ అధికంగా ఉండటంతో శక్తిని, ఉత్తేజాన్నీ అందిస్తుంది. శరీర పనితీరుకు, కండపుష్టికీ మఖానా స్నాక్స్ మేలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మఖానాలో అత్యధిక ఫైబర్ ఉండటంతో మలబద్ధకాన్ని నివారించి జీర్ణక్రియ సాఫీగా సాగేందుకు ఉపకరిస్తుంది. మఖానాను రోస్ట్, వేపుడు వంటి పలు రూపాల్లో స్నాక్స్‌గా తీసుకోవడంతో పాటు కూరలు, డెజర్ట్స్‌లో వాడుకోవచ్చు. ఎంతో రుచిగా ఉండే మఖానాలో కేమ్ప్‌ఫెరోల్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కణాలను కాపాడుతూ తీవ్ర అనారోగ్యాలు, వ్యాధుల బారినపడకుండా కాపాడతాయి.

## ఎసిడిటీ?

క్యాన్సర్ అయినా కావొచ్చు! 'కడుపు మంట' అనగానే 'ఎవర్ని చూసి?' అని జోకేస్తాం కానీ, ఆ మంటకు కారణం ఏమిటి, మూలాలు ఎక్కడున్నాయి, ఎన్ని రోజులుగా వేధిస్తున్నది? అనే కోణంలో మాత్రం ఆలోచించం. ఎవరికి తెలుసు, ఆ వ్యక్తికి ఎసిడిటీ సమస్య ఉండొచ్చు. నిర్లక్ష్యం చేస్తే.. క్యాన్సర్‌గానూ మారొచ్చు. కాబట్టి, కడుపు మంటను తేలిగ్గా తీసుకోవద్దు. ఎసిడిటీ సాధారణంగా తలెత్తే సమస్యే. పొట్టలోని ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి వచ్చే గ్యాస్ట్రో ఈసోఫేగల్ రిఫ్లక్స్ డిసీజ్ (జీఈఆర్‌డీ) లేదా అజీర్ణంతో దీనికి ప్రత్యక్ష సంబంధం ఉంది. అయితే, ఎసిడిటీ రోజుల తరబడి ఇబ్బంది పెడుతున్నా, తీవ్రంగా బాధిస్తున్నా.. దాన్ని పొట్ట, అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్ లాంటి సమస్యలకు హెచ్చరికగా అనుమానించాల్సి ఉంటుంది. అన్నిటికంటే ముందు.. ఎసిడిటీకి, దానితో ముడిపడిన క్యాన్సర్లకు మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవాలి. వ్యాధి తొలిదశలోనే వైద్యులను సంప్రదించి, రోగ నిర్ధారణ చేయించుకోవాలి. తగిన చికిత్స తీసుకోవాలి. ఉదరకోశంలో ఆమ్లం ఉత్పత్తి అధికం కావడం, ఆ ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి రావడం.. తదితర కారణాల వల్ల ఎసిడిటీ తలెత్తుతుంది. సమయానికి తినకపోవడం, పరిమితికి మించి తినడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం .. లాంటి జీవనశైలి సమస్యలను దీర్ఘకాలిక ఎసిడిటీకి కారణాలుగా పరిగణించవచ్చు. ఇక పొట్ట క్యాన్సర్ లేదా గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అనేది పొట్ట లోపలి (స్టమక్ లైనింగ్) పొరపై అభివృద్ధి చెందే కణితి. దీనిని వీలైనంత త్వరగా నిర్ధారించుకుని, తగిన చికిత్స తీసుకోవాలి. అలానే అన్నవాహిక కణజాలంలో ప్రమాదకర కణుతులు ఏర్పడితే అది అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్. నోటి నుంచి పొట్టలోకి ఆహారాన్ని పంపే గొట్టం లాంటి నిర్మాణమే అన్నవాహిక. దీర్ఘకాలిక ఎసిడిటీ వల్ల పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ ముప్పు ఎక్కువని తేలింది. పొట్టలోని పొరల మీద ఆమ్లం దీర్ఘకాలికంగా దాడిచేయడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. అలా అన్నవాహికలోకి ఆమ్లం ఉబికి రావడం అనేది.. ఛాతీలో మంట, అన్న వాహిక పొరలు క్షీణించడం, అల్సర్లు ఏర్పడటం మొదలైన ఇబ్బందులకు దారితీస్తుంది. కాలక్రమంలో పొట్ట, అన్నవాహిక కణాల్లో అసహజమైన మార్పులు చోటు చేసుకుంటాయి. అవే క్యాన్సర్ వృద్ధికి కారణం అవుతాయి.
ఎసిడిటీ లక్షణమైన 'ఛాతీలో మంట' పొట్ట క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్‌కు బలమైన హెచ్చరిక. పొట్టలోంచి ఆమ్లం గొంతు భాగానికి తన్నుకు రావడం వల్లే ఇలా ఛాతీలో మంటగా అనిపిస్తుంది. జీవనశైలిని సవరించుకుని ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకున్నా, మార్కెట్‌లో లభించే యాంటాసిడ్స్ వాడినా.. ఆ మంట కొనసాగుతూ ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుణ్ని కలవాలి. ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది ఎదురుకావడం, ఎలాంటి ప్రయత్నమూ లేకుండానే బరువు తగ్గడం, వికారం, ఎంతకూ తగ్గని వాంతులు, మలంలో రక్తం పడటం లాంటివి కూడా క్యాన్సర్ లక్షణాలే.

**నిర్ధారణ పరీక్షలు...** పై లక్షణాలతో బాధపడుతున్న రోగికి వైద్యులు కొన్ని పరీక్షలు చేస్తారు. వీటిలో అప్పర్ ఎండోస్కోపీ ఒకటి. దీనిలో భాగంగా కెమెరా ఉన్న ఒక సాగే గొట్టాన్ని నోటి నుంచి లోపలికి చొప్పించి అన్నవాహిక, పొట్ట లైనింగ్ క్షుణ్నంగా పరిశీలిస్తారు. మరింత కచ్చితత్వం కోసం అవసరమైతే ఎండోస్కోపీ సమయంలోనే బయాప్సీ కూడా తీసుకుంటారు. దీనికి అదనంగా, క్యాన్సర్ విస్తృతి ఎంతవరకు ఉంది, ఏ మేరకు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్నది.. మొదలైన వివరాలను మదింపు వేయడానికి కంప్యూటెడ్ టొమోగ్రఫీ (సీటీ) స్కానింగ్, లేదంటే మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) స్కానింగ్ కూడా చేస్తారు.

**తీవ్రతను బట్టి...** అన్నవాహిక, పొట్ట క్యాన్సర్ తీవ్రతను బట్టి రోగులకు తగిన చికిత్సను సిఫారసు చేస్తారు. క్యాన్సర్ తొలిదశలో ఉంటే అన్నవాహిక మధ్య, దిగువ భాగాల్లో కణుతులను సర్జరీ ద్వారా తొలగిస్తారు. ఇక క్యాన్సర్ కణితి స్థానికంగా వ్యాపించినప్పుడు.. సర్జరీతో సత్వర ఉపశమనం లభించదని భావిస్తే కీమోథెరపీ, రేడియేషన్ కలగలిపి చికిత్స అందిస్తారు. అయితే కొన్నిసార్లు క్యాన్సర్ అడ్వాన్స్ దశలో ఉంటే రోగి జీవన నాణ్యతను కొనసాగిస్తూ, కేవలం వ్యాధి లక్షణాలను నియంత్రించడమే లక్ష్యంగా వైద్యం ఉంటుంది.
ఈ చికిత్సలో సాధారణంగా కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ ద్వారా రోగికి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తారు. జీర్ణవ్యవస్థలో ఎసిడిటీకి మామూలుగా అయితే జీఈఆర్‌డీ లేదంటే అజీర్ణమే కారణం. అయితే తీవ్రతను బట్టి వీటిని పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ల లాంటి సమస్యలుగా కూడా పరిగణించవచ్చు. ఎసిడిటీ దీర్ఘకాలం కొనసాగినా, తీవ్రంగా ఉన్నా.. దీనికితోడుగా మింగడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం తేలిగ్గా తీసుకోకూడదు. వైద్యులను సంప్రదించి సమస్య కారణాలు తెలుసుకోవాలి. వ్యాధి నిర్ధారణ చేయించుకుని తగిన చికిత్స తీసుకోవాలి. పొట్ట, అన్నవాహిక క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే రోగి కోలుకునే అవకాశాలు ఎక్కువ. ఆలస్యం అయినకొద్దీ రుగ్మత తీవ్రత పెరుగుతుంది.

# మార్కెట్

## ఈ బిజినెస్ పెట్టు.. లాభాలు 'పట్టు'

తాము సంపాదిస్తూ.. మరో నలుగురికి ఉపాధి కల్పించాలి. ఇప్పుడు చాలా మంది యువతలో ఇలాంటి ఆలోచన పెరుగుతోంది. అందుకే చదువు పూర్తికాగానే వినూత్నంగా ఆలోచిస్తూ వ్యాపారం వైపు మొగ్గు చూపుతున్నారు. రకరకాల మార్గాలను అన్వేషిస్తూ వ్యాపారంలో రాణిస్తున్నారు. మీరు కూడా ఇదే ఈ ఆలోచనతో ఉన్నారా.? అయితే మీకోసమే ఈ బిజినెస్ ఐడియా.. పట్టు వస్త్రాలకు భారత్‌లో ఎలాంటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రోజురోజుకీ పట్టు వ్యాపారం విస్తరిస్తోంది. ఈ పట్టు తయారీని వ్యాపారంగా మార్చుకుంటే తక్కువ సమయంలోనే లక్షల్లో ఆదాయం పొందొచ్చు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడి పొందే పట్టుపురుగుల పెంపకానికి సంబంధించిన వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ వ్యాపారం ప్రారంభించడానికి మీకు కచ్చితంగా కొంత వ్యవసాయం స్థలంతో పాటు ఒక షెడ్డు ఉండాలి. పట్టు పురుగులకు ఆహారంగా అందించడానికి మల్బారీ మొక్కలను పెంచాలి. ప్రభుత్వాలు ఈ మల్బారీ మొక్కలను సబ్సిడీ కింద అందజేస్తున్నాయి. ఈ వ్యాపారాన్ని ప్రారంభించాలంటే ముందుగా వ్యవసాయ భూమిలో మల్బారీ తోటను పెంచాలి. అలాగే షెడ్డు నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఏకంగా 75 శాతం సబ్సిడీ అందిస్తాయి. మిగిలిన 25 శాతం మాత్రం మన పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఇక పట్టుపురుగుల పెంపకం కోసం ట్రేలుచ చంద్రికలు, సున్నం ఫొడర్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. బెడ్స్‌పై పట్టు పురుగులను ఉంచి మల్బరాఈ ఆకులు వేయాలి. ఇలా పట్టు పురుగులు ఆకులను తింటున్న కర్మంలో పట్టు పరుగులు పట్టు కాయలుగా మారుతాయి. ఇదంతా కేవలం 21 రోజుల్లోనే జరుగుతుంది. పట్టు పురుగులు అల్లుకున్న పట్టుగూళ్లను విక్రయించుకొని లాభాలు పొందొచ్చు. ఇక ఆదాయం విషయానికొస్తే.. కిలో పట్టుకాయలు ప్రస్తుతం మార్కెట్లో రూ. 730కి విక్రయిస్తున్నారు. ఉదాహరణకు ఒక పంటలో 100 కిలోల పట్టుకాయలు వచ్చాయంటే మీకు రూ. 73,000 వరకు లాభం లభిస్తుంది. ఇది కేవలం 21 రోజుల్లోనే. సరాసరి ఏడాదికి 7 నుంచి 10 పంటలు తీసే అవకాశం ఉంటుంది. ఈ లెక్కన చూసుకుంటే ఏడాదికి లక్షల్లో ఆదాయం పొందొచ్చు.

## వారంలో రూ.54 వేల కోట్ల షాపింగ్

### అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లకు పోటెత్తిన జనం




పండుగల సీజన్‌లో ప్రజలు ఆన్‌లైన్ షాపింగ్‌లు ఎక్కువగా చేస్తున్నారు. ఒక నివేదిక ప్రకారం.. ఒక వారంలో ప్రజలు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుంచి 54 వేల కోట్ల రూపాయలకు పైగా కొనుగోళ్లు చేశారు. ఇది కొత్త రికార్డు. ఈ ప్లాట్‌ఫారమ్‌లు కేవలం వారం రోజుల క్రితమే పండుగ సీజన్ విక్రయాలను ప్రారంభించాయి. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలు ఎక్కువగా జరిగింది.

**రూ. 54500 కోట్ల అమ్మకాలు..** డేటామ్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం.. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్ సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 2 వరకు రూ. 54500 కోట్లకు పైగా అమ్మకాలు జరిపాయి. ఇది కొత్త రికార్డు. ఇది ఏడాది ప్రాతిపదికన 26% పెరిగింది. ఐఫోన్ 15, పాత మోడల్ ఫోన్‌లు ఎక్కువగా అమ్ముడయ్యాయని ఓ మీడియా సంస్థ వెల్లడించింది. అలాగే..ఫ్లిప్‌కార్ట్‌లో ఎక్కువగా విక్రయించబడిందని పేర్కొంది.

**స్మార్ట్‌ఫోన్‌ల అత్యధిక విక్రయాలు...** ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో అమ్మకాలకు అతిపెద్ద కారణం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు పెరగడం. రూ.30 వేలకు పైగా ధర ఉన్న ఫోన్లలో మంచి విక్రయాలు జరిగాయి. అదే సమయంలో, కంపెనీలు భారీ తగ్గింపుతో విక్రయిస్తున్న ఫోన్‌లను కస్టమర్లు కూడా ఇష్టపడ్డారు. కొత్త ఐఫోన్ మోడళ్లను విడుదల చేయడంతో, పాత మోడళ్ల ధరలు కూడా తగ్గాయి. ఇది అమ్మకాలను పెంచడానికి దారితీసింది.

**ఇదీ షాపింగ్ మార్గం...** డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్లు, స్మార్ట్ టీవీల అమ్మకాలు కూడా పెరిగాయి. కొనుగోలుదారులలో సగానికి పైగా ఈఎంఐ చెల్లింపును ఎంచుకున్నారు. ప్రీమియం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలలో 70% టైర్ 2 మరియు టైర్ 3 నగరాల నుంచి వచ్చినట్లు అమెజాన్ నివేదించింది. రెండు రోజుల్లో 11 కోట్ల మంది కొత్త కస్టమర్లు చేరారు. అమెజాన్‌లో అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 ప్రారంభమైనప్పుడు.. కేవలం 48 గంటల్లోనే కొత్త రికార్డు సృష్టించబడింది. అమెజాన్ ప్రకారం.. మొదటి 48 గంటల్లో 11 కోట్ల మంది కొత్త కస్టమర్లు అమెజాన్‌కు చేరారు. ఈ కస్టమర్లలో 80% మంది టైర్ 2 నగరాలు, చిన్న పట్టణాలకు చెందినవారున్నారు. ఈ ఒక వారంలో విక్రయించబడిన అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో, 75 శాతానికి పైగా కస్టమర్లు టైర్ 2 మరియు టైర్ 3 నగరాలకు చెందినవారే కొన్నారు.

**లక్ష కోట్లకు చేరనున్న లెక్క!...**
ఈ పండుగ సీజన్ దీపావళి వరకు కొనసాగుతుంది. అటువంటి పరిస్థితిలో, ఆన్‌లైన్ అమ్మకాలు 23% పెరిగే అవకాశం ఉంది. అమ్మకాల సంఖ్య సుమారు రూ. లక్ష కోట్లకు చేరుకుంటుందని అంచనా. గతేడాది అమ్మకాలు 16 శాతం పెరిగి రూ.81 వేల కోట్లకు చేరుకున్నాయి.

### పశ్చిమ 'బేర్'.. టాప్-9 సంస్థల

## ఎం-క్యాప్ రూ.4.7 లక్షల కోట్లు హారీ

### రిలయన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంకులకు భారీ నష్టం..!




మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలతో గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో తొమ్మిది సంస్థలు తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,74, 906.18 కోట్లు కోల్పోయాయి. స్టాక్ మార్కెట్ల లీడర్ రిలయన్స్ ఇండస్ట్రీస్ తోపాటు హెచ్డీఎఫ్సీ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయాయి. ఈ నెల రెండో తేదీన గాంధీ జయంతి సందర్భంగా స్టాక్ మార్కెట్లకు సెలవు. దీంతో ఈ వారంలో బీఎస్ఈ బెంచ్ మార్క్ సెన్సెక్స్ 3,883.4 పాయింట్లు (4.53 శాతం) నష్టంతో ముగిసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,88,479.36 నష్టపోయి రూ.18,76,718.24 లక్షల కోట్లకు చేరుకుంది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.72,919.58 కోట్లు కోల్పోయి రూ.12,64, 267.35 కోట్లకు పరిమితమైంది. భారతీయ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.53,800.31 కోట్లు నష్టపోయి రూ.9,34,104.32 కోట్లకు చేరుకోగా, ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.47,461.13 కోట్ల పతనంతో రూ.8,73, 059.59 కోట్లకు పరిమితమైంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.33,490.86 కోట్ల పతనంతో రూ.6,14,125.65 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ. 27,525.46 కోట్లు నష్టంతో రూ. 6,69,363.31 కోట్లకు పరిమితమైంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.24, 139.66 కోట్లు పతనమై రూ. 6,29,695.06 కోట్ల వద్ద ముగిసింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ. 21,690.43 కోట్ల నుంచి రూ.15,37,361.57 కోట్లకు పడిపోయింది.భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,399.39 కోట్లు కోల్పోయి రూ.7,10,934.59 కోట్ల వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.4,629.64 కోట్ల నుంచి రూ. 7,96,527.08 కోట్లకు పెరిగింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత అత్యంత విలువ గల కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిలవగా, తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి.

## పెట్రోల్, డీజిల్ ధరలపై యుద్ధం ఎఫెక్ట్!

పెట్రోల్, డీజిల్ ధరలను ప్రభుత్వం తగ్గించే అవకాశం ఉందని గత వారం వార్తలు వచ్చాయి. ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టడమే ఇందుకు కారణం. దీంతోపాటు చమురు కంపెనీలు కూడా లాభపడ్డాయి. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చమురు ధరలను లీటరుకు రూ.2 నుంచి 3 వరకు తగ్గించవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఇప్పుడు సీన్ మారిపోయింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణం.. ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ముడి చమురు ధర మళ్లీ పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో చౌకగా పెట్రోల్, డీజిల్ ఆశకు ఎదురుదెబ్బ తగల వచ్చు. ఓ జాతీయ మీడియా సంస్థ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర బ్యారెల్కు 200 వరకు ఉంది. ఇదే జరిగితే భారత్‌లో పెట్రోలు ధర లీటరుకు రూ.250 వరకు పెరగవచ్చు. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.95గా ఉంది.

**ముడి చమురు ధర ఎంత అయింది?...** ప్రస్తుతం ముడి చమురు ధర బ్యారెల్‌కు 75 డాలర్ల కంటే కొంచెం ఎక్కువగా ఉంది. దీని ధర ఒక్కరోజులో దాదాపు 3 శాతం పెరిగింది. గత వారం దాని ధర బ్యారెల్‌కు దాదాపు 68గా ఉంది. అటువంటి పరిస్థితిలో, దాని ధర కేవలం ఒక నెలలో 7 పెరిగింది, ఇది 10 శాతం కంటే ఎక్కువ.

**ధర మరింత పెరిగే అవకాశం ఉంది...** చమురు మార్కెట్లో ఇరాన్ ప్రధాన దేశం. ఇరాన్ రోజుకు 4 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. ఇరాన్ చమురు నిల్వలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంటే ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 4 శాతం ప్రమాదంలో పడవచ్చు. అటువంటి పరిస్థితిలో.. చమురు ధరలు బ్యారెల్కు 20 వరకు పెరగవచ్చు.

**పెట్రోల్ లీటర్ రూ.250కి దొరుకుతుంది!...**
కొన్ని నివేదికల ప్రకారం.. ఇరాన్ చమురు నిల్వలపై ఇజ్రాయెల్ దాడి చేసి నాశనం చేస్తే, ముడి చమురు ధర బ్యారెల్కు 100 దాటవచ్చు. స్వీడిష్ బ్యాంక్ ఎస్ఈబీ నివేదిక ప్రకారం.. ఇది జరిగితే, ముడి చమురు ధర బ్యారెల్‌కు 200కి చేరుకోవచ్చు. కేడియా కమోడిటీ ఎమ్‌డీ అజయ్ కేడియా ప్రకారం, ఇది జరిగితే భారతదేశంలో పెట్రోల్ ధర లీటరుకు రూ. 250 వరకు పెరగవచ్చు.

**చమురు కంపెనీలకు భారీ లాభాలు..**
దేశంలోని మూడు ప్రధాన చమురు కంపెనీలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.81 వేల కోట్లు ఆర్జించాయి. ఇందులో ఇండియన్ ఆయిల్ అత్యధికంగా లాభపడింది. ఇండియన్ ఆయిల్ దాదాపు రూ.40 వేల కోట్లు సంపాదించింది. భారత్ పెట్రోలియం రూ.26.67 వేల కోట్లు, హిందుస్థాన్ పెట్రోలియం దాదాపు రూ.14.70 వేల కోట్లు ఆర్జించాయి.

# మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి

- విద్యా విధానంలో మార్పులు, నైపుణ్య అభివృద్ధి అత్యవసరం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి.ఎన్.రావు




కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం న్యూస్ ): భారతదేశంలోని ప్రస్తుత విద్యా విధానం కేవలం పాస్ శాతాలపైనే దృష్టి సారిస్తోందని, నిజమైన అభ్యసన శాతాన్ని పెంచే దిశగా విద్యా విధానంలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని డాక్టర్ బి.ఎన్ రావు అన్నారు. ఆదివారం కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో ప్రస్తుత విద్యా విధానం-నిరుద్యోగ సమస్య అనే అంశంపై న్యాయవాదులు, వైద్యులు, మేధావులు, ఇతర రంగాల వారితో చర్చ గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంప్రదాయ విద్యా విధానానికి స్వస్తి పలికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలో విద్యారంగంలో మౌలిక వసతుల కొరత వేధిస్తోందని, నాణ్యమైన బోధనా సిబ్బంది కొరత విద్యా వ్యవస్థను వేధించే మరో అంశం అని ఆయన తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే సాంప్రదాయక విద్యతో పాటు, క్షేత్రస్థాయిలో అప్రెంటిస్షిప్ కార్యక్రమాలు ,పరిశోధనా అవకాశాలు మెరుగుపడాలని అప్పుడే చదువుకున్న వారిలో నిరుద్యోగశాతం తక్కువ అవుతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో 11 కోట్ల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని విదేశాలతో పోలిస్తే తక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కలిగిన దేశం మనదే అని ఆయన అన్నారు.ఈ మేరకు చైనా అమెరికా వంటి దేశాల్లో 1000 కి 57- 70 మంది ఎంపిక అవుతుండగా భారత్లో ప్రతి 100 ఉద్యోగాల్లో ఒకటి రెండు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు ఎంపిక అవుతున్నారని తెలిపారు.నాణ్యమైన విద్య లేమి వల్ల లక్షలాది మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లడం ద్వారా మన సంపద విదేశాలకు తరలిపోతుందని ఆయన వాపోయారు .ఈ పరిస్థితిని మార్చాలంటే అభివృద్ధి రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని,విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## లలితా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**మంథని అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం దుర్గా మాత అమ్మవారిని లలితా త్రిపుర సుందరీ అవతారంలో దర్శనమిచ్చారు. మంథని మండలంలోనీ పలు గ్రామాల్లో గురువారం స్థాపించి పూజలు చేపడుతున్నారు. ఆదివారం దుర్గామాత త్రిపుర సుందరీ రూపంలో ప్రత్యేక అలంకారం చేపట్టారు.రోజుకో రూపంలో దర్శనమిచ్చే అమ్మవారి విగ్రహాలను భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**సుల్తానాబాద్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందినట్లు ఎస్సై జె. నరేష్ కుమార్ తెలిపారు.పోలీసులు బాధితులకుటుంబసభ్యులకథనం ప్రకారం మం డల కేంద్రంలోని పూసాలకు చెందిన కంకణాల శ్రవణ్ కుమార్(30) సం,గత కొన్ని సంవత్సరా లుగా మద్యం కు బానిసై శనివారం రాత్రిమద్యం తాగిన మైకం లో సుల్తానాబాద్ రైస్ మిల్ అసో సియేషన్ ప్రక్కన గల కిరానా షాప్ రేకుల పైకి ఎక్కి ప్రమాదవశాత్తు కింద పాడగా బలమైన రక్త గాయాలు అయి కిరానా షాప్,రైస్ మిల్ అసో సియేషన్ కాంపౌండ్ గోడ మధ్యలు ఇరుక్కు పో యి మృతి చెందాడని తెలిపారు.మృతుని తల్లి కం కణాల విజయ ఇచ్చిన పిర్యాదు మేరకు కే సు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం ని మిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో స్వచ్ఛత



**కాగజ్ నగర్ అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
కొమరం భీమ్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని ఆర్ఆర్ఓ కాలనీ శ్రీ వెంకటేశ్వర ఆలయం ఆవరణలో ఆదివారం శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో మొక్కలు నాటి ,వాటి సంరక్షణకు చర్యలు తీసుకోనున్నట్లు సమితి ప్రతినిధి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల సూచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల రెండో తేదీ నుంచి 20వ తేదీ వరకు 'స్వచ్ఛత నుండి దివ్యత్వం వరకు' నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, కాగజ్ నగర్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మహిళా చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

**-ఐద్వా కేంద్ర కమిటీ సభ్యులు ఆశలత**




**కాగజ్ నగర్ అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం బాలభారతీ పాఠశాలలోని ఐద్వా మహిళా సంఘం మొదటి మహాసభ నిర్వహించడం జరిగింది. ముందుగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఐద్వా సీనియర్ నాయకురాలు మమతారాణా చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సంధర్భంగా ఐద్వా కేంద్ర కమిటీ సభ్యులు ఆశలత గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, ఈ చట్టాల అమలు నిస్పక్ష పాతంగా స్వార్ధ పూర్వకంగా మాత్రమే మహిళా చట్టాలు అమలుకు నోచుకోవడం దురదృష్టకరమని అన్నారు. అనంతరం ఐద్వా జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మాచర్ల వినోద, కార్యదర్శిగా దుర్గం అనితా, కోశాధికారిగా ముంజం సుధారాణి తో పాటు మరో ఎనిమిది మందిని జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముంజం ఆనంద్ కుమార్ ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి , తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి,ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి చాపిలే సాయికృష్ణ నాయకులు వస్తాకే సాయి, మరియు పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ ధర్నాకి బిఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గం నాయకుల మద్దతు



**కాగజ్ నగర్ అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
కాగజ్నగర్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నాకి భారత రాష్ట్ర సమితి సిర్పూర్ నియోజకవర్గం నాయకులు మద్దతు తెలిపారు.నిత్యం పెరుగుతున్న ధరలకు అనుకూలంగా లారీలకు సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం సరైన కిరాయి ఇవ్వడం లేదని లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమము చేపట్టారు. ఇప్పటికైనా ఎస్ పి ఎం యాజమాన్యం తరమా వైఖరిని మార్చుకొని గత ఐదు సంవత్సరాలుగా ఇస్తున్న చార్జీలనే ఇప్పటికీ ఇస్తుందని లారీ అసోసియేషన్ అధ్యక్షులు చెల్లిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలు డీజిల్ ఇన్సూరెన్స్ టోల్ టాక్స్ మెయింటెనెన్స్ వంటి ఖర్చులు పెరిగాయని తక్షణమే ఎస్పీఎం యాజమాన్యం తాము ముందుంచిన న్యాయపరమైన డిమాండ్లను తీర్చాలని లేనియెడల ధర్నాని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ ధర్నాకి భారత రాష్ట్ర సమితి సిర్పూర్ నియోజకవర్గం నాయకులు సంపూర్ణ మద్దతుని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిపూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు, టిఆర్ఎస్ మొయిన్, నక్క మనోహర్,అంజన్న , దాసరి నరేందర్ శోభన్ గార్లు , ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 06 (నినాదం న్యూస్):**
ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుర్గం భాగెందర్ కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ,10 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం రోజున బాధిత కుటుంబానికి అందజేసిన తెలంగాణ గురుకుల పేరెంట్ అసోసియేషన్ నాయకులు.మంథని నియోజకవర్గం కాటారం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన,దుర్గం భాగెందర్ అను అతను కరీంనగర్ జిల్లాలోని అలుగునూర్ గురుకుల బాలుర,బాలికల సి.ఓ.ఇ. పాఠశాలలోని పార్ట్ టైం పి.ఇ.టి.టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు.అనంతరం పెద్దపల్లి నుండి ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వెళ్తూ బొమ్మకల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగేందర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.దీంతో కరీంనగర్ లోని రాఘవేంద్ర ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. గురుకులలో పి.ఇ.టి.గా విధులు నిర్వహిస్తున్న బాగేందర్ కు గత నాలుగు నెలలుగా ప్రభుత్వం వారు జీతాలు నిలిపివేశారు.గాయపడిన పి.ఇ.టి.వైద్యం చేయించుకునే పరిస్థితిలో లేనందున, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ వారిని సహాయం కోరడంతో,వెంటనే వారు స్పందించి మానవత ద్రుపాదంతో పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్,బాలుర గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి ద్వారా సేకరించిన పది వేల ను



బాధితునికి కుటుంబానికి, టి.జి.పి.ఏ.రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్,దార మధు ఆధ్వర్యంలో కమిటీ ద్వారా అందజేశారు.దాతలకు దార మధు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి.జి.పి.ఏ.పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సిలుముల సంజీవ్,జిల్లా మీడియా ఇంచార్జీ దేవి, రాజేందర్,పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి వైస్ చైర్మన్ దోడ్డే శోభారాణి,మీడియా ఇంచార్జీ లంక దాసరి భాస్కర్ లు పాల్గొన్నారు.

## ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమానికి కృషి

**సుల్తానాబాద్, అక్టోబర్ 06 (నినాదం న్యూస్):**
ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంక్షేమానికి కృషి చేస్తా నని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమ ణరావుఅభయమిచ్చారు.ఆదివారంసుల్తానాబాద్ మండలం నర్సయ్య పల్లి విజయ ఏసీ ఫంక్షన్ హాల్ లో సుల్తానాబాద్ మండల ఫోటో వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్బంగా ముందుగా జ్యోతి ప్ర జ్వాల చేసి ప్రమాణస్వీకారణ కార్యక్రమాన్ని ప్రా రంభించి,నూతనంగా ఎన్ని కైన సభ్యులను ఘ నంగా సన్మానించారు.అనంతరం నూతనంగా ఎన్ని కైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియ చేశారు.తదుపరి ఎమ్మెల్యే ని సుల్తానాబాద్ మండలం ఫోటో,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసో సియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మినుపాల ప్రకాష్ రావు,సాయిరి మహేందర్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బాయ్య గౌడ్, జిల్లా అ ధ్యక్షుడు పొగులవిజయ్, ప్రధాన కార్యదర్శి ఇ ర్ఫాన్, కోశాధికారి సతీష్, తోపాటు అధ్యక్షుడు రామ



కృష్ణ,వడ్లకొండ శశివర్ధన్,ప్రధాన కార్యదర్శి మెరుగు హరీష్,ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాంగ్రెస్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వినతి

**సుల్తానాబాద్, అక్టోబర్ 06 (నినాదం న్యూస్):**
రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ ధాన్యం దిగుమతి లో ఎ దుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పె ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రా వు కు ఆదివారం పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సంక్షే మ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందిం చారు.ఈ సందర్భంగా మిల్లర్లు మాట్లాడుతూ స న్నరకం దాన్యం 67 శాతం అవుటన్ రానందున టెస్ట్ మిల్లింగ్ చేసి ఫైనల్ ఓ టి ఆర్ చేయాలని రా రైస్ చేయటానికి 17 శాతం ఎం సి ధాన్యం సే కరిస్తే నిల్వ ఉండ కుండా ముక్క పడుతుందని 14 శాతంఎం సి ధాన్యాన్ని మిల్లర్లకుసప్లై చేయా లని అన్నారు.పాత బార్ దాన్ అధికంగా డ్యా మేజీ ఉంటుందని 9 రూపాయలకే మిల్లర్లకు అం దించాలని లేదాతిరిగి తీసుకోవాలని కోరారు.తి రిగి తీసుకొని యెడల కాప్రా పురుగు సమస్య వ చ్చి బియ్యం ప్రాసెసింగ్ ఇబ్బందికరంగా మారు తుంది అన్నారు.ప్రస్తుత తరుణంలో మిల్లర్ల ఆర్థి క పరిస్థితి దయనీయంగా మారిందని బ్యాంకు లు గ్యారంటీ ఇచ్చే పరిస్థితి లేదని తాము ప్రభు త్వానికి గ్యారెంటీ ఇచ్చే స్థితిలో లేమని కోరారు. గత పది సంవత్సరాలుగా మిల్లర్లకు రావలసిన డ్యామేజ్ స్టోరేజ్,2018,19 మిల్లింగ్ చార్జెస్ సి విల్ సప్లై ట్రాన్స్పోర్ట్ చార్జీలు ఇప్పించాలని కోరా రు. కరెంటు బిల్లు లేబర్ హమాలి ఇతరత్రా ఖ ర్చులు అధికంగా పెరిగాయని అదనంగా సాల్ట్ టెక్స్, బ్లెండింగ్ అదనం గాచేస్తున్నామని, ఇతర రాష్ట్రాల వలే మిల్లింగ్ చార్జెస్ క్వింటాల్కు 150 రూపాయలు అందించాలని అన్నారు.మిల్లుల కు వచ్చే దాన్యం తప్పనిసరిగా



ఎఫ్ఏఓ ధాన్యం మాత్రమే పంపాలని ఏ సి కె పాస్ అయిన తర్వా త బి ఆర్ ఐ చేసినచో మిల్లర్ కు సంబంధం ఉం డవద్దని కోరారు. ప్రభుత్వం నుండి ఖచ్చితమైన హామీ వచ్చినఅనంతరం సిఎం ఆర్ ధాన్యం ది గుమతి చేసుకుంటామని అన్నారు.ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి సంబంధిత సివిల్ సప్లైమంత్రి వ ర్యులు,కమిషనర్ దృష్టికి తమ సమస్యలను తీ సుకువెళ్లి పరిష్కరించే విధంగా సహకరించాలని ఎమ్మెల్యేలు కోరారు.ఈ కార్యక్రమంలో మినుపా ల ప్రకాష్ రావు,మండల రైస్ మిల్లర్ల అసోసియే షన్ అధ్యక్షుడు పురుషోత్తం రావు,నగునూరి అ శోక్,జైపాల్ రెడ్డి, కేశవరావు,గోపాల్ రావు,దేవేం దర్ రెడ్డి,అర్జున్ రావు,మాదూరి ప్రసాద్,పన్నాల రాములు,చకిలంమారుతి,పల్ల వాసు లతో పా టు పెద్ద సంఖ్యలో రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**సుల్తానాబాద్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవ ర్లకు నెలకు 4వేల 5వందల రూపాయలు అం దించి ఆదుకోవాలని వేల్పుల కుమార్ స్వామి ప్ర భుత్వాన్ని కోరారు. సీఐ టీయూ అనుబంధ పల్లి క్,ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆ ధ్వర్యంలో మండలంలోని కాట్న పల్లి గ్రామంలో ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం పొన్నాల ఉపేందర్, అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమా వేశంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.అధ్యక్షులుగా పొన్నాల ఉపేందర్, కార్య దర్శిగా బు ర్ర చిరంజీవి, కోశాధికారిగా పొన్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నంపెల్లి శ్రీను,రాపాక లింగయ్య,సహాయ కార్యదర్శులుగా పొన్నాల కొముర య్య,బుర్ర శ్రీకాంత్లతో పాటు 11 మంది తో నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.అనంతరం ఏ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా కా ర్యదర్శి వేల్పు ల కుమారస్వామి హాజరై మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రవాణా రంగ కార్మికులకు న్యాయం చే స్తామని హామీ



ఇచ్చారని తెలిపారు. అధికారం లోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలే దన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌ కర్యం కల్పించారని అ న్నారు. దీన్ని ఫెడరేషన్ స్వాగతి స్తుందని అన్నారు. అదేసందర్భంలో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నా రు. ఇప్పటికే అనేక మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి, ఫైనాన్సర్ల వద్ద తెచ్చిన అప్పులు తీ ర్చలేక, కుటుంబాలను పోషించుకునే స్తోమత లేక ఆత్మహత్యలుచేసుకున్నారనీఅన్నారు.దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.వెం టనే ఆటో డ్రైవర్లను ఆర్థికంగా నెలకు 4500 రూపాయలు జీవనబృతి కల్పించి వారిని వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు రాకేష్, వెంకటేష్,శ్రావణ, వ,గణేష్,ప్రశాంత్,లింగయ్య,అనిల్,ఎన్.శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**కరీంనగర్,అక్టోబర్ 6(నినాదం న్యూస్):**
చెన్నూరు మాజీ శాసన సభ సభ్యులు బాల్క సుమన్ రామకృష్ణాపూర్ పట్టణ పర్యటనలో భాగంగా ఆర్కే వన్ మార్కెట్ ఏరియాలో నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకున్నారు,గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన పన్నెండవ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు ఓదెలును



పరామర్శించారు,ఇటీవల మరణించిన పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పొన్నాల సుమన్ తండ్రి విజయ్ రావు చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,నాయకులు రాజా రమేష్,రామిడి కుమార్,చంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డులో జవాన్‌కు ఘన సన్మానం



**బెల్లంపల్లి అక్టోబర్ 6 (నినాదం న్యూస్):** 28వ వార్డు నవదుర్గ ఉత్సవ కమిటీ నిర్వాహకులు బొంతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశ సరిహద్దుల్లో దేశం కోసం సేవలందిస్తున్న ఆర్మీ జవాన్ గుండా శ్రీనివాస్ ను ఆదివారం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి హిందు ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోడి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు ఒక జవాను తన స్వంత ఊరు,కన్న తల్లిదండ్రులు,బంధువులను వదిలిపెట్టి దేశ రక్షణ కోసం అహర్నిశలు నిద్రాహారాలు మాని విధులు నిర్వహిస్తున్న జవాన్ ల సేవలు దేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని,అలాంటి దేశభక్తి కలిగిన జవాను తమ బస్తీలో ఉండడం తమ బస్తీకి,పట్టణానికి,జిల్లాకు,దేశానికే గర్వకారణమని వారు అన్నారు.దేశంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛావాయులతో జీవిస్తున్నారంటే ప్రతి జవాను తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గస్తీ రాయడం వల్లనే సాధ్యపడుతుందని అన్నారు.అలాంటి జవాను తమ మధ్యన జన్మించడం తమ పూర్వజన్మ పుణ్యఫలం అని బస్తివాసులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీవాసులు దమ్మ సదానందం,కాగిత కృష్ణ,గుండా అభిలాష్,లింగాల కిషోర్ పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవాడ ముత్తయ్య ముదిరాజ్ జయంతి మహోత్సవం

**అల్వాల్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :**
తెలంగాణ సంస్కృతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానిక అలాయ్ బాలాయ్. దోహదపడుతుందని ముదిరాజ్ బంధుమిత్రులు సతీసమేతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈనెల 13- 10- 20 24 ఆదివారం రోజున న్యూ బోయిగూడ లోని ముదిరాజ్ భవన్ సికింద్రాబాద్. లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. వివాహ పరిచయ వేదిక తో పాటు పలు కార్యక్రమాలు ఉంటాయని ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమానికి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. ముదిరాజుల రథసారధి జాతిరత్న శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా రానున్నారని గొడుగు ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు. కావున ముదిరాజ్ బంధుమిత్రులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల నూతన కార్యవర్గం



**అల్వాల్, అక్టోబర్ 6 (నినాదం న్యూస్):**
తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ ఆత్మగౌరవం కోసం గత 6 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పని చేస్తుంది ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులు అందరూ పనిచేయడానికి ఉత్సాహం చూపడంతోనేడు ఆల్వాలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం అమరవీరుల శిబిరం వద్ద దాదాపు 60 మంది నూతన రాష్ట్ర కమిటీ ఎన్నుకున్నారు. ప్రకటన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ ఎన్నుకున్నారు.రాష్ట్ర కమిటీ సభ్యులురాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మీడియా అధికార ప్రతినిధిగా తాడూరి గగన్ కుమార్, మహిళా వర్కింగ్ ప్రసిడెంట్గా అనంత లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా జానకి రెడ్డి,ఉపాధ్యక్షులుగా వీర స్వామి ఇందర్ కుమార్, కోశాధికారిగాజంగా సుదర్శన్,1969 ఉద్యమకారులుగా కొండా స్వామి శివకుమార్ నేతలి ప్రమాణం చేసినారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ కి నియమితులైన సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరం కోసం అందరు పనిచేయాలని పిలుపునిచ్చారు.

## డిజిటల్ రేషన్ కార్డులో మహిళే ఇంటి యజమానురాలు

**మెట్ పల్లి అక్టోబర్ 6 (నినాదం న్యూస్) :**
డిజిటల్ రేషన్ కార్డులో మహిళనే ఇంటి యజమానురాలుగా పేరు ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి వివరించారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము చేపట్టని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ప్రతి సంక్షేమ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే ఫలాలు అర్హులైన పేదలకు మాత్రమే అందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి కూడా ప్రజలకు రేషన్ కార్డులను ఇవ్వలేక పోయిందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను తమ ప్రభుత్వం చేయకుండా ప్రజా పాలనను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న కుటుంబ డిజిట్ కార్డులో ఇంటి మహిళే యజమాని అని, ఒకే కార్డులో రేషన్, ఆరోగ్య, ఇతర పథకాల వివరాలు పొందుపరచనున్నట్లు తెలిపారు.

## పిడుగుపాటుకు ఇద్దరి మృతి

### మొన్న ముగ్గురు.. నేడు ఇద్దరు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఉరుములు మెరుపులతో కూడిన పిడుగులు ప్రాణాలు తీస్తున్నయ్... సాధారణంగా వర్షాకాలంలో తరచూ పిడుగులు పడుతూనే ఉంటాయి, ఎక్కడో ఒకచోట పిడుగు పాటుకు గురైన ఒక్కరో ఇద్దరో మృతి చెందుతుండగా ఈసారి మాత్రం అందుకు బిన్నంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో వారం రోజుల వ్యవధిలో ఐదుగురు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఆదివారం జరిగిన సంఘటనతో హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన యవతి దౌత్ బాజీ శ్రావణి (17), యువరైతు కూకట్ల రాజు(25) వ్యవసాయ క్షేత్రం వద్ద పనులు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న క్రమంలో వారిపై పిడుగు పడగా, ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. . కాగా సెలవులు కావడంతో శ్రావణి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిందని, లేకపోతే ఇంత ఘోరం జరిగి ఉండేది కాదని కుటుంబసభ్యులు రోధిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు రోజుల కిందట పిడుగు పడి ముగ్గురు మృతి చెందగా..తాజాగా పిడుగు పడి మరో ఇద్దరు మృతి చెందడంతో జిల్లాలో విషాదం అలుముకుంది.

## మన చందానగర్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ శుభశ్రీ సిల్క్


### అందమైన గోల్డ్ అండ్ డైమండ్స్ నిధులతో కనువిందు చేసిన సినీనటి నిధి అగర్వాల్







**హైదరాబాద్, (నినాదం న్యూస్) :**చందానగర్ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ పారంభోత్సవం చందానగర్ ని ముంచెత్తిన జన సందోహంతో ఘణంగా జరిగింది. ప్రముఖ సినీ తార కుమారి నిధి అగర్వాల్ చేతులమీదుగా ప్రారంభించబడింది. మన చందానగర్ లో వైభవంగా, సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ తోపాటు శుభశ్రీ సిల్క్ ప్రముఖ సినీ తార కుమారి నిధి అగర్వాల్ చేతులమీదుగా చాలా ఘణంగా జరిగింది ప్రారంభించారు. సినీనటి నిధి అగర్వాల్ మాట్లాడుతూ చదనగర్‌లో గోల్డ్ అండ్ డైమండ్స్‌తో పాటు శుభశ్రీ సిల్క్ ప్రారంభోత్సవంలో భాగం కావడం ఎంతో సంతోషకరమని, ఇక్కడ లభించే సరికొత్త డిజైన్లు - వెరైటీలూ శారీస్ చాలా డిఫ్రెంట్ ఉన్నాయని వేరెక్కడా లభించవని, ఇక మొదటిగా తామే షాపింగ్ చేయాలని వచ్చిన కస్టమర్ల ఆనందానికైతే హద్దేలేకుండా పోయింది ముఖ్యంగా స్త్రీల సంతోషంగా



ఉటుంది. షోరూం మేనేజింగ్ డైరెక్టరు జానా సురేష్ మాట్లాడుతూ సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ మరియు శుభశ్రీ సిల్క్ తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించిన ప్రతిచోటా అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలతో నెం.1 షోరూంగా నిలుస్తుండడం తమకు ఎంతో ఉత్సాహాన్ని, మరిన్ని ప్రదేశాలలో ప్రారంభించాలనే ప్రోత్సాహాన్ని అందిస్తుందని, ఇక్కడి ప్రజల అభిరుచికి సరిపడే బంగారు ఆభరణాలు ఎంపిక చేయడంలోగాని ప్రత్యేక శ్రద్ధ పెట్టడంవలన ఇక్కడి కస్టమర్ల అభిమానాన్ని మరింత వేగంగా పొందుతామ నడంలో తమకు అపారమైన నమ్మకంమందని తెలియజేసారు. ప్రారంభోత్సవ మరియు దసరా దీపావళి వేడుకల సందర్భంగా బంగారు ఆభరణాలపై మజూరీ లేదు, తరుగులో 26% తగ్గింపు మరియు డైమండ్ క్యారెట్‌పై రూ.10,000తగ్గింపు, సిల్వర్ ఆర్టికల్స్ పై మజూరీ మరియు తరుగు లేదు ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకొమ్మని అన్నారు.

## హిందువులు తమ భద్రతకు విభేదాలు పక్కన పెట్టి ఐక్యంగా ఉండాలి

**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్**




**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ హిందువులకు కీలక సూచన చేశారు. హిందువులు తమ సొంత భద్రత కోసం భాష, కులం, ప్రాంతం అనే అన్ని విభేధాలను మరించి వివాదాలను నిర్మూలించడం ద్వారా ఐక్యంగా ఉండాలి అని కోరారు. రాజస్థాన్ బరన్‌లో జరిగి ఆర్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి భగవంత్ మాట్లాడుతూ.. హిందువులు అన్ని భేదాలను మరించి ఐక్యంగా ఉండాలని సూచించారు. ప్రవర్తనా క్రమశిక్షణ, దేశం పట్ల కర్తవ్యం, లక్ష్యసాధన సమాజంలో అవసరమని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ పనితీరు యాంత్రికమైనది కాదని, ఆలోచన ఆధారితమైందని అన్నారు. సమాజం అనేది "నేను నా కుటుంబం ద్వారా మాత్రమే ఏర్పడలేదు" అని అన్నారు. సమాజం పట్ల సర్వతోముఖంగా శ్రద్ధ వహించడం ద్వారా మన జీవితం సార్ధకమవుతుందని చెప్పారు. భారతదేశం హిందూదేశం అని హిందూ అనే పదం దేశంలో నివసించే అన్ని వర్గాల ప్రజలను సూచిస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ అనేది అసమానమైన సంస్థ అని, దీని విలువలు గ్రూప్ లీడర్ నుంచి వాలంటీర్లు, వారి కుటుంబాలకు మాత్రమే కాకుండా పెద్ద మొత్తంలో సమాజానికి అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 3827 మంది ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ సీనియర్ కార్యకర్తలు రమేష్ అగర్వాల్, జగదీష్ సింగ్ రాణా, రమేష్ చంద్ మెహతా, వైద్య రాధేశ్యామ్ గార్గ్ పాల్గొన్నారు.

## రుణమాఫీ కాలేదని ఆగిన రైతు గుండె



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజల ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నాయి. ఆ పార్టీ అనాలోచితి నిర్ణయాలతో రైతుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అలవి కాని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తీరా గెలిచాక రైతులకు ఇచ్చిన హామీలు మరిచి మొండి చెయ్యి చూపించింది. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే తమ బ్రతుకులు బాగుపడుతాయని నమ్మిన అన్నదాతలకు చివరకు ఉరితాళ్లే దిక్కవుతున్నాయి. రుణమాఫీ కాక, వ్యవసాయం సాగక రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తాజాగా రుణమాఫీ కాలేదని రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఓ రైతు గుండె ఆగింది. వివరాల్లోకి వెళ్తే.. మహబూ బ్‌నగర్ జిల్లా నవాబ్ పేట మండలం ఊరంచుతాండ గ్రామానికి చెందిన సోమ్లా(59) అనే రైతు 2023 డిసెంబర్ 9 కంటే ముందు బ్యాంకులో రుణం తీసుకున్నారు. ఆ రుణం కాస్త వడ్డీతో రూ.87,300 అయింది. అర్హత ఉన్నా రుణమాఫీ కాకపోవడంతో నిత్యం అదే ఆలోచించేవాడని, ఈక్రమంలో గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సోమ్లా మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## పట్టు పరికిణిలో అందాల తార

రాశి సింగ్.. సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది. నిత్యం లేటెస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ వ్యయారి.. ఇప్పుడు తాజాగా షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. గ్రీన్ కలర్ పట్టు పరికిణిలో వయ్యారాలు ఒలకబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ ముద్దుగుమ్మ. ట్రెడిషనల్ లుక్ లో చూపులతోనే మాయ చేస్తుంది ఈ అమ్మడు. రాశి సింగ్.. సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది. నిత్యం లేటెస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ వ్యయారి.. ఇప్పుడు తాజాగా షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. గ్రీన్ కలర్ పట్టు పరికిణిలో వయ్యారాలు ఒలకబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ ముద్దుగుమ్మ. ట్రెడిషనల్ లుక్ లో చూపులతోనే మాయ చేస్తుంది ఈ అమ్మడు. ఈ బ్యూటీకి ఇన్ స్టాలో ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. ల్లో కాస్త పద్ధతిగా కనిపించినా.. అటు ఇన్ స్టాలో మాత్రం గ్లామర్ ఫోజులతో రచ్చ చేస్తుంది. అయినా ఈ బ్యూటీకి టాలీవుడ్ ఇండస్ట్రీలో మాత్రం అవకాశాలు రావడం లేదు. సుహాస్ నటించిన ప్రసన్న వదనంతో మెప్పించింది. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం రావడం లేదు. అంతకు ముందు అరడజను చిత్రాల్లో నటించినప్పటికీ సరైన క్రేజ్ మాత్రం రావడం లేదు. 2021లో ఆది సాయి కుమార్ నటించిన శశి లో నటించింది. ఆ తర్వాత 2023 సంతోష్ శోభన్ నటించిన ప్రేమ్ కుమార్ మూవీలో మెరిసింది. పోస్టర్, జెమ్ చిత్రాల్లో నటించినప్పటికీ అంతగా ఫేమస్ కాలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ ఆఫర్స్ కోసం వెయిట్ చేస్తుంది. పట్టు పరికిణిలో అందాల తార.. నడుమందాలతో నెట్టింట రచ్చ చేస్తోన్న రాశి సింగ్..



## అది నా కెరీర్‌లో మర్చిపోలేనిది



స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మొన్నటి వరకు టాలీవుడ్ ను ఏలింది. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ ల్లో నటించింది రకుల్. అలాగే దాదాపు అందరు స్టార్ హీరోలతో లు చేసింది ఈ అమ్మడు. స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మొన్నటి వరకు టాలీవుడ్‌ను ఏలింది. తెలుగులో ఎన్నో సూప ర్ హిట్‌ల్లో నటించింది రకుల్. అలాగే దాదాపు అందరు స్టార్ హీరోలతోలు చేసింది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు బాలీవుడ్ లోలు చేస్తూ దూసుకు పోతోంది. రకుల్ ప్రీత్ సింగ్ ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా రంగంలోకి అడుగు పెట్టింది. 'గిల్లి' అనే కన్నడ తో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన రకుల్ ప్రీత్ సింగ్ ఆ తర్వాత ఎంతో ఎత్తుకు ఎదిగింది. 2014 నుండి, ఆమె దాదాపు ఐదు, ఆరు సంవత్సరాల పాటు తెలుగులో అత్యంత డిమాండ్ ఉన్న హీరోయిన్ గా రాణించింది. తెలుగులో దాదాపు అందరు హీరోలతో జతకట్టింది రకుల్. అదే సమయంలో తమిళం లో కూడా చాలా మంది స్టార్ యాక్టర్స్ తో నటించింది. రకుల్ పలు హిందీ ల్లో కూడా నటించింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ రెండు హిందీల్లో నటి స్తోంది. కాగా రకుల్ ప్రీత్ సింగ్ ప్రముఖ నిర్మాత, నటుడు జాకీ భగ్నాని ఈ ఏడాది జనవరి నెలలో వివాహం చేసుకున్నారు. రకుల్ పోలికలు కొంచం శ్రీదేవికి దగ్గరగా ఉంటాయి. ఎన్టీఆర్ కథానాయకుడు లో శ్రీదేవిగా నటించింది రకుల్. తాజాగా శ్రీదేవి పాత్ర గురించి మాట్లాడుతూ.. నా కెరీర్‌లో మర్చిపోలేని అద్భుతమైన వాటిలో ఇది ఒకటి. ఇందులో శ్రీదేవి పాత్రలో నటించటచడం అదృష్టంగా భావిస్తున్నా అని చెప్పు కొచ్చింది. .



## ప్రతిభకు తగ్గట్టు ఆఫర్లు వస్తాయి

కనిపించడం లేదు.. అనే పదాన్ని కనిపించకుండా చేయాలనుకుంటున్నారు నటి శ్రీలీల. అందుకే వీలైనంతగా వార్తల్లో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. లేటెస్ట్‌గా ఆమె ఇండస్ట్రీ గురించి, కాంపిటిషన్ గురించి చెప్పిన మాటలు బాగా వైరల్ అవుతున్నాయి. అసలు ఇండస్ట్రీలో పోటీతత్వం ఉండనే ఉండదని అంటున్నారు ఈ బ్యూటీ. తాను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నప్పటి నుంచీ ఎవరినీ పోటీగా ఫీలవలేదట మిస్ లీల. కనిపించడం లేదు.. అనే పదాన్ని కనిపించకుండా చేయాలనుకుంటున్నారు నటి శ్రీలీల. అందుకే వీలైనంతగా వార్తల్లో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. లేటెస్ట్‌గా ఆమె ఇండస్ట్రీ గురించి, కాంపిటిషన్ గురించి చెప్పిన మాటలు బాగా వైరల్ అవుతున్నాయి. అసలు ఇండస్ట్రీలో పోటీతత్వం ఉండనే ఉండదని అంటున్నారు ఈ బ్యూటీ. తాను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నప్పటి నుంచీ ఎవరినీ పోటీగా ఫీలవ లేదట మిస్ లీల. ఎవరి ప్రతిభకు తగ్గట్టు వారికి ఆఫర్లు వస్తూనే ఉంటాయని అంటున్నారు. అంతే కాదు, ఇండస్ట్రీని పుష్పక విమానంతో పోలుస్తున్నారు ఈ భామ. కూ తనలో ఉన్న టాలెంట్‌ని మెరుగు పరచుకోవాలన్నది మాత్రమే తన లక్ష్యమని అంటున్నారు శ్రీలీల. తన సహ నటీమ ణుల్లో ఎవరైనా బాగా నటిస్తే వాళ్ల ను మెచ్చు కోవడంలో తానెప్పుడూ ముందే ఉంటానన్నది శ్రీలీల స్టేట్ మెంట్. అంతే కాదు, వాళ్ల తో పోటీ పడాలనో, వాళ్ల అవకాశాల గురించి ఆరా తీయాలనో తన కెప్పుడూ అనిపించదట.

## వర్క్ వేరు.. ఫ్యామిలీ వేరు



వర్క్ లైఫ్ బ్యాలన్స్ గురించి ఎంత మాట్లాడు కున్నా తక్కువే. నిన్నటి టైమ్ టేబుల్ ఇవాళ్టికి అప్లై కాదు..ఎప్పటికప్పుడు ఫ్రెష్ టాస్క్‌, ఫ్రెష్ ఎపిసోడ్స్ ని డీల్ చేయాల్సి ఉంటుంది. అలా చేయాలంటే, మనల్ని మనం సిద్ధంగా ఉంచుకోవాలని అంటున్నారు ఆలియా.. ముద్దుల తనయ రాహా గురించి కూడా మాట్లా దారు ఈ బ్యూటీ. బాలీవుడ్‌లో ఇప్పుడు అందరి దృష్టినీ ఆకట్టుకుంటున్న జంట రణ్‌బీర్ కపూర్, ఆలియా. వర్క్ లైఫ్ బ్యాలన్స్ గురించి ఎంత మాట్లాడుకున్నా తక్కువే. నిన్నటి టైమ్ టేబుల్ ఇవాళ్టికి అప్లై కాదు.. ఎప్పటికప్పుడు ఫ్రెష్ టాస్క్‌, ఫ్రెష్ ఎపిసోడ్స్ ని డీల్ చేయాల్సి ఉంటుంది. అలా చేయాలంటే, మనల్ని మనం సిద్ధంగా ఉంచుకోవాలని అంటున్నారు ఆలియా.. ముద్దుల తనయ రాహా గురించి కూడా మాట్లాడారు ఈ బ్యూటీ. బాలీవుడ్‌లో ఇప్పుడు అందరి దృష్టినీ ఆకట్టుకుంటున్న జంట రణ్‌బీర్ కపూర్, ఆలియా. కెరీర్ పరంగానూ, పర్సనల్‌గానూ మంచి పాజిటివ్ స్పేస్‌లో ఉన్నారు ఈ జోడీ. తల్లయ్యాక తన జీవితంలో వచ్చిన మార్పుల గురించి స్పెషల్‌గా మెన్షన్ చేస్తున్నారు ఆలియా. పెళ్లయ్యాక కూడా టైమ్ మేనేజ్‌మెంట్‌లో పక్కాగా ఉండేదాన్ని. కానీ, రాహా పుట్టాక టైమ్ నా చేతిలో ఉండటం లేదు. నేనసలు థెరపీ క్లాస్‌కి వెళ్లి రెండు నెలలవుతోందంటే నమ్ముతారా? ఎప్పటికప్పుడు టైమ్ మేనేజ్ చేసుకోవడంలో ఎక్కడో తడబాటు ఉంటూనే ఉంది. ఎక్కువ సమయం రాహా కోసం కేటాయించాల్సి వస్తోందని అంటున్నారు మిసెస్ రణ్‌బీర్. ప్రస్తుతం ఆల్ఫా మూవీ షూటింగ్‌లో ఉన్నారు ఈ బ్యూటీ. ఆమె నటించిన జిగ్రా అక్టోబర్ 11న విడుదలకు రెడీ అవుతోంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ తప్పకుండా జనాలకు ప్రేక్షకులకు నచ్చి తీరుతుందంటున్నారు ఆల్ఫా లేడీ.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741